RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
LGTV
# లోకల్ గైడ్
ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com
తెలంగాణ
విలేకరులు కావలెను
సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి
8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,241 | పేజీలు -12 | శనివారం - 26 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

# రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం

- 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' ను ఏర్పాటు
- 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి పరిధిలో పనిచేస్తుంది
- 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఒక 'రోడ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ ఆఫీసర్'

హైదరాబాద్: రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ నిర్వహణ అంటే కేవలం చలానాలు విధించడం, వసూలు చేయడమే కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడం, అత్యవసర వైద్య సాయం అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' ను ఏర్పాటు చేశారు. 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి గారి పరిధిలో పనిచేస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో 135) జారీచేసింది. మిగతా 2 లో



## యూపీఐ లావాదేవీలపై చార్జీలు.. వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్



- ఎండీఆర్ చార్జీలపై వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్న నిర్మల
- ఈ చార్జీలు కేవలం వ్యాపారులకు మాత్రమే పరిమితమని స్పష్టీకరణ
- నిబంధనలపై అవగాహన లోపం వల్లే అపోహలు వ్యాపిస్తున్నాయని వ్యాఖ్య



## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి... ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

- హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి
- 69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం
- క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం

## ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు.. ఫారం 7 అంటే ఏమిటి?.. ఎప్పుడు వాడాలి?

### చనిపోయిన, చిరునామా మారిన వారి పేర్లను తీసివేయడానికి ఇది ఉపయోగం

- అదే నియోజకవర్గంలోని ఏ ఓటరైనా ఫారం 7 ద్వారా అభ్యంతరం చెప్పవచ్చు
- దరఖాస్తు తర్వాత క్షేత్రస్థాయి విచారణ జరిపి తుది నిర్ణయం
- తప్పుడు సమాచారంతో ఫారం 7 దాఖలు చేస్తే ఏడాది జైలు శిక్ష



అమరావతి: భారత ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనది. ఈ జాబితా కచ్చితంగా, పారదర్శకంగా ఉండటం ఎన్నికల నిష్పక్షపాతానికి పునాది. ఈ క్రమంలో, జాబితాలో అనర్హుల పేర్లను చేర్చడాన్ని నిరోధించడానికి లేదా ఇప్పటికే ఉన్న అనర్హుల పేర్లను తొలగించడానికి భారత ఎన్నికల సంఘం మిగతా 2 లో




## అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ విలువలను కాలరాస్తే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవు



- సుప్రీం తీర్పు.. రేవంత్‌కు చెంపపెట్టు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది గట్టి గుణపాఠం'
- "దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో' అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారు
- కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించండి

# ఖైరతాబాద్‌లో భాజపా విజయం ఖాయం

## దానం కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం

- ★ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని కేసీఆర్ ప్రభుత్వం వారిని చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసింది
- ★ అదే రీతిలో భారాస ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయించింది
- ★ దానం వ్యవహారంలో.. కాంగ్రెస్, భారాసలు ఎవరికి వారే తమ విజయంగా భావించడం హాస్యాస్పదం
- ★ కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్, భారాసలకు చెంపపెట్టు లాంటిదని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. దానం కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని కేసీఆర్ ప్రభుత్వం వారిని చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని, అదే రీతిలో భారాస ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరపున ఎంపీగా పోటీ చేయించిందన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఈ రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని, భాజపాదే ఘనవిజయమని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో భాజపా గెలుపు తథ్యమని . మిగతా 2 లో



## రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు

- కేరళకు చెందిన అర్హదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ పురస్కారం
- ప్రజా సంక్షేమ పాలనకు లభించిన జాతీయ గుర్తింపు
- కేరళలోని నిలంబూర్‌లో నేడు అవార్డు ప్రదానోత్సవం
- కార్యక్రమానికి హాజరయ్యేందుకు కేరళ వెళ్లిన సీఎం

## కాకినాడ, నెల్లూరులలో ఇండస్ట్రియల్ పార్కులు, రిఫైనరీలు స్థాపించాలి

అమరావతి: ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ఏడు ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియజేసి, పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. లోకేశ్ ప్రతిపాదనలపై కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

క్లీన్ ఎనర్జీలో ఏపీని ఎంచుకోండి: టోరెంట్ గ్రూప్‌తో లోకేశ్

ఫార్మా, పవర్ రంగాల్లో అగ్రగామిగా ఉన్న టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, ఇతర డైరక్టర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐ, ఇంటర్మీడియట్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని కోరారు. ముఖ్యంగా, పునరుత్పాదక ఇంధన రంగంలో టోరెంట్ గ్రూప్ ప్రణాళికలను ప్రస్తావిస్తూ.. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఏపీ అనువైనదని తెలిపారు. పంప్డ్-స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సమీర్ మెహతా స్పందిస్తూ.. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడమే తమ లక్ష్యమని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను తప్పక పరిశీలిస్తామని చెప్పారు.

కాకినాడలో ఇండస్ట్రియల్ పార్క్: వెల్స్‌పన్ గ్రూప్‌కు ప్రతిపాదన

టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాల రంగంలో ప్రసిద్ధిగాంచిన వెల్స్‌పన్ వరల్డ్ గ్రూప్ సీఈఓ నితిన్ జైన్‌తో లోకేశ్ సమావేశమయ్యారు. గతంలో దావోస్‌లో సీఎం చంద్రబాబుతో జరిగిన చర్చల పురోగతిని సమీక్షించారు. విశాఖపట్నంలో వెల్స్‌పన్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. కాకినాడలో టెక్స్‌టైల్స్, లాజిస్టిక్స్, పైపుల తయారీ, గ్రీన్ అమ్మోనియా యూనిట్లతో కూడిన ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. నితిన్ జైన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం కర్నూలు, కడపలో తమ సంస్థ 100 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టును నిర్వహిస్తోందని, తాజా ప్రతిపాదనలను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

నెల్లూరులో ఆయిల్ రిఫైనరీలు: గోకుల్ ఆగ్రోతో చర్చలు

వంట నూనెల తయారీలో పేరొందిన గోకుల్ ఆగ్రో రిసోర్సెస్ చైర్మన్ కనుభాయ్ ఠక్కర్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో ఇప్పటికే ఉన్న ప్లాంట్‌కు అదనంగా పామాయిల్, సోయాబీన్ ఆయిల్ రిఫైనరీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. దీనిపై కనుభాయ్ ఠక్కర్ స్పందిస్తూ.. కృష్ణపట్నంలో తమ ప్లాంట్ 2024 నుంచి ఉత్పత్తి ప్రారంభించిందని, దక్షిణాది మార్కెట్ల కోసం విస్తరణ ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

విశాఖలో టైర్ల తయారీ యూనిట్: చిరిపాల్ గ్రూప్‌కు ఆహ్వానం

టెక్స్‌టైల్స్, కెమికల్స్ రంగాల్లోని చిరిపాల్ గ్రూప్ మేనేజింగ్ డైరక్టర్ బ్రిజ్ మోహన్ చిరిపాల్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. విశాఖపట్నం కనెక్టివిటీ, మౌలిక వసతులను వివరిస్తూ.. అక్కడ గ్రీన్‌ఫీల్డ్ టైర్ల తయారీ ప్రాజెక్టును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై బ్రిజ్ మోహన్ చిరిపాల్ స్పందిస్తూ.. ప్రస్తుతం తమకు పలు రాష్ట్రాల్లో తయారీ యూనిట్లు ఉన్నాయని, టైర్ల తయారీకి సంబంధించి ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని అన్నారు.

డేటా సెంటర్లలో పెట్టుబడులు పెట్టండి: ఎస్టీ టెలీమీడియాతో లోకేశ్

డేటా సెంటర్ల దిగ్గజం ఎస్టీ టెలీమీడియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ జెనాతో లోకేశ్ భేటీ అయ్యారు. విశాఖపట్నం డేటా సెంటర్ హబ్‌గా ఎదుగుతోందని, ఇప్పటికే గూగుల్, రిలయన్స్ వంటి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఈ నేపథ్యంలో విశాఖలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానించారు. దీనిపై గౌతమ్ జెనా స్పందిస్తూ.. తమ సంస్థ కార్యకలాపాలను వివరించి, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిశీలిస్తామని చెప్పారు.

విశాఖలో ప్రీ ఫ్యాబ్ కేంద్రం: ఈప్యాక్ గ్రూప్‌తో భేటీ

ప్రీ ఫ్యాబ్ నిర్మాణ రంగంలో పేరొందిన ఈప్యాక్ గ్రూప్ చైర్మన్ భజరంగ్ బోత్రాతో లోకేశ్ సమావేశమయ్యారు. డేటా సెంటర్ల నిర్మాణానికి అవసరమైన ప్రీ ఫ్యాబ్ నిర్మాణ కేంద్రాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని కోరారు. భజరంగ్ బోత్రా మాట్లాడుతూ.. ఇప్పటికే శ్రీసిటీలో తమకు తయారీ యూనిట్లు ఉన్నాయని, విశాఖ ప్రతిపాదనను కూడా పరిశీలిస్తామని తెలిపారు.

పైపుల తయారీ కేంద్రం ఏర్పాటు చేయండి: ఆస్ట్రల్ పైప్స్‌తో సమావేశం

పైపుల తయారీలో అగ్రగామిగా ఉన్న ఆస్ట్రల్ పైప్స్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ అల్కేష్ పంచల్‌తో మంత్రి లోకేష్ చర్చలు జరిపారు. రాష్ట్రంలో నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున, కాకినాడ లేదా అనకాపల్లిలో పైపుల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆహ్వానించారు. అల్కేష్ పంచల్ స్పందిస్తూ.. తమకు దేశవ్యాప్తంగా విస్తృత నెట్‌వర్క్ ఉందని, ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపు.. ఫారం 7 అంటే ఏమిటి?.. ఎప్పుడు వాడాలి?

అమరావతి: భారత ప్రజాస్వామ్య ప్రక్రియలో ఓటర్ల జాబితా అత్యంత కీలకమైనది. ఈ జాబితా కచ్చితంగా, పారదర్శకంగా ఉండటం ఎన్నికల నిష్పక్షపాతానికి పునాది. ఈ క్రమంలో, జాబితాలో అనర్హుల పేర్లను చేర్చడాన్ని నిరోధించడానికి లేదా ఇప్పటికే ఉన్న అనర్హుల పేర్లను తొలగించడానికి భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పౌరులకు ఒక ముఖ్యమైన సాధనాన్ని అందించింది. అదే 'ఫారం 7'. దీని ద్వారా ఓటర్ల జాబితాలోని ఏదైనా పేరుపై అభ్యంతరం వ్యక్తం చేయవచ్చు లేదా తొలగింపు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.

ఫారం 7 అంటే ఏమిటి?.. ఎందుకు ఉపయోగిస్తారు?

రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్, 1960 ప్రకారం ఫారం 7ను రూపొందించారు. ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఫారం 6, వివరాలలో మార్పులకు ఫారం 8 ఉన్నట్లే, ప్రత్యేకంగా పేర్ల తొలగింపు లేదా అభ్యంతరాల కోసం ఫారం 7ను కేటాయించారు. కింది సందర్భాలలో ఫారం 7ను ఉపయోగించవచ్చు:

ఓటరు మరణించినప్పుడు.

ఓటరు జాబితాలో పేరున్న వ్యక్తి శాశ్వతంగా వేరే ప్రాంతానికి నివాసం మార్చినప్పుడు. ఒకే వ్యక్తికి రెండు వేర్వేరు చోట్ల ఓటు హక్కు ఉన్నప్పుడు. జాబితాలోని వ్యక్తి భారత పౌరుడు కానప్పుడు. నిర్ణీత వయసు (18 ఏళ్లు) నిండకుండానే ఓటరుగా నమోదైనప్పుడు. ఒక వ్యక్తి తన పేరును స్వయంగా జాబితా నుంచి తొలగించుకోవాలనుకున్నప్పుడు కూడా ఫారం 7 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎవరు, ఎలా దరఖాస్తు చేయాలి?

ఒక నియోజకవర్గంలోని ఓటర్ల జాబితాలో నమోదైన ఏ ఓటరైనా, అదే జాబితాలోని మరో వ్యక్తి పేరుపై అభ్యంతరం తెలుపుతూ ఫారం 7ను దాఖలు చేయవచ్చు. దరఖాస్తుదారు తన పూర్తి వివరాలు (పేరు, ఓటరు గుర్తింపు కార్డు నంబర్, చిరునామా, ఫోన్ నంబర్) అందించాలి. అలాగే, ఎవరి పేరునైతే తొలగించాలని కోరుతున్నారో వారి వివరాలు, తొలగింపునకు గల కారణాన్ని స్పష్టంగా పేర్కొనాలి. ఈ ప్రక్రియను ఆన్‌లైన్‌లో ఎన్నికల సంఘం అధికారిక ఓటర్ సర్వీస్ పోర్టల్ ద్వారా లేదా 'బూత్ లెవల్ ఆఫీసర్' (బీఎల్ఓ) వద్ద ఆఫ్ లైన్‌లో పూర్తి చేయవచ్చు. దరఖాస్తు సమర్పించిన వెంటనే దరఖాస్తుదారుకు ఒక రసీదు ఇస్తారు.

విచారణ ప్రక్రియ ఎలా జరుగుతుంది?

ఫారం 7 దరఖాస్తు అందిన తర్వాత, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (ఈఆర్ఓ) దానిని పరిశీలిస్తారు. అభ్యంతరం ఎవరి పేరు మీద అయితే వచ్చిందో, ఆ వ్యక్తికి నోటీసు పంపి, వివరణ ఇచ్చేందుకు అవకాశం కల్పిస్తారు. అనంతరం, క్షేత్రస్థాయిలో విచారణ జరపాల్సిందిగా బూత్ లెవల్ ఆఫీసర్‌ను ఆదేశిస్తారు. బీఎల్ఓ విచారణ జరిపి, వాస్తవాలను నిర్ధారించుకున్న తర్వాత నివేదికను ఈఆర్ఓకు సమర్పిస్తారు. ఇరుపక్షాల వాదనలు, క్షేత్రస్థాయి నివేదిక ఆధారంగా ఈఆర్ఓ తుది నిర్ణయం తీసుకుంటారు. సరైన కారణాలు ఉన్నాయని నిర్ధారణ అయితేనే పేరును జాబితా నుంచి తొలగిస్తారు.

### తప్పుడు సమాచారం ఇస్తే కఠిన చర్యలు

ఫారం 7ను దుర్వినియోగం చేయడాన్ని ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణిస్తుంది. కేవలం రాజకీయ లేదా వ్యక్తిగత కక్ష సాధింపుల కోసం తప్పుడు సమాచారంతో ఫిర్యాదు చేయడం చట్టరీత్యా నేరం. ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1950లోని సెక్షన్ 31 ప్రకారం, ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రకటన చేసినట్లు రుజువైతే, గరిష్ఠంగా ఏడాది వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంది. కాబట్టి, పౌరులు ఈ ఫారాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించి, నిజాయతీగల ఓటర్ల జాబితా రూపకల్పనకు సహకరించాలని ఎన్నికల సంఘం సూచిస్తోంది.

## గంగమ్మ ఒడికి ఖైరతాబాద్ మహాగణపతి...
## ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం

హైదరాబాద్: హైదరాబాద్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జన వేడుకలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తులో 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారి విగ్రహాన్ని వేలాది మంది భక్తుల జయజయధ్వానాల మధ్య హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఉదయం 9.30 గంటలకు ఖైరతాబాద్ నుంచి మహాగణపతి శోభాయాత్ర వైభవంగా ప్రారంభమైంది. యాత్ర ప్రారంభంలో దానం నాగేందర్ గణనాథుడి ఎదుట డ్యాన్స్ చేసి అందరిలో ఉత్సాహాన్ని నింపారు. 'గణపతి బప్పా మోరియా' అంటూ భక్తులు చేసిన నినాదాలతో పరిసర ప్రాంతాలన్నీ మార్మోగాయి. ఈ శోభాయాత్ర సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్‌కు చేరుకుంది. ఎన్టీఆర్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన క్రేన్ నంబర్ 4 వద్దకు విగ్రహాన్ని చేర్చిన అనంతరం, ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ సహాయంతో విగ్రహాన్ని సాగర్‌లో నిమజ్జనం చేశారు. తమ ఆరాధ్య దైవమైన గణనాథుడికి భక్తులు అశ్రునయనాలతో ఘనంగా వీడ్కోలు పలికారు. పోలీసు యంత్రాంగం పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిమజ్జన ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.

## నవంబర్ 1 నుంచి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు..
## 37 లక్షల టన్నుల సేకరణ లక్ష్యం: నాదెండ్ల మనోహర్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యక్రమాన్ని నవంబర్ 1న ప్రారంభించనున్నట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. విజయవాడలో పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వర్క్‌షాప్‌లో మాట్లాడిన ఆయన, రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు, రవాణా, మిల్లింగ్ ప్రక్రియకు సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 2,619 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి తెలిపారు. సేకరణ ప్రక్రియ కోసం 24 వేల మంది సిబ్బందిని నియమించగా, కల్లాల నుంచి మిల్లులకు ధాన్యం తరలించేందుకు 31 వేల వాహనాలను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు. ఈసారి రైతులకు రవాణా ఖర్చులు కూడా చెల్లించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా పంట దిగుబడులు, తద్వారా ధాన్యం సేకరణ అంచనాలు తగ్గినట్లు నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. అయినప్పటికీ, రైతుల వద్ద ధాన్యం నిల్వ ఉండకుండా సకాలంలో కొనుగోళ్లు చేయడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వహణ, రవాణా, గోనె సంచుల సరఫరా, మిల్లుల సామర్థ్యం, చెల్లింపు ప్రక్రియ వంటి అంశాల్లో పౌరసరఫరాల శాఖతో పాటు ఇతర ప్రభుత్వ విభాగాలను భాగస్వామ్యం చేసేందుకే ఈ వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. రైతుల నుంచి ధాన్యం సేకరించిన తర్వాత చెల్లింపుల్లో ఆలస్యం కాకుండా ముందస్తు కార్యాచరణ అమలు చేయాలని చెప్పారు.

## దీన్‌దయాళ్ ఆలోచనలే వికసిత్ భారత్‌కు దిక్సూచి: ప్రధాని మోదీ

ఢిల్లీ: స్వదేశీ భావనలతోనే దేశాభివృద్ధికి ప్రత్యేక దృక్పథాన్ని అందించిన మహనీయుడు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ అని ప్రధాని మోదీ కొనియాడారు. ఆయన ప్రతిపాదించిన ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ స్ఫూర్తి బీజేపీకి, తమ ప్రభుత్వాల నిర్ణయాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు. వ్యక్తి ప్రగతి సమాజం నుంచి వేరుగా కాకుండా, సమాజ హితంతో ముడిపడి ఉండాలన్నదే దీన్‌దయాళ్ సిద్ధాంత సారమని చెప్పారు. ప్రకృతిని దెబ్బతీయకుండా సమాజం పురోగమించేలా అభివృద్ధి నమూనా ఉండాలని ఆయన ఆలోచనలు చెబుతాయని వివరించారు. దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ఢిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అభివృద్ధి ఫలాలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు చేరడమే అంత్యోదయ లక్ష్యమని మోదీ గుర్తుచేశారు. ఏకాత్మ మానవతావాదాన్ని వివరిస్తూ, వ్యక్తి ఎదుగుదలతో పాటు సమాజం, ప్రకృతి, దేశం మధ్య సమతుల్యత ఉండాలని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ప్రతిపాదించారని ప్రధాని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక వృద్ధే అభివృద్ధి కాదని, అందులో సామాజిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ కూడా భాగస్వామ్యం కావాలని ఆయన భావించినట్లు తెలిపారు. పేదల సంక్షేమం, సమాజంలోని అట్టడుగు వర్గాల సాధికారత, పర్యావరణ సమతుల్యతకు ప్రాధాన్యమిస్తూ తమ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోందని మోదీ వివరించారు. ఈ ఆలోచనల స్ఫూర్తితోనే సమగ్ర, అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యంగా 'వికసిత్ భారత్' నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.

## యూపీఐ లావాదేవీలపై చార్జీలు..
## వినియోగదారులకు భారం లేదన్న నిర్మలా సీతారామన్

ఢిల్లీ: యూపీఐ డిజిటల్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) చార్జీలు విధించనున్నారనే ప్రచారంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టత ఇచ్చారు. ఈ అంశంతో సాధారణ ఖాతాదారులు లేదా వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వారి జేబుపై ఎలాంటి అదనపు భారం ఉండదని తెలిపారు. రూ.2,000కు మించిన కొన్ని నిర్దిష్ట డిజిటల్ లావాదేవీలకు ఎండీఆర్ వర్తించినా, అది వినియోగదారులకు కాదని, వ్యాపారులకే పరిమితమవుతుందని మంత్రి చెప్పారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు స్పష్టతనిచ్చారు. ఎండీఆర్ అనేది కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే పన్ను, సెస్ లేదా సర్‌చార్జ్ కాదని... ఈ మొత్తం ప్రభుత్వ ఖజానాకు వెళ్లదని స్పష్టం చేశారు. బ్యాంకులు, పేమెంట్ గేట్‌వేలు వంటి డిజిటల్ చెల్లింపు వ్యవస్థ నిర్వాహకులు సంబంధించిన ఖర్చుల కోసం ఈ రుసుము ఉంటుందని వివరించారు. ఎండీఆర్ నిబంధనలపై అవగాహన లోపం వల్లే అనవసర అపోహలు వ్యాపిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా జరిగే చెల్లింపుల్లో వ్యాపారులు ఇలాంటి రుసుములను భరిస్తున్నారని గుర్తుచేశారు. యూపీఐ చెల్లింపుల విషయంలోనూ ఈ చార్జీని కస్టమర్లపైకి నెట్టే అవకాశం ఉండదని మంత్రి తేల్చిచెప్పారు. డిజిటల్ చెల్లింపులను ఉపయోగించే ప్రజలకు సేవలు ఉచితంగానే, ఎప్పటిలాగే అంతరాయం లేకుండా అందుబాటులో ఉంటాయని తెలిపారు. తప్పుడు ప్రచారాలను నమ్మి ప్రజలు గందరగోళానికి గురికావొద్దని సూచించిన ఆమె, ఎండీఆర్ ద్వారా వసూలయ్యే సొమ్ము డిజిటల్ పేమెంట్ నెట్‌వర్క్ నిర్వహణలో భాగస్వామ్యమైన బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థల వ్యవస్థాపక వ్యయాలకే ఉపయోగపడుతుందని వివరించారు.

## అమెరికాతో చర్చలకు ఇరాన్ 7 రోజుల ఫార్ములా

ఢిల్లీ: అమెరికాతో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను చల్లార్చే దిశగా ఇరాన్ ఒక కీలక ప్రతిపాదనను ముందుంచింది. హార్మూజ్ జలసంధిని తిరిగి తెరిచి, కేవలం ఏడు రోజుల్లోనే విస్తృత చర్చలను పునఃప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపింది. ఈ ప్రతిపాదనను మధ్యవర్తుల ద్వారా ఈ వారంలోనే అమెరికా అధికారులకు పంపినట్లు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్వయంగా వెల్లడించారు. న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా ఆయన ఈ వివరాలు తెలిపారు. అయితే, ఈ ప్రతిపాదనపై వైట్‌హౌస్ ఇంకా స్పందించలేదు. ప్రపంచంలోని చమురు సరఫరాలో దాదాపు 20 నుంచి 25 శాతం హార్మూజ్ జలసంధి గుండానే జరుగుతుంది. ఫిబ్రవరిలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల తర్వాత, టెహ్రాన్ ఈ మార్గంలో మైన్‌లు పెట్టి నౌకల రాకపోకలను దాదాపుగా నిలిపివేసింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ ప్రతిపాదనకు ప్రాధాన్యం ఏర్పడింది. ఇటీవల ఐరాస సమావేశంలో మాట్లాడిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్ చర్చలకు రాకపోతే 'విధ్వంసం' తప్పదని తీవ్రంగా హెచ్చరించారు. దీనికి బదులిచ్చిన ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, బయటి శక్తుల నుంచి తమను తాము రక్షించుకోవడానికి తగినంత శక్తి అవసరమని, అయితే చర్చలకు, దౌత్యానికి తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇరాన్ అణు కార్యక్రమమే ఈ వివాదానికి మూలకారణం. ఇరాన్ అణ్వాయుధాలు తయారు చేయకుండా చూడాలని అమెరికా పట్టుబడుతుండగా, శాంతియుత అణు సాంకేతికతను అభివృద్ధి చేసే హక్కు తమకు ఉందని ఇరాన్ వాదిస్తోంది. తాజా ప్రతిపాదనలోని ఏడు రోజుల ప్రక్రియలో అణు అంశంపై చర్చిస్తారో? లేదో? అరాఘ్చీ వెల్లడించలేదు.

## వంశధార, నాగావళికి పోటెత్తిన వరద..
## మొదటి ప్రమాద హెచ్చరికలు జారీ

అమరావతి: భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ప్రధాన నదులైన వంశధార, నాగావళిలో వరద ఉద్ధృతి క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహం పోటెత్తుతుండటంతో అధికారులు ప్రధాన బ్యారేజీల వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమంలో నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. వంశధార నదిపై ఉన్న గొట్టా బ్యారేజ్ వద్ద అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం ఈ బ్యారేజ్‌లోకి 41,014 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తంలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు నాగావళి నదిలోనూ వరద ప్రవాహం కొనసాగుతోంది. తోటపల్లి బ్యారేజ్ వద్ద ఇన్-ఫ్లో, అవుట్-ఫ్లో 45,661 క్యూసెక్కులుగా నమోదవుతోంది. నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట వద్ద ప్రవాహం 59,700 క్యూసెక్కులకు చేరడంతో అధికారులు అక్కడ కూడా మొదటి ప్రమాద హెచ్చరికను అమలులోకి తెచ్చారు. ఈ పరిస్థితులపై రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వరద తీవ్రత దృష్ట్యా నదుల్లోకి ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటి పనులు అత్యంత ప్రమాదకరమని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

## రేవంత్ రెడ్డికి 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డికి జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం లభించింది. కేరళకు చెందిన ప్రతిష్ఠాత్మక ఆర్యదాన్ ముహమ్మద్ ఫౌండేషన్ అందజేస్తున్న 'ఆర్యదాన్ ముహమ్మద్ -- 2026 బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డుకు ఆయన ఎంపికయ్యారు. తెలంగాణలో ప్రజాస్వామ్య విలువల పట్ల నిబద్ధతతో పాటు రైతులు, వెనుకబడిన వర్గాలు, సామాన్య ప్రజల సంక్షేమం కోసం ఆయన అమలు చేస్తున్న వినూత్న పథకాలు, దూరదృష్టి గల నాయకత్వాన్ని పరిగణనలోకి తీసుకుని ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఫౌండేషన్ వర్కింగ్ చైర్మన్, నిలంబూర్ ఎమ్మెల్యే ఆర్యదాన్ షౌకత్ ప్రకటించారు. ఈ అవార్డు ప్రదానోత్సవం కేరళలోని నిలంబూర్‌లో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు జరగనుంది. దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ 4వ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అవార్డును స్వీకరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే కేరళ చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కే.సీ. వేణుగోపాల్ స్మారకోపన్యాసం చేయనున్నారు. రూ. లక్ష నగదు బహుమతి, ప్రశంసాపత్రం, జ్ఞాపికను రేవంత్ రెడ్డికి అందజేయనున్నారు. ఎంపీ బెన్నీ బెహనన్, కేరళ రెవెన్యూ మంత్రి ఏ.పి. అనిల్ కుమార్, ప్రముఖ మేధావి కల్‌పెట్ట నారాయణన్‌లతో కూడిన జ్యూరీ రేవంత్ రెడ్డిని ఈ అవార్డుకు ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. కేరళ రాజకీయాల్లో ఆర్యదాన్ ముహమ్మద్ సీనియర్ నేతగా, 8 సార్లు ఎమ్మెల్యేగా, నాలుగు ప్రభుత్వాల్లో మంత్రిగా పనిచేశారు. కార్మికులు, ప్రజా సంక్షేమం, లౌకికవాద విలువలకు ఆయన ప్రతీకగా నిలిచారు.

## రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం

హైదరాబాద్: రాష్ట్రంలో నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్రాఫిక్ నిర్వహణ అంటే కేవలం చలానాలు విధించడం, వసూలు చేయడమే కాకుండా, శాస్త్రీయ పద్ధతుల్లో ట్రాఫిక్‌ను నియంత్రించడం, అత్యవసర వైద్య సాయం అందించడమే లక్ష్యంగా 'తెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో' ను ఏర్పాటు చేశారు. 'రాష్ట్ర రోడ్డు భద్రతా మండలి' పరిధిలో ఈ కొత్త వ్యవస్థ ముఖ్యమంత్రి గారి పరిధిలో పనిచేస్తుంది. ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు (జీవో 135) జారీచేసింది. ఈ ప్రత్యేక విభాగం అదనపు డీజీపీ లేదా ఐజీపీ స్థాయి అధికారి నేతృత్వంలో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తుంది. రాష్ట్రంలోని 32 వేల కిలోమీటర్లకు పైగా ఉన్న రహదారులు, 1.8 కోట్లకు పైగా ఉన్న వాహనాల రాకపోకలను ఈ బ్యూరో పర్యవేక్షిస్తుంది. రోడ్డు రవాణాతో పాటు మెట్రో, రైల్వే భద్రతను కూడా ఈ విభాగానికే అప్పగించారు. బాధితుల ప్రాణాలు కాపాడేందుకు ప్రతీ పోలీస్ స్టేషన్‌లో 24 గంటలూ అందుబాటులో ఉండేలా ఒక 'రోడ్ యాక్సిడెంట్ రెస్పాన్స్ ఆఫీసర్'ను నియమిస్తారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను 'గోల్డెన్ అవర్'లో ఆసుపత్రికి తరలించడం వీరి బాధ్యత. అలాగే ఔటర్ రింగ్ రోడ్డు, 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉన్న హైవేలపై స్పీడ్ డిటెక్టర్లు, అత్యాధునిక కెమెరాలతో కూడిన 'హైవే పెట్రోలింగ్ యూనిట్లు' ఏర్పాటు చేసి నిరంతరం పహారా ఇస్తారు. ఈ వ్యవస్థ నిర్వహణ కోసం ప్రత్యేకంగా 'ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ ఫండ్'ను ఏర్పాటు చేశారు. పోలీసులకు వచ్చే ట్రాఫిక్ జరిమానాల్లో 40% మొత్తాన్ని నేరుగా ఈ నిధికే మళ్లిస్తారు. ఈ నిధులను సిబ్బంది శిక్షణ, అధునాతన సాంకేతికత, పెట్రోలింగ్ వాహనాలు మరియు రహదారుల అత్యవసర మరమ్మతుల కోసం ఉపయోగిస్తారు.

## అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ విలువలను కాలరాస్తే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవు

హైదరాబాద్: 'దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని రాజ్యాంగ విలువలను కాలరాస్తే న్యాయస్థానాలు చూస్తూ ఊరుకోవని ఈ తీర్పుతో తేలిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది గట్టి గుణపాఠం' అని భారాస పక్ష ఉపనేత హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తనపై చేసిన క్షుద్రపూజల ఆరోపణలపై పరువు నష్టం దావా వేయడానికి ఆయన పార్టీ నేతలతో కలిసి నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టుకు వచ్చారు. అనంతరం కోర్టు బయట విలేకరులతో మాట్లాడారు. "దేశవ్యాప్తంగా 'సంవిధాన్ బచావో' అంటూ రాజ్యాంగ పరిరక్షణ గురించి రాహుల్‌గాంధీ మాట్లాడుతున్నారు. ఇప్పుడు ఆ మాటలను ఆచరణలో చూపించాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంపై రాహుల్‌గాంధీకి నిజమైన నిబద్ధత ఉంటే.. కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన మిగతా ఎమ్మెల్యేలతోనూ రాజీనామా చేయించి.. ప్రజల తీర్పు కోరాలి. కాంగ్రెస్ చేసిన తప్పు, ఫిరాయింపుదారులను కాపాడేందుకు స్పీకర్ ప్రయత్నించిన తీరు సుప్రీంకోర్టు తీర్పుతో బట్టబయలయ్యాయి' అని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. "నేను క్షుద్రపూజలు చేశానంటూ కాంగ్రెస్ నేతలు మహేశ్‌కుమార్‌గౌడ్, అద్దంకి దయాకర్ అసత్య ప్రచారం చేస్తున్నారు. వారిపై ఆధారాలతో పరువు నష్టం దావా దాఖలు చేశా. వచ్చే బుధవారం స్టేట్‌మెంట్లు రికార్డు చేస్తామని కోర్టు చెప్పింది. ఆలయాలకు వెళ్తే కూడా క్షుద్రపూజలు అంటూ పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు. గోబెల్స్ ప్రచారం చేస్తే వదిలిపెట్టం' అని స్పష్టంచేశారు.

## ఆసియా క్రీడల విజేతలకు సీఎం విజయ్ భారీ నజరానా



తమిళనాడు: ఆసియా క్రీడల్లో పతకాలు సాధించి దేశానికి, తమిళనాడు రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన అథ్లెట్లకు ముఖ్యమంత్రి విజయ్ భారీ నగదు ప్రోత్సాహకాలను ప్రకటించారు. క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడంలో ప్రభుత్వం ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. 4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలే రేసులో భారత్‌కు రజత పతకం అందించిన జట్టులోని తమిళనాడు అథ్లెట్లు విద్య రామరాజ్, విశాల్‌లకు చెరో రూ. 50 లక్షల నజరానా ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ఎక్స్ వేదికగా వెల్లడించింది. వీరికి తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్‌మెంట్ అథారిటీ (శాప్)కి చెందిన 'ఎలైట్ స్పోర్ట్స్‌పర్సన్ స్కీమ్' కింద ఈ ఆర్థిక సాయం అందనుంది. ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం సాధించిన భారత మహిళా క్రికెట్ జట్టులోని తమిళనాడు యువ క్రీడాకారిణి జి. కమలినికి విజయ్ రూ. 75 లక్షల నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే. "4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలేలో రజత పతకం సాధించిన భారత అథ్లెట్లకు శుభాకాంక్షలు. నలుగురు సభ్యులున్న భారత జట్టులో ఇద్దరు తమిళనాడుకు చెందిన క్రీడాకారులు ఉండటం మన రాష్ట్ర క్రీడా రంగానికి గర్వకారణం. విద్య రామరాజ్, విశాల్ సాధించిన ఈ విజయం క్రీడల్లో రాణించాలనుకునే యువతకు గొప్ప స్ఫూర్తినిస్తుంది. భవిష్యత్‌లో వీరిద్దరూ మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి తమిళనాడుతో పాటు భారత్‌కు మంచి పేరు తీసుకురావాలి" అని సీఎం విజయ్ ప్రశంసించారు. 4ఐ400 మీటర్ల మిక్స్‌డ్ రిలే విభాగంలో విద్య రామరాజ్, విశాల్, మను, పూవమ్మలతో కూడిన భారత బృందం 3:14.46 సెకన్లలో రేసును పూర్తి చేసి రజతాన్ని కైవసం చేసుకుంది. బహ్రెయిన్ జట్టు 3:12.87 సెకన్ల టైమింగ్‌తో గేమ్స్ రికార్డు నమోదు చేస్తూ స్వర్ణాన్ని గెలుచుకుంది. ఆసియా క్రీడల మిక్స్‌డ్ రిలే విభాగంలో భారత్‌కు ఇది వరుసగా మూడో పతకం కావడం విశేషం. 2018లో స్వర్ణం, 2022లో రజతం గెలిచిన భారత జట్టు, మరోసారి రజత పతకంతో మెరిసింది.

## వర్షాలు తగ్గే వరకు పూర్తి అప్రమత్తత అవసరం



అమరావతి: 'కాకినాడ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నందున యంత్రాంగం మరో రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి. వానలు పూర్తిగా తగ్గేవరకు జాగ్రత్తలు తీసుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. అవసరమైతే ముంపు ప్రాంతాల ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఆయన కాకినాడ జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్‌తో ఫోన్లో మాట్లాడి అక్కడి పరిస్థితులు తెలుసుకున్నారు. 'రెండు రోజుల్లో జిల్లా వ్యాప్తంగా 117.6 మి.మీ. వర్షపాతం నమోదైంది. 15 చోట్ల రోడ్లపై చెట్లు కూలడంతో అగ్నిమాపక సిబ్బంది సహకారంతో వాటిని తొలగించాం. ప్రాథమిక అంచనాల మేరకు జిల్లాలో 1,885 హెక్టార్లలో పంట నష్టం వాటిల్లింది' అని కలెక్టర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి 24 గంటలూ పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షాలు తగ్గిన వెంటనే పంట నష్టం వివరాలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని పవన్‌కల్యాణ్ ఆదేశించారు.

## వరదనీటితో జలాశయాలన్నీ నింపాలి

అమరావతి: భారీవర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరదల్ని ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ.. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వర్షాల కారణంగా వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని నీటి వనరుల్ని నింపాలని నిర్దేశించారు. ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడితే వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి చక్కదిద్దాలి. దెబ్బతిన్న రహదారుల్ని పునరుద్ధరించాలి. కొండచరియలు విరిగిపడేచోట నివాసితుల్ని అప్రమత్తం చేయాలి. విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి' అని ఆదేశించారు. భారీ వర్షాలు, వివిధ జిల్లాల్లో పరిస్థితిపై వర్ష ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్‌లో, ఆర్టీజీఎస్‌లో వివిధ శాఖల అధికారులతో సమీక్షలో సీఎం మాట్లాడారు.

గోదావరి, నాగావళి, వంశధార పరివాహకంలో వర్షాలు

వరద ప్రవాహం పెరుగుతుండటంతో భద్రాచలం వద్ద 26వ తేదీ (శనివారం) మధ్యాహ్నానికి ప్రమాదస్థాయి -1, అదే రోజు రాత్రికి ప్రమాదస్థాయి-2 దాటే అవకాశం ఉందని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 'గోదావరి పరీవాహకంలోని శబరి, ఇంద్రావతి, ఏలేరు, తాండవ, ఎర్రకాల్వ, పంపా, మేఘాద్రిగడ్డ తదితర రిజర్వాయర్లకు భారీగా వరద నీరు చేరే అవకాశం ఉంది. ఉత్తర కోస్తా రిజర్వాయర్లకు కూడా రాబోయే రోజుల్లో ఇన్‌ఫ్లో గణనీయంగా పెరుగుతుంది. నాగావళి, వంశధార బేసిన్లలో వర్షాల ప్రభావంతో ప్రవాహాలు పెరిగే అవకాశం ఉంది. గొట్టా బ్యారేజీ వద్ద శుక్రవారం ఉదయానికే వార్నింగ్ లెవల్-1 చేరుకునే అవకాశం ఉంది' అని అధికారులు చెప్పారు. చంద్రబాబు మాట్లాడుతూ.. 'కృష్ణా, గోదావరి డెల్టాలోని రిజర్వాయర్లతో పాటు వాటి పరిధిలోని వివిధ నీటి వనరుల్ని నింపాలి. అవసరమైన చోట మొబైల్ లిఫ్టులు, మోటార్లు వాడి నీటిని ఎత్తిపోయాలి. గోదావరి వరద ప్రవాహం ద్వారా 24 టీఎంసీల నీటితో ఏలేరు రిజర్వాయర్ నింపాలి. పోలవరం ఎడమకాలవ ద్వారా అనకాపల్లి వరకు నీటిని సరఫరా చేయాలి' అని సూచించారు.

## ఖైరతాబాద్‌లో భాజపా విజయం ఖాయం



హైదరాబాద్: పార్టీ ఫిరాయింపుల చట్టం ఉల్లంఘనపై సుప్రీంకోర్టు తీర్పు కాంగ్రెస్, భారాసలకు చెంపపెట్టు లాంటిదని కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. దానం కేసులో సుప్రీంకోర్టు తీర్పును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని కేసీఆర్ ప్రభుత్వం వారిని చట్ట వ్యతిరేకంగా మంత్రులను చేసిందని, అదే రీతిలో భారాస ఎమ్మెల్యేను చేర్చుకుని కాంగ్రెస్ తమ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేయించిందన్నారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో ఈ రెండు ఫిరాయింపు పార్టీలకు ప్రజలు బుద్ధి చెబుతారని, భాజపాదే ఘనవిజయమని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో భాజపా గెలుపు తథ్యమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. దానం వ్యవహారంలో.. కాంగ్రెస్, భారాసలు ఎవరికి వారే తమ విజయంగా భావించడం హాస్యాస్పదమని సంజయ్ అభిప్రాయపడ్డారు. అవకాశవాద రాజకీయాల కోసం ఫిరాయింపులను ప్రోత్సహించే పార్టీలకు ఇది తగిన గుణపాఠమన్నారు.

హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థించడం రాజ్యాంగ విజయమని భాజపా శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బీజేఎల్పీ చేసిన న్యాయపోరాటం వల్లే ఈ విజయం దక్కిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.

రాజ్యాంగానికి తలవంచాల్సిందే: రామచందర్‌రావు

దానం నాగేందర్ అనర్హతపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఎంతటివారైనా రాజ్యాంగానికి తలవంచాల్సిందేనన్నారు. ఫిరాయింపులను నిరోధించాల్సిన సీఎం రేవంత్‌రెడ్డి.. వాటిని ప్రోత్సహిస్తుండడం సరికాదని అన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


## దొడర్నా తండా జగదాంబ మాత, హనుమాన్ ఆలయ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ సీనియర్ బిజెపి నాయకులు భోస్లే మోహన్‌రావు పాటిల్



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 (నిర్మల్) :** కుబీర్ మండలం, దొడర్నా తాండ నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ జగదాంబ మాత విగ్రహం, హనుమాన్ ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే జై జగదాంబ మాత, సేవాలాల్ మహారాజ్ మందిరాల కలశ పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు భోస్లే మోహన్‌రావు పాటిల్ హాజరయ్యారు. నూతనంగా ప్రతిష్ఠించిన శ్రీ జగదాంబ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హనుమాన్ స్వామిని దర్శించుకుని ఆలయ అభివృద్ధి, గ్రామ ప్రజల సుఖసంతోషాల కోసం ప్రార్థించారుఈ సందర్భంగా మోహన్‌రావు పాటిల్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ నుండి గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగానికి ప్రత్యేక బస్సు...

**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25(నిర్మల్) :** దసరా సెలవులని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ నిర్మల్ డిపో నుండి గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు డిపోమేనేజట్ కే పందరి తెలిపారు. ఈ బస్సు అక్టోబర్ 13 వ తేదీ మంగళవారం మధ్యాన్నం 2 గంటలకు నిర్మల్ బస్టాండ్ నుండి బయలుదేరి మహారాష్ట్ర లో గల అవుండా నాగనాథ్, భద్ర మారుతి, గృష్ణేశ్వర్ జ్యోతిర్లింగం, ఎల్లోరా గుహలు, మరియు ఔరంగాబాద్ లో గల బీబీ కా ముక్బారా మిని తాజ్ మహల్ యాత్రలు చూసే అవకాశం కలిపిస్తున్నట్లు డిపోమేనేజర్ తెలిపారు. ఇది రెండు రోజుల యాత్ర అని కేవలం 2000 రూపాయలకె 5 యాత్రలు చూపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ దసరా సెలవులలో ఆహ్లాదాకరంగా సకుటుంబ సమేతంగా ఈ టూర్ ను విజయవంతం చేయాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలని ఆయన కోరారు మరిన్ని వివరాలకు9959226003, 9440018549 లో సంప్రదించాలని ఆయన సూచించారు.

## జీవో నంబర్ 3 పునరుద్ధరణ, ఉద్యోగాల్లో 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని ప్రస్తావన

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ ఉట్నూర్ సెప్టెంబర్ 25 :** గిరిజనుల సమస్యలపై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో గళం వినిపించిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను తుడుం దెబ్బ నాయకులు శుక్రవారం సన్మానించారు. గిరిజనులకు సంబంధించిన జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని, పోలీస్ శాఖలో నియామకాల సందర్భంగా గిరిజనులకు 75 శాతం రిజర్వేషన్ కల్పించాలని అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రస్తావించడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. తుడుం దెబ్బ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బొజ్జు పటేల్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం భవిష్యత్తులోనూ ఇదే విధంగా ముందుండి కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు పెందూర్ దాదిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పుర్క చిత్రు, ఉట్నూర్ మండల అధ్యక్షుడు సోయం శంకర్, నాయకులు మెస్రం ధనరాజ్, జైవంతరావు, ఆత్రం శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా జనగాం శంకర్



**సిద్దిపేట, సెప్టెంబర్ 25(లోకల్ గైడ్ న్యూస్):** సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బెజ్జంకి మండలం బేగంపేట గ్రామానికి చెందిన జనగాం శంకర్ నియమితులయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఈ నియామకం చేపట్టారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సముద్రాల లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా అధ్యక్షుడు తప్పెట శంకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనగాం శంకర్‌కు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జనగాం శంకర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సముద్రాల లక్ష్మణ్, విజయ్, తప్పెట శంకర్‌తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని శంకర్ తెలిపారు. ఎస్సీ వర్గాల సమస్యలను పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు వారి సంక్షేమం, హక్కుల కోసం తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## అసైన్డ్ భూములకు పూర్తి యాజమాన్య హక్కులు..
# సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశం

-విధివిధానాలకు కసరత్తు ప్రారంభం..

ఇతర రాష్ట్రాల్లో అధ్యయనానికి హైలెవల్ కమిటీ

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు, ప్రీతం






**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** తెలంగాణలో భూ పరిపాలన సంస్కరణల్లో భాగంగా అసైన్డ్ భూముల రైతులకు శాశ్వత భూ హక్కు కల్పించే దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక అడుగు వేశారని శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులు మిరియాల రాఘవరావు, యూత్ ఐకాన్ మిరియాల పీతం తెలిపారు. సెక్రటేరియట్ లో జరిగిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం హైలెవల్ కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడుతూ..కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు అసైన్డ్ లబ్ధిదారులకు పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు కల్పించాలని, ఇందుకోసం కసరత్తు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారని వారు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలలో అవలంబిస్తున్న విధానాలపై అధ్యయనం చేయడానికి హైలెవల్ కమిటీ వేయాలని, రాష్ట్రవ్యాప్తంగా అసైన్డ్ భూములు ఎవరి అనుభవంలో ఉన్నాయో తేల్చడానికి ఎంజాయ్ మెంట్ సర్వే నిర్వహించాలని సీఎం సూచించారన్నారు. రాష్ట్రంలో సుమారు 24.25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, అత్యధికంగా కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 2.05 లక్షల ఎకరాలు ఉన్నాయని అధికారులు వెల్లడించారన్నారు. ఈ నిర్ణయం అమలైతే లక్షలాది మంది పేద రైతులకు భూమిపై పూర్తి హక్కు, బ్యాంకు రుణ సౌకర్యం లభిస్తుందని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రేవంత్ రెడ్డి రాబోయే రెండు టర్మ్ లు ముఖ్యమంత్రిగా ఉంటారని వారు ధీమా వ్యక్తం చేశారు.

# ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026: ఘనత కాదు.. ఫలితమే గీటురాయి

రక్షా ఎక్స్‌పోతో డిఫెన్స్, ఏరోస్పేస్,

స్పేస్ రంగాలకు ప్రత్యేక వేదిక

ఎంవోయూల నుంచి పరిశ్రమల స్థాపన

వరకు అమలే అసలు కొలమానం

సంపాదకీయ విశ్లేషణ

డిసెంబరు 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న లి'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026'లికు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలను ముమ్మరం చేసింది. పది ప్రత్యేక కమిటీలు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిళ్లు, వార్‌రూమ్ ఏర్పాటు చేసి ఏర్పాట్లు, ప్రచారం, పెట్టుబడిదారులతో సంప్రదింపులను సమన్వయం చేస్తోంది. మూడు రోజుల సమ్మిట్‌ను కేవలం భారీ కార్యక్రమంగా కాకుండా రాష్ట్ర ఆర్థిక ప్రగతికి దీర్ఘకాలిక వేదికగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ఉద్దేశం.అయితే ఇలాంటి అంతర్జాతీయ స్థాయి పెట్టుబడి సదస్సుల విజయాన్ని వేదిక హంగులు, ప్రముఖుల హాజరు, ప్రచార విస్తృతి లేదా ప్రకటించిన పెట్టుబడుల విలువతో మాత్రమే కొలవలేం. ఎంత పెట్టుబడి వాస్తవంగా వచ్చింది? ఎన్ని ప్రాజెక్టులు భూమిపైకి వచ్చాయి? ఎన్ని ఉద్యోగాలు ఏర్పడ్డాయి? ఏ రంగాలకు, ఏ ప్రాంతాలకు పెట్టుబడులు చేరాయి? అన్నదే అసలు గీటురాయి.ఎంవోయూ నుంచి పరిశ్రమ వరకు..అవగాహన ఒప్పందం కుదరడం పెట్టుబడి ప్రయాణంలో తొలి అడుగు మాత్రమే. దాని తర్వాత భూమి, అనుమతులు, విద్యుత్, నీరు, రవాణా, మౌలిక వసతులు, ఆర్థిక నిర్ణయాలు, నిర్మాణం, ఉత్పత్తి వంటి అనేక దశలు ఉంటాయి. అందువల్ల గతంలో కుదిరిన ఎంవోయూల అమలు పరిస్థితిని కూడా సమగ్రంగా సమీక్షించాల్సిన అవసరం ఉంది.ఎన్ని ఒప్పందాలు కుదిరాయి? ఎన్ని కార్యరూపం దాల్చాయి? ఎన్ని వివిధ దశల్లో ఉన్నాయి? ఎక్కడ, ఎందుకు ఆలస్యం జరుగుతోంది? అన్న వివరాలను రంగాల వారీగా ప్రజల ముందుంచడం పెట్టుబడిదారుల విశ్వాసానికి కీలకం.కొత్త ఎంవోయూల విలువ ప్రకటించడం ఒక అంశం అయితే, గత ఒప్పందాల్లో ఎన్ని వాస్తవ పెట్టుబడులుగా మారాయో చెప్పడం మరింత కీలకం. పెట్టుబడి సదస్సు విశ్వసనీయతకు గత ఫలితాలే బలమైన ఆధారం.25 రంగాలపై దృష్టిఐటీ, గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్‌టెక్, ఫుడ్ ప్రాసెసింగ్, మెడికల్ టూరిజం తదితర విస్తృత రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించే దిశగా సమ్మిట్‌ను రూపొందిస్తున్నారు.ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను సంప్రదాయ ఐటీ రంగం నుంచి విస్తృత సాంకేతిక, పారిశ్రామిక పునాది వైపు తీసుకెళ్లే ప్రయత్నంగా చూడవచ్చు. అయితే రంగాల విస్తృతి పెరిగినంత మాత్రాన పెట్టుబడులు రావు. సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు వంటి రంగాలకు నిరంతర విద్యుత్, నీరు, నైపుణ్య మానవ వనరులు, భూమి, వేగవంతమైన అనుమతులు అవసరం. అందువల్ల ఆసక్తి వ్యక్తం చేయడం, పెట్టుబడి నిర్ణయం తీసుకోవడం, ప్రాజెక్టు ప్రారంభించడం, ఉత్పత్తి మొదలుపెట్టడం---ఈ నాలుగు దశలను వేర్వేరుగా పరిగణించాలి.రక్షా ఎక్స్‌పోతో కొత్త అవకాశాలుసమ్మిట్‌లో



Shri Sanjay Jaju, IAS

భాగంగా నిర్వహించనున్న లి'రక్షా ఎక్స్‌పో--2026'లికు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. డిసెంబరు 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న ఈ ప్రదర్శనలో డిఫెన్స్, ఏరోస్పేస్, స్పేస్ రంగాల్లో తెలంగాణ సామర్థ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయనున్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు, అంతర్జాతీయ ఏరోస్పేస్ సంస్థలు, భారతీయ తయారీదారులు, ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లు, టెక్నాలజీ డెవలపర్లు తమ ఉత్పత్తులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రదర్శించే అవకాశం ఉంది. డ్రోన్లు, కౌంటర్-డ్రోన్ వ్యవస్థలు, అటానమస్ ప్లాట్‌ఫారాలు, భూమిపై వినియోగించే రక్షణ పరికరాలు వంటి సాంకేతికతలకు వేదిక కల్పించనున్నారు.అంతేకాదు.. రక్షా ఎక్స్‌పోను కేవలం ప్రదర్శనగా కాకుండా బీ2బీ సమావేశాలు, వెండార్ డెవలప్‌మెంట్, సాంకేతిక భాగస్వామ్యాలు, పెట్టుబడులు, సరఫరా గొలుసుల అనుసంధానానికి వేదికగా మలచాలన్న ఆలోచన ఉంది. ఇది ఆచరణలోకి వస్తే స్థానిక ఎంఎస్‌ఎంఈలు, స్టార్టప్‌లకు పెద్ద సంస్థల సరఫరా గొలుసులోకి ప్రవేశించే అవకాశాలు పెరుగుతాయి.హైదరాబాద్‌లో ఇప్పటికే బోయింగ్, ఎయిర్‌బస్ తదితర అంతర్జాతీయ ఏరోస్పేస్ సంస్థలకు సంబంధించిన కార్యకలాపాలు ఉన్నాయి. రక్షణ, ఏరోస్పేస్ రంగాల్లో ఉన్న పారిశ్రామిక పునాదిని మరింత విస్తరించేందుకు రక్షా ఎక్స్‌పోను ఉపయోగించుకోవడం కీలకం. స్కైరూట్ ఏరోస్పేస్ వంటి హైదరాబాద్‌కు చెందిన స్పేస్ స్టార్టప్‌ల ఆవిష్కరణలు కూడా ఈ రంగంలో తెలంగాణ సామర్థ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి.కానీ ఇక్కడ కూడా కొలమానం ఒక్కటే---ఎన్ని కంపెనీలు ఆసక్తి చూపించాయన్నది కాదు.. ఎన్ని పెట్టుబడి నిర్ణయాలు తీసుకున్నాయి, ఎన్ని తయారీ కేంద్రాలు ఏర్పడ్డాయి, ఎన్ని స్థానిక సంస్థలు గ్లోబల్ సప్లై చైన్లలోకి చేరాయి అన్నదే.ఫ్యూచర్ సిటీకి అసలు పరీక్షసమ్మిట్ వేదికగా భారత్ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎడ్యుకేషన్ సిటీ, లైఫ్ సైన్సెస్ హబ్, ఈవీ పార్క్ వంటి విభాగాలతో భవిష్యత్ పారిశ్రామిక, సాంకేతిక కేంద్రంగా దీన్ని అభివృద్ధి చేయాలన్నది లక్ష్యం.అయితే మాస్టర్ ప్లాన్‌లోని పేర్లు, జోన్లు, పెట్టుబడి ప్రకటనలతో నగరం నిర్మాణం పూర్తికాదు. భూమి, రవాణా, విద్యుత్, నీరు, మురుగునీటి నిర్వహణ, డిజిటల్ కనెక్టివిటీ, పర్యావరణ పరిరక్షణ వంటి మౌలిక అంశాలు ముందుగానే ప్రణాళికాబద్ధంగా ఉండాలి. పెట్టుబడిదారులకు మౌలిక వసతులపై స్పష్టత లేకుంటే భారీ పెట్టుబడి ప్రకటనలు కూడా వాస్తవ ప్రాజెక్టులుగా మారడం కష్టం.హైదరాబాద్ దాటి పెట్టుబడుల విస్తరణతెలంగాణ ఆర్థిక వ్యవస్థను దీర్ఘకాలంలో విస్తరించాలంటే పెట్టుబడులు హైదరాబాద్ పరిధిలోనే కేంద్రీకృతం కాకూడదు. రెండో, మూడో శ్రేణి నగరాలు, పారిశ్రామిక కారిడార్లు, లాజిస్టిక్స్ కేంద్రాలు, వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కూడా బలోపేతం కావాలి.మేడ్చల్--మల్కాజిగిరి వంటి నగర పరిసర జిల్లాల్లో పారిశ్రామిక, లాజిస్టిక్స్ కార్యకలాపాలకు అవకాశాలు ఉన్నప్పటికీ మౌలిక వసతులపై ఒత్తిడి, ట్రాఫిక్, భూముల వినియోగం, పర్యావరణ ప్రభావాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.పెద్ద కంపెనీలు రావడంతోపాటు స్థానిక చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, స్టార్టప్‌లు వాటి సరఫరా గొలుసులో భాగమయ్యేలా విధానపరమైన మద్దతు అవసరం. అప్పుడే పెట్టుబడుల ప్రభావం స్థానిక ఆర్థిక వ్యవస్థలోకి విస్తరిస్తుంది.సమ్మిట్ ముగిసిన తర్వాతే అసలు పనిభారీ సమ్మిట్ నిర్వహించడం పరిపాలనా పరంగా ఒక పెద్ద కార్యక్రమం కావచ్చు. కానీ పెట్టుబడి ఆకర్షణ పరంగా అది ప్రారంభ బిందువు మాత్రమే. సమ్మిట్ ముగిసిన తర్వాత ప్రతి పెట్టుబడి ప్రతిపాదనకు అమలు గడియారం ఉండాలి.ఏ సంస్థ ఎంత పెట్టుబడి పెడుతుంది? ఏ రంగంలో? ఏ జిల్లాలో? భూమి ఎప్పుడు? అనుమతులు ఎప్పుడు? నిర్మాణం ఎప్పుడు? ఉత్పత్తి ఎప్పుడు? ఎన్ని ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు? అన్న వివరాలకు నిర్దిష్ట కాలపరిమితులు ఉండాలి.అదే సమయంలో పెట్టుబడుల అమలుపై త్రైమాసిక లేదా అర్ధవార్షిక ప్రగతి నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచితే సమ్మిట్‌పై విశ్వసనీయత పెరుగుతుంది.ప్రచారం కంటే పనితీరుపెట్టుబడిదారులను ఆకర్షించేందుకు ప్రపంచస్థాయి వేదిక అవసరం. కానీ పెట్టుబడిదారులను నిలబెట్టేందుకు ప్రపంచస్థాయి పాలన, మౌలిక వసతులు, వేగవంతమైన అనుమతులు, నైపుణ్య మానవ వనరులు, పారదర్శకత అవసరం.రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, తెలంగాణ పెవిలియన్, ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ వంటి కార్యక్రమాలు సమ్మిట్‌కు అంతర్జాతీయ ఆకర్షణ తీసుకురావచ్చు. అయితే వాటి విలువను నిర్ణయించేది కార్యక్రమాల సంఖ్య కాదు; వాటి ద్వారా ఏర్పడే పరిశ్రమలు, పెట్టుబడులు, సాంకేతిక భాగస్వామ్యాలు, ఉద్యోగాలు.చివరిగా..'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026' విజయాన్ని వేదికపై వినిపించే కరతాళధ్వనులతో కొలవకూడదు. సమ్మిట్ తర్వాత నేలపై కనిపించే ఫలితాలతో కొలవాలి.ఎంవోయూల సంఖ్య కంటే అమలైన ప్రాజెక్టులు..పెట్టుబడి ప్రకటనల కంటే వాస్తవంగా వచ్చిన మూలధనం..భారీ ఎక్స్‌పోల కంటే ఏర్పడిన పరిశ్రమలు..ప్రచారం కంటే పారదర్శకత..హామీల కంటే సృష్టించిన ఉపాధి..ఇవే సమ్మిట్‌కు నిజమైన కొలమానాలు.మూడు రోజులు జరిగే సమ్మిట్ ముగిసిపోవచ్చు. కానీ దాని ఫలితాల లెక్క మాత్రం సంవత్సరాల పాటు కొనసాగాలి. పెట్టుబడులను ఆహ్వానించడం ప్రభుత్వం చేయాల్సిన మొదటి పని అయితే.. వాటిని పరిశ్రమలుగా, ఉద్యోగాలుగా, ప్రాంతీయ అభివృద్ధిగా మార్చడం అసలు బాధ్యత.

వనం రామకృష్ణ ,9440724576మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
లోకల్ గైడ్ డైలీ న్యూస్ పేపర్ మరియు మీడియా.

# డ్రగ్స్ మహమ్మారిపై ఏపూరి దండోరా,

సెప్టెంబర్ 29 సభను చారిత్రాత్మకం చేయాలి :

యుద్ధనౌక డా. ఏపూరి సోమన్న

పీఆర్టీఎస్ భవన్ లోవమీ అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం -

కదం తొక్కిన ప్రజా, విద్యార్థి, కుల సంఘాలు




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు అందరూ ఏకమై దండోరా వేయాల్సిన సమయం ఆసన్నమైందని యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న పిలుపునిచ్చారు.డ్రగ్స్ పై ఏపూరి దండోరా సభను విజయవంతం చేయడానికి నల్గొండ లోని పీఆర్టీయు భవన్ లో నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. టీఎస్ ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గూడపూరి సంజయ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు, కుల సంఘాల ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగ సంఘాల నాయకులు భారీగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డా. ఏపూరి సోమన్న మాట్లాడుతూ.. ఈరోజు తెలంగాణలో గంజాయి, డ్రగ్స్ మత్తులో యువత భవిష్యత్తు నాశనమవుతోంది. ఇది కేవలం ఒక కుటుంబ సమస్య కాదు, సమాజ సమస్య. పాఠశాలలు, కళాశాలల దగ్గర కూడా డ్రగ్స్ దందా విచ్చలవిడిగా సాగుతోంది. దీనిపై ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నా, ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఉంది. అందుకే 'డ్రగ్స్ పై ఏపూరి దండోరా' అనే నినాదంతో సెప్టెంబర్ 29న గడియారం సెంటర్లో పెద్ద ఎత్తున మహాసభ నిర్వహిస్తున్నాం.ఈ సభ కేవలం మాటలకు పరిమితం కాదు. డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి గడపకు చైతన్యాన్ని తీసుకెళ్లే సభ. ప్రతి తల్లిదండ్రి, ప్రతి విద్యార్థి, ప్రతి యువకుడు ఈ సభలో భాగస్వామి కావాలి. గ్రామ గ్రామాన డ్రగ్స్ పై దండోరా వేయాలి. సెప్టెంబర్ 29 సభను రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని అన్నారు. కార్యక్రమంలోగూడపూరి సంజయ్ గట్టిగుండ్ల రవి ఏపూరి ఫౌండేషన్ సీనియర్ నాయకులు, పాలడుగు నాగార్జున, కెవిపిఎస్ ఒకరం శ్రీను , ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షుడుమేడి నరసింహ, టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడుకందుల మోహన్,ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుల్లెంల సందీప్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్ధన్ గౌడ్ , బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు తలారి రాంబాబు ,డి.ఎస్.పి జిల్లా అధ్యక్షుడుకట్టిల శివకుమార్ ,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుడుతాల నాగరాజు - తెలంగాణ మాదిగ స్టూడెంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్అనుముల సురేష్ , స్వేరోస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుబొజ్జ దేవయ్య ఎమ్మార్పీఎస్ జిల్లా సనియర్ నాయకులు ఎరోళ్ళ శ్రీను , కొండ కేలేష్, పెరిక అంజి, కొండ మహేష్, నిఖిల్, అశోక్, రవి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ ప్రభుత్వ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సేవలు, మందుల లభ్యతతో పాటు వైద్యులు, నర్సులు అందుబాటులో ఉంటున్నారా అనే విషయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో ఎమ్మెల్యే గారు స్వయంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్యం, వైద్య సదుపాయాలు, ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాల్లో పరిశుభ్రత, శానిటైజేషన్ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అత్యవసర సమయాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్యులు, నర్సులు 24 గంటలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే గారు వైద్య సిబ్బందికి సూచించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయం నిర్మల్

నిర్మల్ పోలీస్... మీ పోలీస్...

నిర్మల్ ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

పాల్గొన్న జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 లి(నిర్మల్) :** నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ప్రతిష్ఠించిన శ్రీ గణేష్ విగ్రహానికి ఈరోజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్మల్ జిల్లాలో గణేష్ నిమర్జనం శోభాయాత్ర ను పూజలు చేసి ప్రారంభిస్తున్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి, జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల ప్రత్యేక పూజల అనంతరం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఘూా గణేష్ నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు.అనంతరం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో పోలీస్ సిబ్బంది కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, వికారాబాద్ అడిషనల్ ఎస్పీ రాజేష్ మీనా, ఘూా, భైంసా ూఘూా సాయి కిరణ్, ఘూా, నిర్మల్ ఇూా శ్రీనివాస్, 14 మంది డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా కుంటాల జలపాతానికి విద్యార్థుల విహారయాత్ర

'తెలంగాణ దర్శిని'లో భాగంగా యువ పర్యాటక క్లబ్‌ల విద్యార్థులకు అవగాహన




**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** ప్రపంచ పర్యాటక దినోత్సవం--2026ను పురస్కరించుకొని 'తెలంగాణ దర్శిని' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన 'యువ పర్యాటక క్లబ్'ల విద్యార్థుల కుంటాల జలపాతం విహారయాత్రను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం ఎదుట జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాలలు, కళాశాలలకు చెందిన విద్యార్థుల్లో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, చారిత్రక ప్రదేశాలు, ప్రకృతి వనరులపై అవగాహన పెంపొందించడంతో పాటు రాష్ట్రంలోని పర్యాటక విశిష్టతలను పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా యువ పర్యాటక క్లబ్‌లకు చెందిన విద్యార్థులు కుంటాల జలపాతాన్ని సందర్శించి అక్కడి ప్రకృతి అందాలు, పర్యావరణ పరిరక్షణ, పర్యాటక ప్రాధాన్యత తదితర అంశాలను తెలుసుకోనున్నారు. విద్యార్థులు పర్యాటక ప్రాంతాలను సందర్శించే సమయంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని, ప్రకృతి సంపదను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందనే విషయాన్ని గుర్తించాలని అధికారులు సూచించారు. యువతలో పర్యాటక ప్రాంతాలపై ఆసక్తి పెంపొందించడం ద్వారా భవిష్యత్‌లో పర్యాటక రంగ అభివృద్ధికి దోహదపడేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి రవికుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి, విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## భక్తిశ్రద్ధలతో నిర్మల్‌లో గణేష్ శోభాయాత్ర..

**బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 (నిర్మల్) :** నిర్మల్: గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్మల్ పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభాయాత్రను ప్రారంభించారు. శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అందరూ సహకరించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### 22ఏ భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన..

## సామాన్యులకు భారీ ఊరట

-జిహెచ్ఎంసి డిటిసిపి, హెచ్ఎండిఏ అనుమతి ఉంటే రిజిస్ట్రేషన్లకు ప్రత్యేక జిఓ..మిరియాల రాఘవరావు, ప్రీతం హర్షం



**హైదరాబాద్, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** 22ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా అడుగులు వేసింది. జిహెచ్ఎంసి, డిటిసిపి, హెచ్ఎండిఏ, వంటి సంస్థల నుంచి అనుమతులు పొందిన లేఅవుట్లు, కాలనీలు ఆ తర్వాత 22ఏ జాబితాలో చేరడం వల్ల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయిన వాటికి ప్రత్యేకంగా జీవో జారీ చేసి రిజిస్ట్రేషన్లకు అనుమతి ఇవ్వనున్నట్లు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల హై లెవల్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 30 రోజులలోగా పెండింగ్ లో ఉన్న 12 రకాల 22ఏ సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపనుంది. ఇప్పటికే ఎల్బీనగర్ లోని 23 కాలనీల్లోని 9,792 ప్లాట్లకు జిఓ118 కింద క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ప్రభుత్వ నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల రాఘవరావు, యూత్ నాయకులు మిరియాల ప్రీతం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సామాన్య, మధ్య తరగతి ప్రజల ఇళ్ల కల నెరవేరబోతుందని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల పక్షాన తీసుకున్న గొప్ప నిర్ణయమని వారు పేర్కొన్నారు. బాధితులు వెంటనే స్థానిక అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఖో-ఖోలో ఇన్ఫ్యాంట్ జీసస్ జయకేతనం!

**అండర్-17 జోనల్ కిరీటం కైవసం**

**. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్.**

**నాలుగు మండలాల పోరులో అగ్రస్థానం..**

**తొలి ప్రైవేట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ పాఠశాలగా అరుదైన ఘనత.**



**శంషాబాద్, లోకల్ గైడ్ (సెప్టెంబర్25 ) :** ఖో-ఖోలో ఇన్ఫ్యాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. వేగం.. వ్యూహం.. సమష్టి ఆటతీరుతో ప్రత్యర్థులను వెనక్కినెట్టి అండర్-17 జోనల్ కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. నాలుగు మండలాల పాఠశాల జట్లు తలపడిన పోటీల్లో అగ్రస్థానంలో నిలిచి సరికొత్త చరిత్ర లిఖించారు. జోనల్ స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించిన తొలి ప్రైవేట్ పాఠశాలగా ఇన్ఫ్యాంట్ జీసస్ అరుదైన ఘనతను సొంతం చేసుకుందని ఈ విజయం మా విద్యార్థుల పట్టుదలకు నిదర్శనం'ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస అన్నారు. శంషాబాద్‌లోని ఇన్ఫ్యాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా నిర్వహించిన ఈ పోటీల్లో శంషాబాద్, కొత్తూరు, నందిగామ, షాద్‌నగర్ మండలాలకు చెందిన పాఠశాల జట్లు బరిలోకి దిగాయి. ఆరంభం నుంచే దూకుడు ప్రదర్శించిన ఇన్ఫ్యాంట్ జీసస్ క్రీడాకారులు పక్కా వ్యూహం, క్రమశిక్షణ, జట్టు సమన్వయంతో ప్రత్యర్థులపై పైచేయి సాధించారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో చివరి వరకు పట్టు వీడకుండా పోరాడి జోనల్ విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఫాదర్ అమల్ ఫ్రాన్సిస్ మాట్లాడుతూ....విద్యార్థులు సాధించిన విజయం పాఠశాలకు గర్వకారణమన్నారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనకు ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. జోనల్ విజయంతోనే ఆగిపోకుండా జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ సత్తా చాటి విజయపతాకం ఎగురవేయాలని ఆకాంక్షించారు. ఫాదర్ కిశోర్ మాట్లాడుతూ జోనల్ స్థాయిలో విద్యార్థులు సాధించిన ఘనత ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితో మరింత పట్టుదలగా సాధన చేసి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ విజయాలు సాధించాలని సూచించారు. విజేత విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్ రెడ్డి, రవి, రాజు, దీప్తి, సురేఖ ప్రత్యేకంగా అభినందించారు.

### మేకగూడలో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సిగ్నల్స్ లేక ప్రజలకు నరకం..

**ఇంటర్నెట్ యుగంలో.. నెట్‌వర్క్ కరువు**

**సిగ్నల్ కోసం మేకగూడ ఎదురుచూపులు**

**ఆన్‌లైన్ ఉద్యోగులు, గ్యాస్ వినియోగదారులకు తప్పని తిప్పలు**




**శంషాబాద్, లోకల్ గైడ్(సెప్టెంబర్25) :** నందిగామ మండల పరిధిలోని మేకగూడ గ్రామంలో ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత వారం రోజులుగా రాత్రి, పగలు నెట్‌వర్క్ సిగ్నల్ సక్రమంగా అందకపోవడంతో మొబైల్ వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. నెట్‌వర్క్ సమస్యపై పలుమార్లు ఎయిర్‌టెల్ కస్టమర్ కేర్‌కు సమాచారం అందించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని గ్రామస్తులు చెబుతున్నారు. ముఖ్యంగా ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో పనిచేసే ఉద్యోగులు నెట్‌వర్క్ లేక విధులు నిర్వహించలేక ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా ఇంటర్నెట్ సేవలు అందుబాటులో లేకపోవడంతో ఆన్‌లైన్ గ్యాస్ బుకింగ్‌లు కూడా నిలిచిపోయాయని వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. అత్యవసర సమయాల్లో ఫోన్ కాల్స్, ఇంటర్నెట్ సేవలు సైతం సక్రమంగా అందక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు ఇంటర్నెట్ ఆధారిత సేవలు రోజురోజుకూ పెరుగుతున్న సమయంలో మేకగూడలో మాత్రం వారం రోజులుగా నెట్‌వర్క్ సేవలు సరిగా అందకపోవడంపై గ్రామస్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్‌టెల్ అధికారులు స్పందించి మేకగూడలో నెట్‌వర్క్ సమస్యను వెంటనే పరిష్కరించి, నిరంతరాయంగా మొబైల్, ఇంటర్నెట్ సేవలు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రిమ్స్ ఘటనలో బాధిత చిన్నారులందరికీ మెరుగైన వైద్యం

**ఐదుగురు మృతి చెందిన కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం**

**12 మంది చిన్నారులు డిశ్చార్జ్.. ఎనిమిది మంది హైదరాబాద్‌లో, ఇద్దరు రిమ్స్‌లో చికిత్స**

**నవజాత శిశువుల సంరక్షణకు 34 పడకల ఎంఎన్ఐసీయూ ఏర్పాటు**

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అండగా ఉంటాయి:**

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 26 :**రిమ్స్ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్సీయూ)లో చోటుచేసుకున్న ఘటనలో బాధితులైన చిన్నారులందరికీ మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నామని, వారి ఆరోగ్య పరిస్థితిని జిల్లా యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని, అవసరమైన వైద్య సేవలు, సహాయక చర్యలు అందేలా చర్యలు చేపడుతున్నామని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.రిమ్స్ ఎస్ఎన్సీయూలో జరిగిన ఘటనలో దురదృష్టవశాత్తు ఐదుగురు చిన్నారులు మృతి చెందినట్లు కలెక్టర్ తెలిపారు. మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందన్నారు. చికిత్స అనంతరం ఆరోగ్యం మెరుగుపడిన 12 మంది చిన్నారులను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. డిశ్చార్జ్ అయిన చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని వైద్యాధికారులు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. అవసరమైన ఫాలో-అప్ వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిశ్చార్జ్ అయిన చిన్నారుల్లో ఏడుగురు మహారాష్ట్రకు చెందినవారని కలెక్టర్ పేర్కొన్నారు. వారి వివరాలను నాందేడ్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారులకు అందించి, అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిరంతర ఆరోగ్య పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. మిగిలిన ఐదుగురు చిన్నారులు ఆదిలాబాద్ జిల్లాకు చెందినవారని, వారికి స్థానిక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ద్వారా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వైద్య సలహాలు, సేవలు అందిస్తున్నామని వివరించారు.ప్రస్తుతం ఎనిమిది మంది చిన్నారులు హైదరాబాద్‌లోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన చికిత్స అందుతున్నట్లు పేర్కొన్నారు. మరో ఇద్దరు చిన్నారులు ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నారని వెల్లడించారు. చికిత్స పొందుతున్న చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని సంబంధిత వైద్య బృందాలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాయని తెలిపారు.రిమ్స్ ఆసుపత్రిలో నవజాత శిశువులకు అందించే వైద్య సేవలను మరింత బలోపేతం చేసే దిశగా 34 పడకల సామర్థ్యంతో ఎంఎన్ఐసీయూ విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. నవజాత శిశువులకు అవసరమైన ప్రత్యేక వైద్య సంరక్షణను అందించేందుకు ఈ విభాగాన్ని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు.ఎంఎన్ఐసీయూ విభాగంలో ఆక్సిజన్ సదుపాయంతో 11 పడకలు, ఆక్సిజన్ సదుపాయం లేని ఏడు పడకలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా స్టెప్-డౌన్ యూనిట్‌లో ఆక్సిజన్ సదుపాయంతో 12 పడకలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రస్తుతం రిమ్స్‌లో మొత్తం 30 పడకలతో నవజాత శిశు సంరక్షణ సేవలు అందుతున్నాయని, త్వరలో అదనంగా మరో నాలుగు పడకలను అందుబాటులోకి తీసుకువచ్చి మొత్తం సామర్థ్యాన్ని 34 పడకలకు పెంచుతామని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.బాధిత చిన్నారుల కుటుంబాలకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో అండగా ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. నవజాత శిశువులకు మెరుగైన ఉచిత వైద్య సహాయం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ, వైద్య సేవల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బాధిత కుటుంబాలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంతో పాటు, నవజాత శిశువుల సంరక్షణ సేవలను మరింత పటిష్ఠం చేసేందుకు చర్యలు కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

# వ్యవస్థ నిర్లక్ష్యానికి బలైన పసిపిల్లలు..

**అదిలాబాదులోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** అదిలాబాదులో రిమ్స్ ఆస్పత్రిలో మొన్న జరిగిన దుర్ఘటనపై లోకల్ గైడ్ విశ్లేషాత్మక ప్రత్యేక కథనంవారిలో ఒకరు పెద్దయ్యాక డాక్టర్ కావొచ్చు. మరొకరు యాక్టర్, లాయర్ కావొచ్చు. ఇంకొకరు ఇంజినీర్ కావొచ్చు. మరొకడు శాస్త్రవేత్త కావొచ్చు. ఏమో.. వీరిలో ఎవరైనా రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి కూడా అయ్యేవారేమో! న్యూటన్ పెద్దయ్యాక శాస్త్రవేత్త అవుతాడని ఎవరూహించి చారు? హైదరాబాద్లో పుట్టిన సత్య నాదెళ్ల మైక్రోసాఫ్ట్ సీఈ అవుతారని ఎవరికి తెలుసు పేపర్ బాయ్ గా పనిచేసిన ఏపీజే అబ్దుల్ కలాం ఇస్రో శాస్త్రవేత్తగా, ఆ తర్వాత భారత రాష్ట్రపతిగా ఎదుగుతారని ఎవరైనా ఊహించారా చెన్నైలోని చిన్న రెండుగదుల ఇంట్లో పెరిగిన సుందర్ పిచాయ్ ఒకరోజు గూగుల్ సీఈను అవుతారని అప్పట్లో ఎవరికి తెలుసు అలాంటి బంగారు భవిష్యత్తును మోను కొచ్చిన ఐదుగురు నవజాత శిశువులు ఆదిలాబాద్ రిమ్స్ లో వ్యవస్థ నిర్లక్ష్యానికి బలయ్యారు. పుట్టి కొన్నిరోజులు కూడా గడవకముందే వారి జీవి తాలు ముగిశాయి. మరో పదిహేడుమంది శిశువులు చికిత్స పొందుతున్నారు. వారిలో ఒకరిద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్టు అధికారిక సమాచారం. పసికందుల శేరింతలతో సందడిగా ఉండాల్సిన శిశువుల వార్డు ఒక్కసారిగా ఆర్తనాదాలతో నిండిపోయింది. తల్లిదండ్రుల కళ్లముందే వారి బిడ్డలు ప్రాణాలు కోల్పోయారు. ప్రభుత్వం మృతుల కుటుంబాలకు ఎక్స్రేషియా ప్రకటించింది. బాధలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం అవసరమే. అయితే ఎక్స్రేషియా ప్రకటించడంతో ప్రభుత్వ బాధ్యత పూర్తయినట్టుగా భావించలేం. డబ్బు ఇవ్వడం నష్టానికి పరిహారం కావచ్చు. కానీ నిర్లక్ష్యానికి సమాధానం కాదు. అసలు ప్రమాదం ఎందుకు జరిగింది? ముందస్తు జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదు? బాధ్యులు ఎవరు? ఇవే తేలాల్సిన అసలు ప్రశ్నలు. పిల్లలనే చులకన భావమా? ఇక్కడ మరో ప్రశ్న కూడా ప్రజల్లో చర్చకు వచ్చింది. సాధారణంగా పెద్ద ఘటనల్లో నేతలు హుటాహుటిన వెళ్లి పరామర్శిస్తారు. కుటుం బాలను ఆదుకుంటామని హామీలు ఇస్తారు. ఎక్స్ర షియాలు ప్రకటిస్తారు. కానీ రోజుల వయస్సున్న ఈ పసికందుల విషయంలో మాత్రం అదే స్థాయి స్పందన కనిపించ లేదనే విమర్శలు వచ్చాయి. చిన్నారులకు ఓటు హక్కు లేదు కాబట్టినా వారి ప్రాణాలకు రాజకీయ ప్రాధాన్యం లేదన్న చులకన భావం ఏర్పడిందా అన్న ప్రశ్న కూడా వినిపించింది. "కొందరికి అడక్కుం దానే ఉచిత హామీలిస్తున్న నేతలు.. చిన్నారులకు ఓటు హక్కులేదు కదా!" అనే 'కేక్ ' సినిమా డైలాగు గుర్తుచేసుకుంటూ స్థానికంగా కొందరు చేసిన వ్యాఖ్యలు ఈ విషాదం ఎంకటే ప్రశ్నను లేవనెత్తిందో సూచిస్తు న్నాయి. ఇది కేవలం ఒక వ్యంగ్య వ్యాఖ్యగా తీసిపారే యాల్సిన విషయం కాదు. ప్రజా స్వామ్యంలో ఓటు వేయగల వయస్సు ఉన్నా లేకపోయినా ప్రతి పౌరుడి ప్రాణానికి సమాన విలువ ఉండాలి. ముఖ్యంగా రక్షణ కోసం పూర్తిగా ప్రభుత్వ వ్యవస్థపై ఆధారపడిన నవజాత శిశువుల విషయంలో బాధ్యత మరింత ఎక్కువగా ఉండాలి. ప్రైవేటు ఆస్పత్రిలో ఇలాంటి ఘటన జరిగితే యాజమాన్యాన్ని ప్రశ్నిస్తాం. నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తాం. మరి ప్రభుత్వ ఆస్పత్రిలో జరిగితే బాధ్యత ఎవరిది? ప్రభుత్వమే యజమాని. ప్రభుత్వమే నిర్వహణాధికారి, ప్రభుత్వమే పర్యవేక్షకుడు. కాబట్టి ఎక్స్ గ్రేషియా ఇచ్చి చేతులు దులుపుకోవడం కాదు.. వ్యవస్థలో ఎక్కడ లోపం జరిగిందో గుర్తించి, దానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. ఏసీ ఎందుకు చెడిపోయింది? షార్ట్ సర్క్యూట్ ఎలా జరిగింది? వైరింగ్ సక్రమంగా ఉందా విద్యుత్ హెచ్చుతగ్గులు ఏమైనా కారణమా

పరికరాల నిర్వహణ ఎలా జరుగుతోంది ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పనిచేస్తున్నాయా శాశ్వత ఎలక్ట్రిషియన్లు, సాంక్ తిక సిబ్బంది సరిపడా ఉన్నారా ఆస్పత్రిలోని కీలడ విభాగాలను అధికారులు ఎంతవరకు పర్యవేక్షిస్తున్నారు? ఇవన్నీ సమగ్ర దర్యాప్తులో తేలాలి.

ప్రమాదం జరిగినప్పుడే స్పందిస్తారా

ఆదిలాబాద్ ఘటన ఒక్కటే కాదు, తెలంగాణలో ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులు, ఇతర భవనాల్లో అగ్ని ప్రమాదాలు జరిగిన ప్రతిసారీ భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతూనే ఉన్నాయి. హైదరాబాద్లో గాంధీ ఆస్పత్రిలో అగ్ని ప్రమాదం, ఇతర ఆస్పత్రుల్లో షార్ట్సర్క్యూట్ ఘటనలు గతంలోనూ నమోదయ్యాయి. 2025లో గుల్జార్‌జ్ అగ్ని ప్రమాదంలో 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారు. ప్రతి ఘటన తర్వాత విచారణలు, తనిఖీలు, భద్రతా చర్యల ప్రకటనలు రావడం జరుగుతోంది. కానీ ఒక ఘటన నుంచి మరో ఘటన వరకు వ్యవస్థలో శాశ్వత మార్పు ఎంత వచ్చింది? అన్నది మాత్రం ప్రశ్నగానే మిగులుతోంది. ఒకసారి ప్రమాదం జరిగితే విచారణ.. తర్వాత ఎక్స్ గ్రేషియా.. కొంతకాలానికి మళ్లీ మామూలు పరిస్థితి.. ఇదే పద్ధతి కొనసాగితే ప్రమాదాలు అగవు, గీత ఘటనల నుంచి పాఠాలు నేర్చుకుని, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో విద్యుత్, ఫైర్ సేఫ్టీ, అత్యవసర మార్గాలు, పరికరాల నిర్వహణ, సిబ్బంది కొరత తదితర అంశాలపై సమగ్ర తనిఖీలు నిర్వహించాలి. 'లోపాలున్న చోట తక్షణమే సరిదిద్దాలి.

గర్భస్థ శిశువుకూ హక్కులున్నాయి.

బాలల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రత్యేక చట్టాలు, కమిషన్లు ఉన్నాయి. పిల్లల ప్రాణం, ఆరోగ్యం, రక్షణ వంటి అంశాలను నిర్లక్ష్యం చేయడానికి ఎవరికీ హక్కు లేదు. ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పసికందులకు సురక్షితమైన వాతావరణం కల్పించనం ప్రభుత్వ బాధ్యత. 2017లో ఉత్తరప్రదేశ్లోని గోరఖ్ పూర్ బీఆర్ ఆస్పత్రిలో ఆక్సిజన్ అందక చిన్నారులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తర్వాత విచారణలు, పరి హారం, బాధ్యతపై చర్యలు చేపట్టారు. అలాంటి ఘటనల నుంచి వ్యవస్థ పాఠాలు నేర్చుకోవాల్సి ఉంది. ప్రమాదం జరిగిన తర్వాత బాధిత కుటుంబాలకు డబ్బుఇవ్వడం కంటే.. ప్రమాదం జరగకుండా చూడడమే ప్రభుత్వానికి ఉన్న అసబు బాధ్యత, ఆదిలాబాద్ రిమ్స్ ఘటన ప్రకృతి వైపరీత్యం కాదు. ప్రాథమిక సమాచారం ప్రకారం విద్యుత్ షార్ట్సర్క్యూట్, ఏసీ వైఫల్యం కారణంగా ప్రమాదం జరిగినట్టు తెలుస్తున్నప్పటికీ, అసలు కారణాలు సమగ్ర దర్యాప్తులో తేలాలి. అవసరమైతే న్యాయ విచారణకు ఆదేశించాలి. బాధ్యులు ఎంతటి స్థాయిలో ఉన్నా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

ఎక్స్రేషియాతో బాధ్యత ముగియదు

రిమ్స్ సిబ్బంది, మౌలిక వసతులు, నిధుల కొరత వంటి సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించాలి. శిశువులు వార్డును వంద రోజుల్లో ఏర్పాటు చేస్తామని ప్రకటించడం ఒక్కటే సరిపోదు. అప్పటివరకు చిన్నారులకు ఎలా ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి. ప్రస్తుతం చికిత్స పొందుతున్న శిశు వుల వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక పర్యవేక్షణ పెట్టాలి. మృతుల కుటుంబాలకు అవసరమైన ఆర్థిక, మానసిక భరోసా కల్పించాలి. అంతకంటే ముఖ్యంగా.. ఈ ఘటనను మరో సాధారణ ప్రమాదంగా మిగలనివ్వకూడదు. ఎక్స్ గ్రేషియా ప్రకటించడం తక్షణ బాధ్యత మాత్రమే, అసలు చాధ్యత లోపాలను గుర్తించి సరిదిద్దడం, తప్పిదాలకు జవాబుదారులను తేల్చడం, మళ్లీ ఇలాంటి ఘటన జరగకుండా వ్యవస్థను పటిష్టం చేయడం. ఈ ఘటనపై జరిగే విచారణ ఒక నివేదికతో ముగిసిపోకుండా, దాని ఆధారంగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో భద్రతా ప్రమాణాలను సమీక్షించే చర్యలకు దారితీయాలి. రిమ్స్ ఘటన నుంచి పాలకులు నేర్చుకోవాల్సిన

## రసాయన శాస్త్రంలో శ్రీనివాస్ నక్కాకు పీహెచ్.డీ.

-ఔషధాలలో మలినాల గుర్తింపుపై పరిశోధనకు గుర్తింపు



**పఠాన్ చేరు, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి శ్రీనివాస్ నక్కా పీహెచ్.డీ పట్టాకు అర్హత సాధించారు. 'డిజైన్ ద్వారా విశ్లేషణాత్మక నాణ్యత (ఏక్యూబిడి), గ్రీన్ కెమిస్ట్రీ సూత్రాలను ఉపయోగించి ఔషధాలలో నైట్రోసమైన్ ఔషధ పదార్థ-సంబంధిత మలినాల (ఎన్ డిఎస్ఆర్ఐఎస్) కోసం ఎల్ఎస్-ఎంఎస్ పద్ధతి అభివృద్ధికి వ్యూహాత్మక విధానాలు' అనే అంశంపై ఆయన పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ విషయాన్ని ఆయన పరిశోధన మార్గదర్శకులు ప్రొఫెసర్ ఎం.ఎస్. సురేంద్ర బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔషధాల తయారీ, నిల్వ సమయంలో ఏర్పడే ఎన్ డిఎస్ఆర్ఐఎస్ మలినాల వల్ల తలెత్తే భద్రతా సమస్యలపై ఈ పరిశోధన దృష్టి సారించిందని ఆయన తెలిపారు. సిప్రోఫ్లోక్సాసిన్, మోక్సిఫ్లోక్సాసిన్, ఏక్లోఫెనాక్, మెఫెనామిక్ యాసిడ్, టామ్సులోసిన్ వంటి ఔషధాల్లోని మలినాలను గుర్తించేందుకు అత్యంత సున్నితమైన యు పి ఎల్ సి ఎమ్మెస్, ఎమ్మెస్ విశ్లేషణా పద్ధతిని అభివృద్ధి చేసినట్లు పేర్కొన్నారు. డాక్టర్ శ్రీనివాస్ నక్కాను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డి.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

### హఫీజ్‌పేట్, మదీనాగూడలో పండిట్ దీన్‌దయాళ్ జయంతి వేడుకలు

**-ఏక్ పేడ్ మాకే నామ్ పేరుతో మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు**

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** జనసంఘ్ నాయకులు, బీజేపీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ 111వ జయంతి వేడుకలను బీజేపీ హఫీజ్‌పేట్, మదీనాగూడ డివిజన్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మైత్రినగర్ కమాన్ వద్ద మదీనాగూడ డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్, హఫీజ్‌పేట్ డివిజన్ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మైత్రినగర్ పార్క్ లో 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ కుమార్ సేనాపతి, రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. అంత్యోదయ, ఏకాత్మ మానవవాద సిద్ధాంతకర్త దీన్‌దయాళ్ ఆశయాలను కొనియాడారు. సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే ఆయన ఆలోచనల స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు కలివేముల మనోహర్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, జిల్లా నాయకులు శ్రీధర్ రావు, రవి గౌడ్, ఆళ్ల వరప్రసాద్, సురేష్ కురుమ, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్ పాత్రో, మోహన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం

**ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి:**

**ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపు**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** ఆదిలాబాద్ పట్టణంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి, ఎదులాపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నిమజ్జన సార్వజనిక శోభాయాత్ర శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్, వినాయక్ చౌక్ నుంచి భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది.పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, వార్డు కౌన్సిలర్ ఆకుల రేవతి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, భక్తిభావం, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప సాంస్కృతిక సంప్రదాయమన్నారు. జిల్లాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలను నిమజ్జన కార్యక్రమంతో అదే భక్తిభావంతో పూర్తి చేసుకోవాలని కోరారు. శోభాయాత్రలో సంప్రదాయ వాయిద్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు జిల్లా యంత్రాంగం, పోలీసులకు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు సూచించిన రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ ద్వారా గత ఏడాది కంటే అధికంగా రూ.37 లక్షలు, సీసీ కెమెరాల నిర్వహణకు రూ.25 లక్షలు, రోడ్డు మరమ్మతులకు రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలను డీజేలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శోభాయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్, ఇందూర్ విభాగ్ సహ విభాగ్ ప్రచారక్ మీసరి ప్రకాష్ ప్రధాన వక్తగా హాజరై దిశానిర్దేశం చేశారు.అనంతరం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు లచ్చన్న, ప్రవీణ్, పట్టణ ప్రముఖులు, భక్తులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# భక్తిశ్రద్ధలతో నిర్మల్‌లో గణేష్ శోభాయాత్ర..

**బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



నిర్మల్: గణేష్ నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్మల్ పట్టణంలో నిర్వహించిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శోభాయాత్రను ప్రారంభించారు. శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అందరూ సహకరించాలని ఎమ్మెల్యే గారు సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా నా గారు, పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్లు, బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ మాదారం.. అభివృద్ధి పథం లో ! సర్పంచ్ ఉమానరేష్

**స్వచ్ఛతకు పెద్దపీట వేస్తూ.. గ్రామ అభివృద్ధి, ప్రజా సేవలకు సర్పంచ్ ప్రాధాన్యం**




**మాదారం (సింగరేణి), సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ న్యూస్) :** మాదారం గ్రామపంచాయతీని పరిశుభ్రంగా, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సర్పంచ్ అజ్మీరా ఉమా నరేష్ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదలతో పాటు పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణ, ప్రజా సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రజల సహకారంతో ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించిన అనంతరం నిమజ్జన ప్రదేశంలో మిగిలిన పూజా సామగ్రి, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించి పరిసరాలను శుభ్రపరిచారు. స్వచ్ఛతా హీ సేవా--2026లో భాగంగా గ్రామపంచాయతీ పరిధిలోని చెరువు పరిసరాలను శుభ్రం చేసి నీటి వనరుల పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి: గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ ఉమా నరేష్ తెలిపారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని, పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కోరారు. స్వచ్ఛత, పారిశుధ్యం, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గుర్తించి దశలవారీగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో మాదారాన్ని మరింత పరిశుభ్రంగా, అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయ్, ఇందిరమ్మ డైరెక్టర్ నరేష్ కుమార్, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

**మహిళ లబ్ధిదారుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**మున్సిపాలిటీ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్**





**లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 మహబూబాబాద్ :** మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో మున్సిపాలిటీ చైర్మన్ స్వస్థలమైనటువంటి 4వ వార్డు గాంధీపురంలో నూతన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొని నూతన పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో మహిళలకు పెద్దపీట వేసిందన్నారు అదే విధంగా వడ్డీ లేని రుణాలు డ్వాక్రా మహిళలకు అదే విధంగా ఉచిత బస్సు, 500 ఫ్రీ గ్యాస్, ఉచిత కుట్టుమిషన్లు, మహిళా సబ్సిడీలు, మహిళలను ఆర్టీసీలో భాగస్వాములను చేసి అదే విధంగా క్యాంటీన్లను నిర్వహించి కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయాలన్న రేవంత్ రెడ్డి గారి ఆశయాన్ని ప్రతి మహిళలు గుర్తు పెట్టుకోవాలని వారి వెన్నంటే నడవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు అందించడం ద్వారా వారికి ఆర్థిక భరోసా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రజా మహిళ సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. నూతనంగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ఎమ్మెల్యే మురళి నాయక్ , చైర్మన్ జ్యోతి రమేష్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు . కార్యక్రమంలో అధికారులు వార్డు ఆఫీసర్ శశి కుమార్, రామస్వామి,కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## వందేమాతరం గేయం దేశ ప్రజలకు స్ఫూర్తి

**ప్రతిఒక్కరు ఆలపించాలిఎంపి డి కే అరుణ**



**నారాయణపేట సెప్టెంబర్ 25:** భంకిం చంద్ర చటర్జీ అందించిన వందేమాతరం గేయం దేశ ప్రజలందరికి స్ఫూర్తి అని పాలమూరు పార్లమెంట్ ఎంపి డి కే అరుణ అన్నారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సెంట్రల్ చౌక్ వద్ద వందేమాతరం సామూహిక గీతాలాపన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీ డీకే అరుణ.పాల్గొన్నారు.ప్రజలతో కలసి సామూహిక వందే మాతరం గీతాలాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపి అరుణ మాట్లాడుతు వందేమాతరం నినాదం బ్రిటిష్ దొరలను వనికించిందన్నరు.ఈ గేయం దేశ సామాజిక,సాంస్కృతిక తకు మారుపేరుగా నిలిచిందన్నారు.దేశ హితం,సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడేందుకు పూర్తి గేయాన్ని ఆలపించి భావి తరాలకు ఆదర్శంగా నిలవాలి కోరారు.దేశ వ్యాప్తంగా వందేమాతరం సామూహిక గీతాలాపన నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.వందే మాతరం రచించి 150 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణం లో కోటి మందికి పైగా వందేమాతరం సామూహిక గీతాలాపనలో పాల్గొనడం చరిత్రాత్మక ఘట్టం అన్నారు. ఏక కాలంలో వందేమాతరం సామూహిక గీతాలాపన చేయడం గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్ లో నిలిచిపోతుందన్నారు.వందేమాతరం గీతాలాపన లో పాల్గొని అందరికి ధన్యవాదాలు తెలిపారు.వందే మాతరం గీతం భార త స్వాతంత్ర్య పోరాట ఉద్యమంలో కోట్లాది మంది లో దేశభక్తిని రగిల్చింద ల్నారు.నేటి తరానికి వందే మాతరం స్ఫూర్తి అందజే యాల్సిన బాధ్యత అందరి పై ఉందన్నారు.ఈ సామూ హిక గీతాలాపన అందరిలో దేశభక్తి, ఐక్యత భావాన్ని నింపుతుందని ఆశిస్తున్నాననీ అన్నారు.వందే మాతరం గీతం పాడ ని, ఒక వర్గానికి వంతపాడే కరుడుగట్టిన మనసులు కరగాలని కోరుకుంటు న్నానన్నారు.

# గణేష్ నిమజ్జన ప్రాంతాల్లో సైబరాబాద్ సీపీ పర్యవేక్షణ

**-నిమజ్జనం ముగిసే వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం**





**సైబరాబాద్, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా సైబరాబాద్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను సీపీ డాక్టర్ ఎం.రమేష్ గురువారం స్వయంగా పరిశీలించారు. నార్సింగి నెట్లంపూర్, కోకాపేట, అమీన్‌పూర్ రాయసముద్రం, సాకి చెరువు, పటాన్‌చెరు, చందానగర్ గంగారం చెరువులతో పాటు నార్సింగి, పటాన్‌చెరు పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను సీపీ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిమజ్జన మార్గాలలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన చోట మళ్లింపులు చేపట్టాలని ఆదేశించారు. విద్యుత్, రెవెన్యూ, వైద్య, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జనాలను ఆసరాగా చేసుకుని చోరీలకు పాల్పడే ముఠాలు, ఆకతాయిలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిశితంగా గమనించాలని సీపీ స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ నిమజ్జనం పూర్తయ్యే వరకు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశించారు.

# దార్శనికుడు డీన్ దయాళ్

**ఎంపి అరుణ**



**నా రా య ‌ ణ ‌ పే ట సెప్టెంబర్ 25 :** జనసంఘ్ వ్యవస్థాపకులు డీన్ దయాళ్ ఉపాధ్యాయ దేశానికె దార్శనికుడు అని పాలమూరు ఎంపీ డి కే అరుణ అన్నారు.శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో దిన్ దయాళ్ జయంతి నీ ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపి అరుణ మాట్లాడుతు ఒక దేశంలో ఇద్దరు ప్రధానులు,రెండు రాజ్యాంగాలు చెల్లదని ఆత్మబలిదానం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు.ఆయన ఆశయాలను నేడు ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో కొనసాహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రతంగ్ పాండు రెడ్డి,పగుడాకుల శ్రీనివాస్,పవన్ కుమార్ రెడ్డి,సత్య యాదవ్,రఘువీర్ యాదవ్,నందు నామాజీ,రఘు రామయ్య గౌడ్, లక్ష్మి శ్యామ్ సుందర్ గౌడ్,మున్సిపల్ చైర్ పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్,వైస్ చైర్మన్ మంజుల జి ఆర్ రెడ్డి,సత్య రఘుపాల్,ఉమేష్,పోషాల్ వినోద్ ,సిద్ది వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భద్రతపై రాజీ లేదు! సర్పంచ్ వీసాం మోతి వీరస్వామి

**అక్రమ రవాణాపై సర్పంచ్ హెచ్చరిక..**

**అనుమానాస్పద కదలికలపై వెంటనే సమాచారం ఇవ్వాలని పిలుపు**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ న్యూస్) :** రేగులగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని చీమలవారిగూడెం గ్రామంలో పిల్లల అక్రమ రవాణాను అడ్డుకోవడం, బాలల భద్రతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. పిల్లల రక్షణ విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్థులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీసం మోతి వీరస్వామి మాట్లాడుతూ పిల్లల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదన్నారు. పిల్లలను ప్రలోభాలకు గురిచేసి తీసుకెళ్లే ప్రయత్నాలు, అపరిచిత వ్యక్తుల అనుమానాస్పద కదలికలను తల్లిదండ్రులు, గ్రామస్థులు వెంటనే గుర్తించాలని సూచించారు. పిల్లల అక్రమ రవాణాకు పాల్పడే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని హెచ్చరించారు. పిల్లలతో అపరిచిత వ్యక్తులు సన్నిహితంగా మెలగడం, వారి వివరాలు సేకరించడం లేదా ఎక్కడికైనా తీసుకెళ్లేందుకు ప్రయత్నించడం వంటి విషయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. బాలల రక్షణకు తల్లిదండ్రులతో పాటు గ్రామంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇసం రవికుమార్, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు దర్శన్ ఎంపిక




**నా రా య ‌ ణ ‌ పే ట సెప్టెంబర్ 25 :** తెలంగాణ 12వ రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ మీట్ లొ భాగంగా ఈనెల 17వ తారీకు జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించడం జరిగింది . ఆ పోటీలలో మాగనూరు ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థి దర్శన్ లాంగ్ జంప్ రన్నింగ్ షట్పుట్ మూడు విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కలవరించి జిల్లాలో మొదటి స్థానం సంపాదించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. 26వ తారీకు హనుమకొండ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో దర్శన్ జిల్లా తరపున పాల్గొనడం జరుగుతుందనీ పిడి రాకేష్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు ఎంపికైన విద్యార్థి ని ప్రధానోపాధ్యాయులు బాబు రెడ్డి ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు అభినందించారు.

## మైనర్ బాలికను కాపాడిన శశికుమార్ కు సైబరాబాద్ సీపీ సన్మానం

**-నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించిన యువకుడికి అభినందనలు**



**సైబరాబాద్, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** రెండేళ్ల మైనర్ బాలికను ప్రమాదం నుంచి ధైర్యంగా రక్షించిన శశికుమార్ ను సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఆగస్టు 16న బాలికపై అత్యాచారానికి యత్నిస్తున్న వ్యక్తిని గమనించిన శశికుమార్, మార్గంలో వెళ్తుండగా బాలిక అరుపులు విని వెంటనే స్పందించారు. చిన్నారిని సురక్షితంగా కాపాడటమే కాకుండా నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఈ సందర్భంగా సీపీ గంగారం చెరువు వద్దకు శశికుమార్ ను పిలిపించి శాలువాతో సత్కరించారు. సమయస్ఫూర్తితో స్పందించి చిన్నారిని కాపాడడం అభినందనీయమని, సమాజంలో ప్రతి ఒక్కరూ ఇలాగే బాధ్యతగా స్పందించాలని, శశికుమార్ ధైర్యం, మానవత్వం అందరికీ స్ఫూర్తిదాయకమని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్, సిఐ శ్రీధర్ కుమార్, ఎస్ఐ, తదితరులు పాల్గొన్నారు.

# రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి పనులపై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** రిమ్స్ లో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. రిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు, నూతన ప్రతిపాదనలు, మౌలిక వసతుల కల్పనపై ఆయన శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రిలో చేపట్టాల్సిన అత్యవసర రిపేర్లు, తలుపులు, కిటికీలు, టాయిలెట్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు, జనరేటర్లు, లిఫ్ట్, రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులన్నీ ఎలాంటి జాప్యం లేకుండా అత్యవసర ప్రాతిపదికన వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన రూ.11.10 కోట్ల అత్యవసర నిధులతో విద్యుద్దీకరణ, రోడ్లు, భవన సముదాయాలు, మౌలిక వసతులు, శానిటేషన్ పనులకు సంబంధించిన మరమ్మతు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, చేపట్టిన ప్రతి పనిలోనూ ఖచ్చితంగా వారంటీ, ఏఎంసీ ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్బ్లాక్ పనులను కేవలం 15 రోజుల్లో పూర్తి చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, టెండర్ల విషయంలో జాప్యం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. అవుట్‌పేషెంట్, ప్రెగ్నెంట్ బ్లాక్ మధ్య రోగుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పనుల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పక్షపాత ధోరణులు ఉండకూడదని, ప్రతి పనిలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఈఈ శివరామ్, తదితర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు

## - జిల్లాస్థాయి పోటీలలో విద్యార్థుల ఉత్సాహం




**ఖమ్మం, సెప్టెంబర్,25: లోకల్ గైడ్ బ్యూరో:** ఖమ్మం: తెలంగాణ టూరిజం డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ‌= ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లాస్థాయి వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు ఘనంగా నిర్వహించారు. జిల్లా టూరిజం ఆఫీసర్ శ్రీ సుమన్ చక్రవర్తి గారి ఆధ్వర్యంలో, డి ఏ ఈ ఓరవి బాబు ముఖ్య అతిథిగా, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గోవింద రావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథుల ప్రసంగాలు: జిల్లా టూరిజం ఆఫీసర్ లిసుమన్ చక్రవర్తి మాట్లాడుతూ, స్మారక కట్టడాలు, చారిత్రాత్మక కట్టడాలు భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబాలని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. డి ఐ ఈ ఓ వాడురవి బాబు మాట్లాడుతూ, ఖమ్మం ఖిల్లా, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం ఎంతో గొప్ప చరిత్ర కలిగి ఉన్నాయని, పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయడం వల్ల స్థానికంగా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ప్రిన్సిపాల్ గోవింద రావు మాట్లాడుతూ, రామప్ప వంటి దేవాలయాలు మన శిల్పకళకు నిదర్శనమని, యునెస్కో గుర్తింపు పొందడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. పాల్గొన్న కళాశాలలు:ఈ పోటీలలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నుండి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎస్ ఆర్ జి జె సి శాంతినగర్, నయాబజార్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఖమ్మం, సిజిఎస్సిముదిగొండ, కూసుమంచి, టి జి ఎస్సోషల్ వెల్ఫేర్ కూసుమంచి, ఖమ్మం, అంబేద్కర్ కాలేజ్ ఆఫ్ ఫర్ గర్ల్స్, సర్వజ్ఞ జూనియర్ కళాశాల, రెజోనెన్స్ జూనియర్ కళాశాల ఖమ్మం తదితర కళాశాలల విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు.ఎస్ ఆర్కళాశాల సిబ్బంది కృషితో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.బహుమతి ప్రధానోత్సవం:విజేతలకు ఈ నెల 27వ తేదీ ఆదివారం సాయంత్రం లకారం చెరువు ట్యాంక్ బండ్ వద్ద జిల్లా కలెక్టర్ గారి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

## ఈపీఎఫ్ఓ నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి ...

# ప్రాంతీయ పీ.ఎఫ్ కమీషనర్ శ్రీనివాస్

**ఖమ్మం, సెప్టెంబర్ 25: లోకల్ గైడ్ బ్యూరో: :** ఖమ్మం జిల్లాలోని సంస్థల యజమానులు, ఉద్యోగులు, పెన్షనర్లు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్, జిల్లా కార్యాలయం, ఖమ్మం వారు సెప్టెంబర్ 28న (సోమవారం) ఉదయం 9:30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు “నిధి ఆప్కే నికట్ కార్యక్రమాన్ని ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద నిర్వహించనున్నట్టు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ వై.డి. శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగులు, యజమానులు, పెన్షనర్లకు వివిధ సేవలు, అవగాహన కార్యక్రమాలు అందించ బడతాయి అని అన్నారు. ఉద్యోగుల కోసం ఆన్‌లైన్ సేవలపై అవగాహన కల్పించడం, కొత్తగా కవరైన సంస్థల యజమానులకు పరిచయం, ఆన్ లైన్ సేవల వివరాలు, పెన్షనర్ లకు జీవన్ ప్రమాణ, ఇతర సమస్యల పరిష్కారం, ప్రధాన మంత్రి వికసిత్ భారత్ రోజ్ గార్ యోజనపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రాంతీయ పీ.ఎఫ్. కమీషనర్ శ్రీనివాస్ ఆ ప్రకటనలో తెలిపారు.

## జర్మన్ భాష శిక్షణ కోసం పేర్లు నమోదు చేసుకోవాలి...

**జిల్లా ఉపాధి అధికారిణి మాధవి-**

**ఖమ్మం, సెప్టెంబర్ -25: లోకల్ గైడ్ బ్యూరో :** నర్సింగ్, ఫిజియోథెరపిస్ట్ కోర్సులు పూర్తి చేసిన ఖమ్మం జిల్లాకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా జర్మన్ భాష శిక్షణ జిల్లా ఉపాధి కార్యాలయంలో టామ్ కామ్ ఆధ్వర్యంలో అందించనున్నామని, ఆసక్తి గల వారు జిల్లా ఉపాధి అధికారి కార్యాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జర్మన్ భాషా శిక్షణ అనంతరం నిర్వహించిన పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు జర్మనీలో షరతులతో కూడిన ఉద్యోగ ఎంపిక ధృవీకరణ పత్రం అందించబడుతుందని, మరిన్ని వివరాలకు కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి అధికారిణి కార్యాలయంలో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారిణి మాధవి ఆ ప్రకటనలో తెలిపారు..

## చదువుతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**రాష్ట్ర ఎస్ సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** అంబేద్కర్ చెప్పినట్లు విద్యతో ప్రపంచాన్ని జయించవచ్చని, విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర ఎస్.సి, ఎస్.టి కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.విద్యార్థులు ఐఏఎస్, ఇంజనీర్, డాక్టర్, లాయర్ తదితర రంగాల్లో రాణించి భావి భారత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.శుక్రవారం ఆయన దేవరకొండ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి మండలం, డింజలాల్ తండా బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు.పాఠశాలలో వంట గది, స్టోర్ రూమ్, పరిసరాలను ఆయన తనిఖీ చేశారు.విద్యార్థులకు అందిస్తున్న భోజనం, కూరగాయలు, వంటనూనె, పండ్లు, గుడ్లను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.తర్వాత పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు వాష్‌రూమ్‌లు, కాంపౌండ్ వాల్, బోరు అవసరముందని తెలిపారు.సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కలెక్టర్‌తో మాట్లాడతానని హామీ ఇచ్చారు. అక్టోబర్ 2న గ్రామసభలో తీర్మానం చేసి వీ బిజీ రాంజీ నిధుల కింద పనులకు శంకుస్థాపన చేయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బోరు కూడా వేయిస్తామని చెప్పారు.విద్యార్థులు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సూచించినట్లు తరగతి గదిలోనే తమ భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని, క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు.కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు.ప్రభుత్వం సన్నబియ్యంతో నాణ్యమైన భోజనం అందిస్తున్నందున విద్యార్థులు ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. కమిషన్ సభ్యులు రేణిగుంట ప్రవీణ్, లక్ష్మీ నారాయణ, జిల్లా శంకర్, స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ తియాన్ మావి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఆర్ సి ఓ శ్రీనివాసరావు, ఏ సి ఎం ఓ వెంకటేశ్ నాయక్ ,ఏ టి డి వెంకటేశ్వర్, ఎంపీడీవో స్వర్ణలత, తహసిల్దార్ నరేందర్, ఎంపీ ఓ సుధీర్ కుమార్, సర్పంచ్ గోజి రతన్లాల్ , ఉపసర్పంచ్ శ్రీకాంత్, ప్రిన్సిపల్ శారద ,

ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక


## విద్యార్థినుల భవిష్యత్తే లక్ష్యం..

### వారి మధ్యే కాసేపు గడిపిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

**పాఠశాలలో ఆకస్మిక తనిఖీ.. విద్యార్థినులతో మమేకమై పాఠాలు విన్న ఎమ్మెల్యే**




**సత్తుపల్లి : లోకల్ గైడ్:** పెనుబల్లి మండలం -- ఉప్పల చిలక: పెనుబల్లి మండలం ఉప్పల చిలకలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాల, కళాశాలను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గారు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ గారితో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ గారు విద్యార్థినులతో ఆప్యాయంగా మమేకమై, వారితో కొంతసేపు గడిపారు. హాస్టల్ గదులు, తరగతి గదులు, హాస్టల్ ప్రాంగణాన్ని పరిశీలించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం మెనూ ప్రకారం అందుతున్నదా? ఆహారం నాణ్యత ఎలా ఉంది అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థినుల మధ్య కూర్చొని కొంతసేపు పాఠాలు విన్న ఎమ్మెల్యే.. ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థినులతో ప్రశ్నలు అడిగి, వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. డిజిటల్ తరగతులను విద్యార్థినులతో కలిసి వీక్షిస్తూ, వారి అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు వారితోనే తరగతి చెప్పించారు. స్వతహాగా వైద్యురాలైన ఎమ్మెల్యే రాగమయి దయానంద్, విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని విద్యార్థినులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. విద్యార్థినుల ఆరోగ్యంపై ూచీవీలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.హాస్టల్ ప్రాంగణంలో చెత్త పేరుకుపోకుండా, నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినులు ఫుడ్ మరియు కాస్మొటిక్ చార్జీలను పెంచిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు.విద్యార్థినులు బాగా చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థిని ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని, జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు, మండల కాంగ్రెస్ నాయకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, సీజనల్ వ్యాధుల నివారణకు డ్రైడే పకడ్బందీగా నిర్వహించాలి.

**ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను నాణ్యతతో, నిర్ణీత ప్రమాణాల మేరకు చేపట్టాలి.**

**కలెక్టర్ ను సన్మానించిన జర్నలిస్ట్ లక్ష్మణ్, కాలనీ వాసులు.**



**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 24:(లోకల్ గైడ్ న్యూస్) :** వనపర్తి పట్టణంలోని రాంనగర్ కాలనీలో శుక్రవారం డ్రైడే కార్యక్రమం అమలును క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కాలనీల్లో పరిసరాల పరిశుభ్రత, నీటి నిల్వలు, దోమల వ్యాప్తికి అనుకూలంగా ఉన్న ప్రాంతాలను పరిశీలించి, డెంగ్యూ నివారణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల పట్టణంలో డెంగ్యూ కేసులు నమోదవుతున్న నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇళ్ల పరిసరాల్లో, ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రజలు తమ ఇళ్లలోని పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ పాత్రలు, ఇతర వస్తువుల్లో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలని తెలిపారు. డెంగ్యూ కేసులు నమోదైన ప్రాంతంలో ప్రతి ఒక్కరికి పరీక్షలు చేయాలని ఆదేశించారు. ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రైడే కార్యక్రమాన్ని కేవలం నామమాత్రంగా కాకుండా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆరోగ్య, మున్సిపల్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, దోమల నివారణ చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వహించకుండా, ప్రజల భాగస్వామ్యంతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## లడ్డూ కోసం పోటాపోటీ.. రూ.17,016కు లడ్డూ సొంతం



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** నల్లగొండ పట్టణంలోని మారుతినగర్‌లో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూ వేలం భక్తుల్లో ఉత్సాహం నింపింది. వేలం పాటలో పలువురు పోటీపడగా చివరకు రూ.17,016కు లడ్డూను మాల మహానాడు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు, బీఆర్ఎస్ నిడమానూరు మండల నాయకుడు లకుమాల మధుబాబు--నాగమ్మ దంపతులు దక్కించుకున్నారు. వినాయకుడి ఆశీస్సులు తమ కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ లడ్డూను వేలంలో సొంతం చేసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు దంపతులను అభినందించారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ లో భూములు కోల్పోయే రైతులకు తగిన న్యాయం చేయాలి

**అధిక ధర వచ్చేలా చూడాలి**

**ప్రెస్ మీట్ లో ప్రభుత్వాన్ని కోరిన ఆత్మకమిటీ చైర్మన్ సంతోష్ రావు**



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** ఆదిలాబాద్ : ఇండస్ట్రియల్ కారిడార్ లో భూమలు కోల్పోతున్న రైతులను తగిన విధంగా న్యాయం చేయాలని ఆదిలాబాద్ ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు కోరారు. శుక్రవారం భోరజ్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదిలాబాద్ పట్టణంలోని కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. భూనిర్వాసితులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. ఇదే విషయమై ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కు విజ్ఞప్తి చేయడమే కాకుండా జిల్లా కలెక్టర్ కు లేఖ ద్వారా విజ్ఞప్తి చేసారన్నారు. రైతుల భూములకు అధిక మొత్తంలో ధర లభించేలా చూడాలని కోరారు. అలాగే భూనిర్వాసిత కుటుంబాలలోని అర్హులకు ఇండిస్ట్రియల్ కారిడార్ లో తగిన ఉద్యోగాలివ్వాలని కోరారు . ఈ కార్యక్రమంలో భోరజ్ మండల నాయకులు బత్తుల శ్రీనివాస్ , శాంతన్ రావు, సర్పంచ్ వామన్ , ప్రభాకర్ , అశోక్,నిఖిలేష్, నారాయణ రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు శక్తివంతమైంది. చదువుకున్న పాఠశాలకు చేయూత.

**రామగిరి ప్రభుత్వ బాలుర పాఠశాల అభివృద్ధికి వైఆర్‌పీ ఫౌండేషన్ అధినేత ఏలిశాల రవిప్రసాద్ చేయూత.**

**మరుగుదొడ్ల నిర్మాణానికి హామీ.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** తాను చదువుకున్న రామగిరి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిని పూర్వ విద్యార్థిగా తన బాధ్యతగా భావిస్తున్నానని రవిప్రసాద్ తెలిపారు. పాఠశాల అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే తన సొంత నిధులతో రూ.1,50,000/- విరాళం అందించి పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు సహకరించారు.అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వైఆర్‌పీ ఫౌండేషన్ ద్వారా మరుగుదొడ్ల నిర్మాణం చేపడతామని రవిప్రసాద్ ప్రకటించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు.చదువు శక్తివంతమైనదని, విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వైఆర్‌పీ ఫౌండేషన్ చైర్మన్ ఏలిశాల రవిప్రసాద్ అన్నారు. తాను చదువుకున్న నల్గొండ పట్టణంలోని రామగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను పూర్వ విద్యార్థిగా ఆయన సందర్శించారు. పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో ముచ్చటించి, వారికి మరియు పాఠశాలకు అవసరమైన సదుపాయాల గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రవిప్రసాద్ మాట్లాడుతూ, "చదువుకున్న బడిని, చదువు చెప్పిన గురువులను ఎప్పటికీ మరవకూడదు.తల్లిదండ్రులు మనకు జన్మనిస్తే, పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు మన జీవితానికి దిశానిర్దేశం చేస్తాయి" అన్నారు.విద్యార్థులతో మాట్లాడుతున్న సమయంలో తన బాల్యాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి గురైన ఆయన, పుస్తకాలలోని పాఠాలతో పాటు జీవితంలో ఎలా స్థిరపడాలో కూడా తన ఉపాధ్యాయుల నుంచే నేర్చుకున్నానని తెలిపారు. ఆ ప్రోత్సాహమే తన జీవితంలో ముందుకు సాగేందుకు ఎంతో దోహదపడిందన్నారు.పాఠశాల కేవలం చదువు నేర్చుకునే ప్రదేశం మాత్రమే కాదని, భిన్నత్వంలో ఏకత్వం, సమానత్వం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత వంటి విలువలను నేర్పే వేదిక అని రవిప్రసాద్ అన్నారు.వ్యాపార రంగంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ పాఠశాలలు, విద్యార్థుల చదువులు, వారి భవిష్యత్తు గురించి ఆలోచిస్తూనే ఉంటానని తెలిపారు. పేద విద్యార్థులు 1వ తరగతి నుంచి ఎంబీబీఎస్ వరకు చదువుకునేందుకు తమ వైఆర్‌పీ ఫౌండేషన్ ద్వారా ఫీజు సహాయం అందిస్తున్నామని చెప్పారు.భవిష్యత్తులో కూడా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, పేద విద్యార్థుల చదువులకు తన వంతు సహాయం కొనసాగిస్తానని ఆయన అన్నారు.

"నిజమైన శ్రీమంతుడు రవిప్రసాద్"

ఈ సందర్భంగా 48 వ డివిజన్ కార్పొరేటర్ యామా కవిత దయాకర్ మాట్లాడుతూ, డబ్బున్న వారు ఎంతో మంది ఉన్నప్పటికీ, తమ సంపాదనలో కొంత భాగాన్ని సమాజానికి ఉపయోగపడే విధంగా ఖర్చు చేసే గుణం కలిగి ఉండటం గొప్ప విషయమన్నారు. పేద విద్యార్థుల ఉన్నత విద్యకు సహాయం చేస్తున్న రవిప్రసాద్ సేవా దృక్పథాన్ని అభినందించారు.అలాగే పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆమె పేర్కొన్నారు.41వ డివిజన్ కార్పొరేటర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు భాగస్వాములు కావడం అభినందనీయమని, రవిప్రసాద్ సేవా దృక్పథం ఇతరులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు యామా కవిత దయాకర్, కేసాని వేణుగోపాల్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, అడ్వకేట్ జిల్లేపల్లి రాఘవ, గుత్తా రవీందర్, గార్లపాటి పురుషోత్తం, వైఆర్‌పీ ఫౌండేషన్ టీం సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.పాఠశాల అభివృద్ధికి అందించిన సహకారానికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పాఠశాల సిబ్బంది ఏలిశాల రవిప్రసాద్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# నీటిని వృథా చేయకుండా సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**పాలేరు వరద నీటిని గ్రామాల చెరువులకు మళ్లిస్తున్నాం**

**అల్పపీడనం నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంతో**

**లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక నిఘా**

**జిల్లాలోని చెరువుల్లో 25 నుంచి 30 శాతం నీటి నిల్వలు**

**అదనపు నీటితో మరింత నీటిని నింపేలా చర్యలు**

**పాలేరు రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి ప్రవాహాన్ని, అలుగును క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్- 25: లోకల్ గైడ్ :** ఎగువ ప్రాంతాల నుంచి పాలేరు జలాశయానికి వస్తున్న వరద నీటిని జిల్లాలోని చెరువులకు మళ్లిస్తూ, నీటిని వృథా కాకుండా సద్వినియోగం చేసుకునేలా చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గం లోని పలు మండలాలలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. కూసుమంచి మండలంలోని పాలేరు జలాశయాన్ని కలెక్టర్ సందర్శించి, రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి ప్రవాహం, అలుగు వద్ద నీటి పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులను, కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో అప్రమత్తం చేశామని తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని అధికారులు తమ తమ పరిధిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ, ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.ఇటీవల కురిసిన వర్షాలతో జిల్లాలోని పలు చెరువుల్లో 25 నుంచి 30 శాతం వరకు నీరు చేరిందని కలెక్టర్ తెలిపారు. పాలేరు జలాశయానికి చేరుతున్న అదనపు నీటిని కూడా ప్రణాళికాబద్ధంగా జిల్లాలోని చెరువులకు మళ్లిస్తున్నామని చెప్పారు. సాగర్ ఎడమ కాలువ, పాలేరు పాతకాలువ, భక్త రామదాసు ఎత్తిపోతల పథకం, మంచుకొండ ఎత్తిపోతల పథకంతో పాటు జిల్లాలోని ఇతర ఎత్తిపోతల పథకాలను అందుబాటులోకి తీసుకువచ్చి, అవసరమైన ప్రాంతాలకు నీటిని తరలించేలా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు.పాలేరు రిజర్వాయర్‌లో నీటి నిల్వలను నిర్దేశిత స్థాయిలకు అనుగుణంగా నిర్వహిస్తూ, అదనపు నీటిని చెరువులకు మళ్లించే కార్యాచరణను ఇప్పటికే రూపొందించామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రస్తుత నీటి ప్రవాహాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని చెరువుల నీటి నిల్వలను పెంచేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పాలేరు రిజర్వాయర్ ద్వారా చెరువులను నింపే అవకాశం ఉందని, నీటి లభ్యత, ప్రవాహం, స్థానిక పరిస్థితుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.జిల్లాలో తాగునీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో నీటి వనరులను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ, భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న నీటిని రాబోయే సద్వినియోగం చేసుకునేలా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.అల్పపీడనం నేపథ్యంలో జిల్లాలోని మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులు తమ పరిధిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి, నీరు నిలిచే ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు జేసీబీలు, ఇతర అవసరమైన యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అవసరమైన పునరావాస కేంద్రాలను గుర్తించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడితే తక్షణమే స్పందించేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు.జిల్లాలో ప్రస్తుతానికి వర్షాల ప్రభావం పెద్దగా ఇబ్బందులు కలిగించనప్పటికీ, వాతావరణ హెచ్చరికలు పూర్తిగా ముగిసే వరకు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వర్షాలు, వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.రెండురోజుల నుండి కురిసిన వర్షాల వలన పత్తి, మిర్చి, వరి తదితర పంటలు సాగు చేసిన రైతులకు కొంత ఉపశమనం కలిగించాయని కలెక్టర్ తెలిపారు. అయితే వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్‌లో వ్యవసాయ రంగంలో పంటల వైవిధ్యీకరణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.వాతావరణ మార్పుల నేపథ్యంలో రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లోనూ మారుతున్న వర్షపాత పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రైతులు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వర్షపాత పరిస్థితులు, నేల స్వభావం ఆధారంగా పంటల ఎంపికపై వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం పాలేరు జలాశయానికి వస్తున్న నీటి ప్రవాహం, రిజర్వాయర్‌లో నీటి మట్టం, కాలువల ద్వారా విడుదలవుతున్న నీటి స్థాయిలను పరిశీలించేందుకే క్షేత్రస్థాయిలో పర్యటించామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన నీటిని సాధ్యమైనంత సమర్థవంతంగా వినియోగించుకునేలా అవసరమైన నిర్ణయాలు తీసుకున్నామని, చెరువులకు నీటిని మళ్లించే ప్రక్రియను అధికారులు సమన్వయంతో కొనసాగిస్తున్నారని వివరించారు.పాలేరు జలాశయంలో నీటి పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సాగునీరు, తాగునీటి అవసరాలు, చెరువుల నింపుదల వంటి అంశాలను సమన్వయంతో నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం కామంచికల్, నేలకొండపల్లి మండలం కొంగర, కూసుమంచి మండలం ఈశ్వర మాధారం గ్రామంలలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే ఉద్దేశ్యం, చేపడుతున్న ప్రక్రియపై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు, అనుమానాలను అడిగి తెలుసుకుని, వాటిని నివృత్తి చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ పరాస్ కుమార్, నీటిపారుదల శాఖ ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వేయర్ ఏడీ రాజేందర్, డీఈఈ రమేశ్ రెడ్డి, కూసుమంచి తహసీల్దార్ సైదులు, నేలకొండపల్లి తహసీల్దార్ రాంప్రసాద్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ వినేంద్రర్ రెడ్డి, రెవెన్యూ అధికారులు, గ్రామ సర్పంచ్ లు, సిబ్బంది తదితరులు, పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త మృతి సంతాపం

### ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సంతాపం



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** కేశంపేట మండలం సంతాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త జహంగీర్ మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆయన స్వగ్రామానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులర్పించారు. జహంగీర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి దుఃఖంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. పార్టీ కార్యకర్త కుటుంబానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. నివాళులు అర్పించిన వారిలో సర్పంచ్ యాదయ్య, నాయకులు జమాల్ ఖాన్, సాజిద్, పర్వతాలు, దుర్గం యాదయ్య, గాండ్ల మహేష్, బాలరాజు, షబ్బీర్, కేశవులు, మొఖీద్, సాయిలు, భీమయ్య తదితరులు ఉన్నారు.

## ఎస్టీయూటీఎస్ 80 వసంతాల వేడుకల పోస్టర్లు ఆవిష్కరణ



**అదిలాబాద్ జిల్లా ఉట్నూర్ లోకల్ గైడ్, సెప్టెంబర్ 25 :** ఎస్టీయూటీఎస్ సంఘం 80 వసంతాల వేడుకలను ఈ నెల 27న హైదరాబాద్‌లో నిర్వహించనున్న నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యా ప్రమాణాలను మరింత పెంచాలని కోరారు. ఎస్టీయూటీఎస్ సంఘం ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల కోసం చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేసేలా సంఘం కృషి చేయాలని సూచించారు. ఎస్టీయూటీఎస్ సంఘం 80 వసంతాలు పూర్తి చేసుకోవడం సంతోషకరమని పేర్కొంటూ.. సంఘం అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బానోత్ జైవంతరావు, ఎస్టీయూటీఎస్ సంఘం ఆదిలాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జాదవ్ రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి చవాన్ శీతల్, నార్నూర్ మండల ప్రధాన కార్యదర్శి వామన్‌తో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ం

## ఏనుగు శ్రీనివాసరెడ్డి పార్థివ దేహానికి పూలమాలలు అర్పించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నల్గొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన ఏనుగు శ్రీనివాస్ రెడ్డి పార్థివదేహానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఏనుగు శ్రీనివాస్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

## హైదరాబాద్‌లో ప్రపంచ రియల్ ఎస్టేట్ ప్రముఖుల సమాగమం....




**లోకల్ గైడ్ మాదాపూర్ :** హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఇంటర్నేషనల్ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ (ఐఆర్ఈసీ) 2026 శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. భారతదేశంలో తొలిసారిగా జరుగుతున్న ఈ మూడు రోజుల సదస్సుకు 35కి పైగా దేశాల నుంచి 2,000 మందికి పైగా రియల్ ఎస్టేట్ రంగ ప్రముఖులు, పెట్టుబడిదారులు, డెవలపర్లు, విధాన నిర్ణేతలు, ప్రాప్‌టెక్ నిపుణులు హాజరవుతున్నారు.నార్ అధ్యక్షుడు కెవిన్ బ్రౌన్తో పాటు 75 మందికి పైగా అంతర్జాతీయ వక్తలు, 100కు పైగా ఎగ్జిబిటర్లు పాల్గొంటున్నారు. అంతర్జాతీయ పెట్టుబడులు, ఏఐ, ప్రాప్‌టెక్, డీప్‌టెక్, సుస్థిర అభివృద్ధి, భవిష్యత్ నగరాలు, బ్రాండెడ్ నివాసాలు వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి."ది డోర్ టు వాట్ హాపెన్స్ నెక్ట్" అనే ఇతివృత్తంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో స్ట్రాటజిక్ కాన్ఫరెన్స్, ఇన్నోవేషన్ షోకేస్, లగ్జరీ ప్రాపర్టీ ఎక్స్‌పో నిర్వహిస్తున్నారు. భారతీయ రియల్ ఎస్టేట్ రంగాన్ని అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానించేందుకు ఐఆర్ఈసీ వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న ద్విచక్ర వాహనం.. వ్యక్తి మృతి



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) సెప్టెంబర్ 25 :** గద్వాల మున్సిపాలిటి పరిధిలో నదీఅగ్రహారం రోడ్డులో శుక్రవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో గద్వాల పట్టణం చింతలపేటకు చెందిన మునగాల శీను(54) అక్కడికక్కడే మృతి చెందాడు. మరో వ్యక్తి ఈశ్వరన్నకు తీవ్రగాయలయ్యాయి. నదీ అగ్రహారం నుంచి గద్వాల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వీరి బైక్ అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టింది. ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలైన శీను(54) అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన ఈశ్వరన్నను గద్వాల జిల్లా ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న యువ నాయకులు ముత్యాల రవి గద్వాల జిల్లా ఆసుపత్రిలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న ఈశ్వరన్నకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.

## పిఎం శ్రీ బజార్ ఏరియా పాఠశాల విద్యార్థికి 1 లక్ష పారితోషికం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** 2025-26 సంవత్సరానికి10వ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన బెల్లంపల్లి పిఎం శ్రీ ప్రభుత్వ జిల్లా ప్రజా పరిషత్ బజార్ ఏరియా ఉన్నత పాఠశాల విద్యార్థికి1లక్ష పారితోషికం బహుమతి లభించింది. 10వ తరగతిలో ఆంగ్ల మాధ్యమంలో 600మార్కులకు గాను 564మార్కులు సాధించి పాయల సుశాంత్ నియోజకవర్గం టాపర్ గా నిలిచారు. దీంతో శుక్రవారం హైదరాబాదులో శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా 1లక్ష రూపాయల పారితోషికాన్ని విద్యార్థి పాయల సుశాంత్ కు అందజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతు శ్రీ రామ్ ఫైనాన్స్ నిర్వాహకులు రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన10వ తరగతి విద్యార్థులు పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఎంపిక చేయడం,వారికి నగదు పారితోషికాన్ని అందజేయడం అభినందనీయమని అన్నారు. విద్యలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడం గొప్ప విషయం అన్నారు. అదేవిదంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని గవర్నర్ విద్యార్థులకు సూచించారు. లక్ష రూపాయల పారితోషకం పొందిన విద్యార్థి పాయల సుశాంత్ బెల్లంపల్లి మండలం బుదా కుర్ద్ గ్రామానికి చెందిన వ్యవసాయ కుటుంబానికి చెందినవాడు కావడం,అలాంటి కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన ఆ విద్యార్థి రాష్ట్రస్థాయిలో నగదు బహుమతి గవర్నర్ చేతుల మీదుగా పొందడం బెల్లంపెల్లికే గర్వకారణం అని పలువురు అభినందిస్తున్నారు.

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం,





**ఖమ్మం: లోకల్ గైడ్ బ్యూరో: :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవంఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 3:00 గంటలకు ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు మరియు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణు మాధవ రావు హాజరై, జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న ఫార్మసిస్టులందరికీ ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఔషధాలను అందించడంలో, మందుల సరైన వినియోగంపై రోగులకు అవగాహన కల్పించడంలో మరియు మందుల భద్రతా ప్రమాణాలను పాటించడంలో ఫార్మసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మొత్తం ఆరోగ్య రక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో విలువైనవని పేర్కొంటూ, ప్రజారోగ్య పరిరక్షణలో వారు మరింత అంకితభావం, బాధ్యతాయుతమైన దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఈ వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రభుత్వ ఫార్మసిస్టులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి
ఖమ్మం జిల్లా

## ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ, ఖమ్మం





**ఖమ్మం,: సెప్టెంబర్ 25,లొకల్ గైడ్ :** శ్రీమంతా హాస్పిటల్ ఖమ్మం లో జిల్లా వైద్యా మరియు ఆరోగ్య శాఖ అధికారి ఆకస్మిక తనిఖీ:- డాక్టర్ డి రామారావు, ఖమ్మం పట్టణంలోని శ్రీమంతా హాస్పిటల్, సాయి మారుతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ల ను, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు సందర్శించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హాస్పిటల్‌లో అందిస్తున్న వైద్య సేవలు, వైద్యులు మరియు సిబ్బంది హాజరు, రోగులకు అందుతున్న చికిత్సా విధానం, ఆసుపత్రి నిర్వహణ, రిజిస్టర్లు మరియు సంబంధిత రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, వార్డులు, ప్రయోగశాల, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించి, అవసరమైన వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్‌లో క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్, 2010 మరియు సంబంధిత నిబంధనల ప్రకారం అవసరమైన రికార్డులు, అనుమతులు, వైద్యులు మరియు పారామెడికల్ సిబ్బంది అర్హత ధ్రువపత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి సూచించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రత, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, రోగుల భద్రత మరియు ప్రజారోగ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. అదేవిధంగా ప్రజలకు అందించే వైద్య సేవల్లో నాణ్యతా ప్రమాణాలు, పారదర్శకత మరియు రోగుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని డాక్టర్ డి. రామారావు తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించిన పక్షంలో సంబంధిత చట్టాలు మరియు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ మోతియా, డాక్టర్ ఐ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్, డీఈవో రాజేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, ఖమ్మం.

## రాయల్ రైడ్జ్ ప్రాపర్టీస్‌లో ఘనంగా గణేష్ నిమజ్జనం

### రూ.1.60 లక్షలకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్న రోహిత్ నూకల



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** కాకతీయ హిల్స్‌లోని రాయల్ రైడ్జ్ ప్రాపర్టీస్ కార్యాలయంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారిలడ్డూప్రసాదానికివేలంపాటనిర్వహించారు. లడ్డూ వేలం పాటలో సంస్థకు చెందిన నలుగురు డైరెక్టర్లు ఉత్సాహంగా పాల్గొనడంతో పోటీ ఆసక్తికరంగా సాగింది. చివరకు నూకల రోహిత్ రూ.1,60,000లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నారు. వేలం కార్యక్రమం ఉద్యోగులు, సిబ్బంది, నిర్వాహకుల ఆనందోత్సాహాల మధ్య జరిగింది. గణేష్ నవరాత్రి ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించడంపై సంస్థ సీఎండీ కుప్పం ప్రసాద్ సంతోషం వ్యక్తం చేశారు. ఉద్యోగులు, డైరెక్టర్లు, సిబ్బంది సమిష్టి సహకారంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించగలిగామని తెలిపారు. చివరి రోజు నిర్వహించిన అన్నదానం, లడ్డూ వేలం కార్యక్రమాలకు మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మోతినగర్ శ్రీనివాస్, రామకృష్ణ, నరేష్, సురేష్‌తో పాటు సంస్థ మార్కెటింగ్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం గణేష్ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో కార్యాలయ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

# వ్యవసాయానికి రోజుకు 16 గంటల నాణ్యమైన విద్యుత్ అందించి ఎండుతున్న పంటలను కాపాడాలి

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.:** ఎండుతున్న పంటలను కాపాడేందుకు ప్రభుత్వం రోజుకు కనీసం 16 గంటల పాటు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం దేవరకొండ ఏ డి ఈ కార్యాలయం ముందు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఒకవైపు ఎల్‌నినో ప్రభావం, మరోవైపు విద్యుత్ కొరత రోజుకు 7:00 నుండి 9 గంటల మాత్రమే కరెంటు ఇస్తున్న కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించి నీటిని ఆదా చేసి చెరువులు, కుంటలు, రిజర్వాయర్లను నింపి ఉంటే ప్రస్తుతం రైతులకు ఇలాంటి దౌర్భాగ్య పరిస్థితి వచ్చేది కాదన్నారు. వ్యవసాయానికి అవసరమైన మేరకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని మరియు మోటార్లు పనిచేయక పంటలు ఎండిపోతున్నాయని తెలిపారు. క్రాప్ హాలిడే ప్రకటించడం పరిష్కారం కాదని, పంటల సాగుకు అవసరమైన నీరు, విద్యుత్ అందించి వ్యవసాయాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ తెలంగాణలో రైతులు పంటలు సాగు చేయకుండా క్రాప్ హాలిడే ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడటం ప్రభుత్వ ముందస్తు ప్రణాళిక లోపానికి నిదర్శనమన్నారు. వ్యవసాయానికి రోజుకు కనీసం 16 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలనీ విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు లేకుండా నిరంతర సరఫరా చేయాలనీ అన్నారు. విద్యుత్ కోతల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు ప్రత్యేక పరిహారం ప్యాకేజీ ప్రకటించాలనీ ప్రభుత్వం ను కోరారు. వర్షాభావ పరిస్థితుల్ల ఎండలు తీవ్రంగా ఉన్నాయని విద్యుత్ వినియోగం పెరుగుతుందని అన్నారు. ప్రజలకోసం అవసరమైతే ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్ కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే రైతులతో కలిసి మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ముందుగా సిపిఐ ఆఫీస్ నుంచి కరెంట్ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూము బుచ్చిరెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు బి వెంకటరమణ,దేప సుదర్శన్ రెడ్డి ,ఎస్ కనకాచారి, పోలే వెంకటయ్య, ఉప్పునూతల వెంకటయ్య, కే జయరాములు, టీ విజేందర్ రెడ్డి,బి శైలేష్, నూనే రామస్వామి, పల్లా రంగా రెడ్డి, బొమ్ము రామాంజనేయులు, వి అంజల్ రావు, వల్లమల్ల ఆంజనేయులు, ఏ నవీన్ వినయ్, దేవీలాల్, నూనె వెంకటేశ్వర్లు, జే వెంకట్రాములు,తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. శుక్రవారం బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ రమేష్ తో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు మున్సిపాలిటీల అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపడుతుందని,మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అంతర్గత రహదారులు,మురుగు కాలువలు,ఇతర అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రతిరోజు తడి చెత్త,పొడి చెత్త లను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని,నీటి నిల్వలు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని మండలాల తహసిల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో మ్యాపింగ్ కాని,అనామలిస్ జాబితాలో ఓటర్లకు నోటీసులు జారీ చేసి హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. భూ సమస్యల పరిష్కారంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే ప్రక్రియలో గ్రామ నక్షాలు, వివిధ రకాల భూముల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. సాదా బైనమా,భూభారతి,రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను రికార్డులతో సరిచూసి క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన 22ఎ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. అనంతరం కాసిపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ 2026 హియరింగ్ ప్రక్రియ నిర్వహణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు,మందుల నిల్వలు,రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించాలని,అంటు వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని,అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని,వైద్యులు,సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీ సర్వే,భూభారతి,రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల పరిష్కారం అంశాలపై సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని హమాలివాడ ప్రాంతంలో వానర సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ సాయి గణేష్ మండలి ద్వారా ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## రూ.5 కోట్ల రోడ్డు పనులకు నిధులు

### - స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌కు కృతజ్ఞతగా కాంగ్రెస్ నాయకుల పాలాభిషేకం.



**లోకల్ గైడ్/బంట్వారం :** మండల కేంద్రం నుంచి కొల్లం బస్వేశ్వర ఆలయం మీదుగా బస్వాపూర్ వరకు రహదారి నిర్మాణానికి సీఆర్ఆర్ నిధుల నుంచి రూ.5 కోట్లు మంజూరు కావడంపై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు బంట్వారంలో సంబరాలు నిర్వహించారు. నిధుల మంజూరుకు చొరవ చూపిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. బంట్వారం కొల్లం బస్వేశ్వర ఆలయం బస్వాపూర్ రహదారి చాలాకాలంగా అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు తెలిపారు. రూ.5 కోట్ల నిధులతో రహదారి నిర్మాణం పూర్తయితే మండల ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు పరిసర గ్రామాలకు అనుసంధానం మరింత సులభతరం కానుందని పేర్కొన్నారు. నిధులు మంజూరు చేసిన స్పీకర్ ప్రసాద్‌కుమార్‌కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర కాలనీ ఉత్సవ కమిటీ లో

### రూ.3.25 లక్షల గణపతి లడ్డు వేలం

### సొంతం చేసుకున్న శ్రీ మహారాజ్ చాట్ బండార్ వ్యాపారవేత్త వీరూపాక్షం



**గండిపేట్, సెప్టెంబర్ 25 లోకల్ గైడ్:** నార్సింగి సర్కిల్ మణికొండ నేక్నంపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లో శ్రీ వెంకటేశ్వర కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా శుక్రవారం గణపతి లడ్డు వేలం పాట భక్తి శ్రద్దల మధ్య ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేలం పాటలో శ్రీ మహారాజ్ చాట్ బండార్ వ్యాపారవేత్త వీరూపాక్షం దంపతులు 3 లక్షల 25 వేల రూపాయలు సొంతం చేసుకున్నారు. వేలంపాట అనంతరం శ్రీ వెంకటేశ్వర కాలనీ ఉత్సవ కమిటీ చైర్మన్ బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు విరూపాక్షం దంపతులను మేళా తాళాలతో ఘనంగా సత్కరించి వినాయక చవితి పూజలు చేసిన మహాగణపతి లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ..... భక్తిశ్రద్ధలతో ప్రజల మధ్య ఐక్యత భక్తి భావం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇలాంటి ఉత్సవాలతో వినాయక చవితి పండుగలను జరుపుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. గణపతి లడ్డు వేలంలో భక్తులు కార్యవర్నులు ఉత్సాహంగా ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, విశ్వనాధ్, జగదీష్, రాజా, నితీష్, ఉదయ్, శివ, ప్రవీణ్, చిన్న, చంద్రమౌళి, సమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేద యువకుడికి 2లక్షల సిఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని కన్నెపల్లి మండలం జజ్జరవెల్లి గ్రామానికి చెందిన ఇడా వినోద్ కుమార్ ఇటీవల అనారోగ్య సమస్యతో బాధపడుతు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అతని వైద్య చికిత్సకు సుమారు 2లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ విషయం కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గడ్డం వినోద్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చుల కోసం 2లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించి శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. తమ కష్టకాలంలో వెంటనే స్పందించి వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యేకు బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తు కష్టకాలంలో వారికి భరోసా కల్పిస్తు తన మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్నారు.

## ఉచిత యూనిఫామ్‌తో సమానత్వానికి బాట

### విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెంపొందుతాయి : బాణోతు లక్ష్మ



**టేకులపల్లి, వాగొడ్డు తండా, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ న్యూస్) :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలను అందించడంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫామ్, టై, బెల్ట్‌లను శుక్రవారం వాగొడ్డు తండా ఎం.పి.పి.ఎస్‌లో విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ దివ్యాంగ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి బాణోతు లక్ష్మ మాట్లాడుతూ, ఉచిత యూనిఫామ్‌తో విద్యార్థుల్లో సమానత్వం, ఐక్యత, క్రమశిక్షణతో పాటు ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని అన్నారు. విద్యార్థులందరూ ఒకే విధమైన యూనిఫామ్ ధరించడం ద్వారా 'అందరం ఒక్కటే' అనే భావన బలపడుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని లక్ష్మ సూచించారు. క్రమశిక్షణతో నడుచుకుంటూ ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు భూక్యా వీరన్న మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సౌకర్యం వారికి చేరేలా పాఠశాల తరపున కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ప్రతిరోజూ శుభ్రమైన యూనిఫామ్‌తో పాఠశాలకు హాజరై, చదువుతో పాటు మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు మాలోత్ రాణి, మాలోత్ చైతన్య, లకావత్ భానుప్రియతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## గణపతి నిమజ్జన శోభాయాత్రలో ఎమ్మెల్యే పిఎస్ఆర్





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల పట్టణంలోని ఐబీ చౌరస్తా వద్ద మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గణపతి నిమజ్జన శోభాయాత్ర ఉత్సవాల్లో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జెండా ఊపి గణపతి నిమజ్జన శోభాయాత్రను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు మంచిర్యాల నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు 9రోజుల పాటు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకొని, నిమజ్జన కార్యక్రమాన్ని కూడా భక్తి భావంతో, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని కోరారు. నిమజ్జన వేడుకల్లో ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తునియమ నిష్ఠలతో పరస్పర సహకారంతో ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించుకోవాలని సూచించారు. ఈసారి గోదావరిఖని సమీపంలోని గోదావరిలో కాకుండా గూడెం గోదావరిలో గణపతి విగ్రహాల నిమజ్జనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గూడెం వద్ద అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, కార్పొరేషన్ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు పూదరి తిరుపతి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు గుండ సుధాకర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ సల్ల మహేష్, హిందు ఉత్సవ సమితి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్ కు పోలీసుల ఘన నివాళి

**డీసీపీ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో మౌనం పాటించి సంతాపం తెలిపిన పోలీసు సిబ్బంది విలేకరులు**



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్) :** మన ఆత్మీయ మిత్రుడు, సోదరుడు, సుల్తానాబాద్ టీవీ9, సిటీ కేబుల్ సీనియర్ జర్నలిస్టు టికే రమేష్ బుధవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఆయన మృతికి సంతాపంగా శుక్రవారం పెద్దపల్లి డీసీపీ రామ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంక్కెన రవి, ఏసిపి గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐలు రంజిత్ రావు, ప్రవీణ్ కుమార్, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్ రెడ్డి పోలీసు సిబ్బంది, మండల విలేకరులు మౌనం పాటించి ఘనంగానివాళు లర్పించారు. ఈ సందర్భంగా రామేశ్ తో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్న పలువురు ఆయన మృతి జర్నలిజం రంగానికి, కుటుంబ సభ్యులకు, మిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో రమేష్ అందించిన సేవలను స్మరించుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని కోరుతూ పోలీసు సిబ్బంది, విలేకరులు సంతాపం వ్యక్తం చేశారు.

## తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడు గా సురిగి రమేష్ గౌడ్..



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** గౌడ సంఘ సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతానని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సురికి రమేష్ గౌడ్ అన్నారు. హైదరాబాదులోని ఫిలింనగర్ ఆఫీసులో నల్లగొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన సురిగి రమేష్ గౌడ్ ను తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షుడి గా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు గట్టు రామచంద్రయ్య గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ అవకాశం ఇచ్చిన జాతీయ అధ్యక్షుడు రామచంద్రయ్య గౌడ్ కి, రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ గౌడ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్ తంతనపల్లిశంకర్, పెద్ది వెంకటయ్య సురిగి సైదులు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

## 86వ రోజు లయన్స్ క్లబ్ మెగా 'అన్న దానం'



నారాయణపేట సెప్టెంబర్ 25: మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా గురువారం నాటికి 85వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది. లయన్ హరినారయణభట్టాడ్ గణేష్ నిమజ్జనం సందర్భంగా మెగా అన్నదానం స్పాన్సర్ చేశారు. దాదాపు 6వేలమందికి అనగానం చేశారు. ఈఅన్న దాన కార్యక్రమం సెంటర్ చౌరస్తా లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించా రు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిలవడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ, లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి, చిట్టెం మాధవరెడ్డి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్ల బాలికపై పైశాచికత్వం

**నిందితుడికి యావజ్జీవ శిక్ష**




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్) :** ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. నిందితుడికి ఇరవై ఎనిమిది వేల రూపాయలు జరిమానా కూడా విధిస్తూ తీర్పు వెలువరించింది. అలాగే బాధిత బాలిక కుటుంబానికి మూడు లక్షల పరిహారం అందించేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది. రెండు వేల ఇరవై నాలుగు జూన్ పదమూడవ తేదీన రాత్రి సుల్తానాబాద్‌లో ఈ దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇంట్లో ఉన్న ఆరేళ్ల బాలికను నిందితుడు బయటకు తీసుకెళ్లి అత్యాచారం చేసి హత్య చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మరుసటి రోజు ఉదయం బాలిక మృతదేహాన్ని కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సుల్తానాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, భౌతిక సాక్ష్యాలను సేకరించి నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం కోర్టు విచారణలో కీలక సాక్ష్యాలను సమర్థవంతంగా ప్రవేశపెట్టడంతో నిందితుడిపై నేరం రుజువైంది. పెద్దపల్లి ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి కె. స్వప్నరాణి కేసును విచారించి నిందితుడికి జీవిత ఖైదుతో పాటు ఇరవై ఎనిమిది వేల జరిమానా విధించారు. బాధిత బాలిక కుటుంబానికి మూడు లక్షల పరిహారం అందించేలా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు ఆదేశాలు జారీ చేశారు. పోలీసులకు ఉన్నతాధికారుల అభినందనలు పెద్దపల్లి డీసీపీ భూక్య రామ్‌రెడ్డి పర్యవేక్షణలో, ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు కేసును పకడ్బందీగా దర్యాప్తు చేశారు. సాంకేతిక, సీసీటీవీ ఆధారాలతో పాటు సాక్ష్యాలను సేకరించి, కోర్టు విచారణలో సాక్షులను ప్రవేశపెట్టి నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక సీనియర్ జర్నలిస్ట్ టికే రమేష్ మృతి పట్ల డిసిపి రామ్ రెడ్డి, ఏసిపి గజ్జి కృష్ణ, పోలీస్ సిబ్బంది స్థానిక మండల విలేకరులు సంతాపం తెలిపి మౌనం పాటించారు. కార్యక్రమంలో ఏసీపీ గజ్జి కృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకేన రవి, సీఐ రంజిత్‌రావు, ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు చంద్రకుమార్, అశోక్‌రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా.

**ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేసి నకిరేకల్ నియోజకవర్గాన్ని సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుదామని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పిలుపునిచ్చారు. టీజీశుక్రవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ లోని వినాయక బంకేట్ హాల్లో జిల్లా అధికారులతో నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ స్థాయి అభివృద్ధి సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం వెయ్యి రోజులలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, ముఖ్యంగా 6 గ్యారంటీలు మొదలుకొని సన్న బియ్యం, స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నదని, విద్య ,వైద్యంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. నకిరేకల్ నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలన్నింటిని వేగవంతం చేయాలని, మొదలుపెట్టని పనులను తక్షణమే మొదలు పెట్టాలని, మంజూరు కావాల్సిన వాటిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కోరారు. జిల్లా అధికారులు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వ ఆదేశాలను ఒక చాలెంజిగా తీసుకొని ప్రత్యేక విజన్ తో క్షేత్రస్థాయికి తీసుకువెళ్లాలని, దీని ద్వారా ప్రభుత్వంతోపాటు, అధికారులకు మంచి పేరు వస్తుందన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పని చేస్తే ప్రజల సమస్యలను సులువుగా తీర్చవచ్చని అన్నారు. అధికారులు ఆయా శాఖల వారీగా ప్రజలకు అవసరమున్న పనులను, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేయాలని, రాష్ట్రస్థాయి నుండి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసే బాధ్యత తనదని అన్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులకు సంబంధించి పురోగతిలో ఉన్న రోడ్లను వేగవంతం చేయాలని, రామన్నపేట- అమ్మనబోలు రోడ్డు కు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వేగవంతం చేయాలని ,తక్కిన రోడ్లను పూర్తి చేయడం, మంజూరు కావలసిన రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పురోగతిలో ఉన్న, దెబ్బతిన్న రోడ్లు, మంజూరు కావాల్సిన రోడ్ల వివరాలను సమర్పించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో కోరారు. అలాగే అంగన్వాడి భవనాలు, గ్రామ సమాఖ్య భవనాలు కూడా వేగవంతం చేయాలన్నారు. గ్రామాలలో గుంతలు పడి పూర్తిగా దెబ్బతిన్న రహదారుల ను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పెండింగ్లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఆసిఫ్ నగర్ కెనాల్ కు మరమ్మతులు చేపట్టాలని, ఐటిపాముల, పిల్లాయిపల్లి, ధర్మారెడ్డి కాల్వలను వేగవంతం చేయాలన్నారు. ఎల్ నినో దృష్ట్యా ఇరిగేషన్ శాఖ ద్వారా ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటిని వారబందీ ప్రకారం ఇవ్వాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గానికి జేఎన్టీయు ఇంజనీరింగ్ కళాశాల బ్రాంచ్ ను తీసుకువచ్చే ఆలోచన ఉందని, అందువల్ల 696 సర్వే నంబర్లో ఉన్న 90 ఎకరాల భూమిని అప్పగించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులతో కోరారు. అలాగే బొల్లారంలో ఉన్న 300 ఎకరాల ప్రభుత్వ భూమిని సంరక్షించే చర్యలు తీసుకోవాలన్నారు. నకిరేకల్ లో బస్టాండు, పోలీస్ స్టేషన్ మార్పుకు సంబంధించిన అనుమతిని తక్షణమే మంజూరు చేయాలని అన్నారు. గ్రామాలలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది లేకుండా మండలాల వారిగా తాగునీటికి సమస్య ఉన్న గ్రామాలను గుర్తించి, భూగర్భ జలాలు ఎక్కువగా వినియోగిస్తున్న గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా బల్క్ నీటి సరఫరా ఎక్కువ చేసేలా ఆర్డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు తీసుకోవాలని చెప్పారు. చెరువుగట్టు, ఐటిపాముల ప్రాంతాలలో గాంజా వినియోగం ఎక్కువగా ఉందని వార్తలు వస్తున్న నేపథ్యంలో అక్కడ ప్రత్యేక టీం లు ఏర్పాటు చేసి గంజాను అరికట్టేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని, నకరేకల్ లో పెట్రోలింగ్ పెంచాలని నల్గొండ డిఎస్పి ని ఆదేశించారు .నకిరేకల్ లో నూతనంగా ప్రారంభించుకున్న 100 పడకల ఆసుపత్రిలో సౌకర్యాలు అన్నింటిని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ఇందుకు అవసరమైన అంచనాలు రూపొందించి సమర్పించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో కోరారు. మంజూరైన సబ్ స్టేషన్ల భూసేకరణను వేగవంతం చేయాలని ట్రాన్స్కో సూపరింటెండెంట్ ఇంజనీర్ తో కోరారు. ఎక్కడైనా లూస్ వైర్లు ఉన్నా, విద్యుత్తు కనెక్షన్ల కోసం డిడీలు కట్టిన వారికి తక్షణమే కనెక్షన్లు మంజూరు చేయాలని అన్నారు. ఎల్ ని నోను దృష్టిలో ఉంచుకొని పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులను ప్రోత్సహించాలని, పాడి ద్వారా చిన్న , సన్న కారు రైతులు ఎక్కువ లాభపడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి మండల స్థాయిలో తక్షణమే ఆత్మ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు స్నేహపూర్వక వాతావరణం లో ప్రజలకు సేవలు అందించాలని, ప్రజలు, గ్రామాలు, ప్రాంతాలు బాగుండాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో నగరికల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఇంజనీరింగ్ శాఖలు, ఇరిగేషన్, రెవిన్యూ శాఖకు సంబంధించిన అధికారులు వారి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు ప్రభుత్వ విప్ కు తెలియజేయడమే కాకుండా, పనులలో వేగం ఉండేలా చూడాలని అన్నారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో పురోగతిలో ఉన్న పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తిచేయాలని, ఇంకా మొదలుపెట్టని వాటిని మొదలుపెట్టాలని, రాబోయే రోజుల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, నియోజకవర్గంలో ప్రతిపాదిత పనులు, పథకాలన్నీటిని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు . ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించి చేపట్టిన సమీక్షలో వారి శాఖకు సంబంధించిన పనులు, పథకాల వివరాలను తెలియజేశారు. మున్సిపల్ చైర్మన్ రజిత శ్రీనివాస్, చిట్యాల మున్సిపల్ చైర్మన్ పందిరి శ్వేత, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల , జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు .

## రైతు కూలీల సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తాం

**-పెద్దపల్లిలో ఏఐకేఎంఎస్ ప్రథమ జిల్లా మహాసభ నిర్వహణ**

**-నూతన జిల్లా కమిటీ ఎన్నిక.. అధ్యక్షుడిగా ఎల్. భీమన్న**




**పెద్దపల్లి , సెప్టెంబర్ 25:(లోకల్ గైడ్ ) :** రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమిస్తామని అఖిల భారత రైతు కూలి సంఘం (ఏఐకేఎంఎస్) నాయకులు తెలిపారు. పెద్దపల్లి జిల్లా ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏఐకేఎంఎస్ ప్రథమ జిల్లా మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు కామ్రేడ్ ఎల్. భీమన్న అధ్యక్షత వహించారు. మహాసభకు ప్రారంభోపన్యాసకులుగా పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ బొంకూర్ లక్ష్మణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి. భాస్కర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను అవలంబిస్తోందని ఆరోపించారు. రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా తీసుకొస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రైతు సంఘాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి పి. రవీందర్ మాట్లాడుతూ.. కౌలు రైతులకు హక్కులు కల్పిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికీ, క్షేత్రస్థాయిలో వారి సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. కౌలు రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయ పెట్టుబడి సాయం తదితర ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కౌలు రైతుల కోసం ప్రకటించిన సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని కోరారు. మహాసభలో రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెల్తురు సదానందం, మంచిర్యాల జిల్లా ఐఎఫ్‌టీయూ నాయకుడు బి. సుధాకర్, ఐఎఫ్‌టీయూ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ డి. లచ్చన్న, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కే. విశ్వనాథ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. నూతన జిల్లా కమిటీ ఎన్నిక -మహాసభ అనంతరం ఏఐకేఎంఎస్ పెద్దపల్లి జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎల్. భీమన్న, ఉపాధ్యక్షుడిగా ఎన్. మైపాల్, ప్రధాన కార్యదర్శిగా పోచం, సహాయ కార్యదర్శిగా పి. పోశం, కోశాధికారిగా దెబ్బట రాజలింగం ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, బి. చంద్రయ్యలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ రైతులు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తూ వారి హక్కుల సాధనకు కృషి చేస్తుందని నాయకులు తెలిపారు

## యువతకు ఉపాధి, నైపుణ్య శిక్షణే ధ్యేయం : జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

స్థానిక యువత కోసం లోకల్

జాబ్స్ పాటు వర్క్ ఫ్రమ్ హోమ్

ఉద్యోగ అవకాశాలపై టాస్క్, డీట్, వివిధ సంస్థల ప్రతినిధులతో సమీక్ష



**పెద్దపల్లి, సెప్టెంబర్ 25:(లోకల్ గైడ్ ) :** జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిస్తూ, స్థానిక యువతకు మెరుగైన ఉపాధి, నైపుణ్య శిక్షణ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షసూచించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయంలో ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్, ఇండస్ట్రీ, ఎంగేజ్‌మెంట్" అంశంపై వివిధ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షప్రత్యేక సమీక్షా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,,, జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, స్థానిక ఉపాధి ఉద్యోగాలు, అర్హతలు, శిక్షణ, జీతం శ్రేణి, ఆశించిన ఉద్యోగాల గురించి చర్చించారు. విద్యార్థులకు డేటా అనలిస్ట్ ప్లేస్‌మెంట్, శిక్షణ నిరుద్యోగులకు అందించాలని, ఉద్యోగ అవకాశాలు, జీతం, భవిష్యత్ అవకాశాలు, విద్యార్థుల అప్‌స్కిల్లింగ్ అవసరాలపై శిక్షణ పెంపొందించేలా నిరుద్యోగులకు ప్రత్యేక చొరవ కలిగి ఉండేలా టాస్క్ ఆధ్వర్యంలో శిక్షణను అందించాలని తెలిపారు. పదవ తరగతి , ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన విద్యార్థులకు సైతం ఉపాధి కల్పించేలా బ్యాంకింగ్ బేసిక్ లెవెల్స్, హెల్త్ కేర్ అసిస్టెంట్, పేషెంట్ కేర్ జాబ్స్, ప్రొడక్ట్ డిజైన్, రిటైల్ మార్కెట్లో సేల్స్ వంటి రంగాలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని తెలిపారు. బాలికలు, మహిళల కోసం ప్రత్యేక గర్ల్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, ప్రమోషన్స్ కల్పించేలా 30 రోజుల స్వల్పకాలిక శిక్షణా కార్యక్రమాలను రూపకల్పన చేయాలని ఆదేశించారు. నియామక డ్రైవ్ నిర్వహించే సాధ్యసాధ్యాలపై చర్చించారు. అవగాహన కార్యక్రమం నిర్వహించి తగిన సంఖ్యలో యువత సిద్ధమయ్యాక డ్రైవ్ నిర్వహించాలని, సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. టాస్క్ ఇంటర్ ద్వారా ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించే అవకాశంపై చర్చించి, అవసరమైన బ్యాచ్, విద్యార్థుల ప్రొఫైల్, అర్హత, ఉపాధి అవకాశాలు, ఏర్పాటు ,ఆసక్తిగల స్టార్టప్‌ల గురించి పలు సూచనలు చేశారు. స్థానిక యువతకు వర్క్-ఫ్రమ్-హోమ్ ఉపాధి అవకాశాలు, సోలార్, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేసే అవకాశంపై ,ఐటీ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగ అవకాశాలు, బేసిక్-టు-మోడరేట్ స్థాయి ఐటీ ,ఉపాధి అవకాశాలపై సమీక్షించారు. అనంతరం పెద్దపల్లి టాస్క్ సెంటర్లో శిక్షణ పొంది ఐసిఐసిఐ బ్యాంక్ లో సీనియర్ ఆఫీసర్ గ్రేడ్‌లో 'రిలేషన్‌షిప్ మేనేజర్' ఉద్యోగం సాధించిన ముస్త్యాల మణిశ్రీ ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్, రీజినల్ టాస్క్ సెంటర్ (ఇంచార్జ్) కౌసల్య ,వివిధ కంపెనీల ప్రతినిధులు శ్యామ్, హరిహర్, వంశీ, అర్జున్ , సంబంధిత , అధికారులు పాల్గొన్నారు.

## తిలక్ స్టేడియంలో నమామి భారతం



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** భారత స్వాతంత్ర్య ఉద్యమానికి జీవం పోసిన వందేమాతర గీతానికి150సంవత్సరాల నిండిన సందర్భంగా విద్యాభారతి అఖిల భారత విద్యాసంస్థల ఆధ్వర్యంలో తిలక్ స్టేడియంలో నమామి భారతం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వందేమాతరం150 ఏళ్ల గర్వకారణం తల్లి భారతికి నిత్య వందనం అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.ం

## కుంకుమ పూజలు పాల్గొన్నారు





**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 (నిర్మల్) :** లక్ష్మణ్ చందా మండల్ రాచాపూర్ గ్రామంలో ఈరోజు వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అనంత చతుర్దశి మరియు శుక్రవారాన్ని పురస్కరించుకొని వినాయకుడి ముందు గ్రామంలోని మహిళలందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. నీ కుంకుమార్చన కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యూత్ పిల్లలు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం గ్రామ పూజారి అయిన సిరిగే రమేష్ శర్మ ఆధ్వర్యంలో కుంకుమార్చన కార్యక్రమం తో పాటు ప్రసాద వితరణ మంగళహారతి నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా గ్రామంలో మా యూత్ తరపున వినాయక నవరాత్రులు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరము ఏదో ఒక నూతన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కుంకుమ పూజ ప్రతి సంవత్సరం కూడా శుక్రవారం రోజు అనంత చతుర్దశి రోజు కుంకుమార్చన మహిళల నిర్వహించబడును. లోక కళ్యాణార్థం లోకరక్షణార్థం ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పడం జరిగింది. అనంతరం పూజారి మాట్లాడుతూ వినాయక నవరాత్రులను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుని భగవంతుని యొక్క కృపకు పాత్రులు కావాలని మనలో ఉన్న చెడును పడగొట్టి మంచి జ్ఞానాన్ని భక్తిని ప్రజలందరికీ ఇవ్వాలని కోరుకోవడం జరిగింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి




## రిమ్స్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి ఐదు లక్షల చెక్ అందజేత



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** రిమ్స్ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి కుటుంబానికి రూ.5 లక్షల చెక్కు అందజేత మూలగూడ గ్రామంలో చిన్నారి కుటుంబాన్ని పరామర్శించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు లింగాపూర్, ఆసిఫాబాద్ జిల్లా సోమవారం రాత్రి రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో మృతి చెందిన మూలగూడ గ్రామానికి చెందిన చిన్నారి కుటుంబాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుక్రవారం పరామర్శించారు. ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండలం మూలగూడ గ్రామానికి చేరుకున్న ప్రాజెక్టు అధికారి, చిన్నారి తల్లిదండ్రులను కలిసి ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి మృతి పట్ల ప్రాజెక్టు అధికారి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్ని ప్రమాదంలో చిన్నారి మృతి చెందడంతో బాధిత కుటుంబానికి తెలంగాణ ప్రభుత్వం తరఫున మంజూరైన రూ.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కును ప్రాజెక్టు అధికారి చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. ప్రభుత్వం తరఫున అందుతున్న ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని సూచించారు. బాధిత కుటుంబ పరిస్థితిని అధికారులు సైతం పరిశీలించి, వారికి అందాల్సిన ప్రభుత్వ సహాయ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రాజెక్టు అధికారి సంబంధిత అధికారులను సూచించారు. కుటుంబానికి ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయాన్ని నిబంధనల ప్రకారం అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించినందుకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ పీవీటీవీ ఆత్రం భాస్కర్ , ఎంపీడీఓ, మండల వ్యవసాయ అధికారి, ఏఈ (హౌసింగ్) తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 28న జిల్లా రేషన్ డీలర్ల సమావేశం

### టీఎన్జీవో భవన్‌లో నూతన కార్యవర్గం ఎన్నిక



**మిడ్జిల్ సెప్టెంబర్ 25(లోకల్ గైడ్ ): :** మహబూబ్‌నగర్: జిల్లా రేషన్ డీలర్ల సంఘం సమావేశం, నూతన కార్యవర్గం ఎన్నిక ఈ నెల 28న ఉదయం 10.30 గంటలకు జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవన్‌లో నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ప్రతి మూడేళ్లకోసారి నిర్వహించాల్సిన సంఘం ఎన్నికలు దాదాపు పదేళ్లుగా జరగకపోవడంతో సీనియర్ రేషన్ డీలర్ల సూచనలు, సలహాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని రేషన్ డీలర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలు, హక్కులు, సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై చర్చించడంతో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సంఘాన్ని బలోపేతం చేసి డీలర్ల ఐక్యతను చాటేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని అన్ని మండలాల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కన్వీనర్ ఎండీ మునాఫ్, నాయకులు అన్వార్ పాషా, మదర్ అలీ, నారాయణ, చెన్నారెడ్డి, వేముల నర్సింహులు గుప్తా, కొంగలి నాగరాజు, భీంరెడ్డి, పాలాది రమేష్ గుప్తా, ముత్యాల రామ్ గుప్తా, రాజు, లక్ష్మయ్యతో పాటు పలువురు రేషన్ డీలర్ల సంఘం ప్రతినిధులు పాల్గొననున్నారు.

## మదర్ థెరిస్సా సేవా సదనము మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ...




**మధిర, సెప్టెంబర్ 25:** లోకల్ గైడ్:సిద్ధినేనిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిబండ్ల శ్రీనివాసరావు దేవకీదేవి దంపతుల మనవడు, ఎన్నారై పిల్లా జగదీష్ కృష్ణ, పూజిత నాయుడు దంపతుల కుమారుడు హనుకృష్ణ బారసాల సందర్భంగా మదర్ తెరిసా సేవాసదనం మానసిక దివ్యాంగుల దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఉన్న మానసిక దివ్యాంగ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మధిర తహసీల్దార్ రాళ్ళబండి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాసదనం నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత మాట్లాడుతూ పులిబండ్ల శ్రీనివాసరావు, దేవకీదేవి దంపతుల మనవడు బారసాల సందర్భంగా మానసిక దివ్యాంగులకు చికెన్ బిర్యాని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అమెరికాలోని డల్లాస్ లో ఉన్నత ఉద్యోగం చేస్తున్న జగదీష్ కృష్ణ, పూజితా నాయుడు దంపతుల కుమారుడు హనుకృష్ణ బారసాల వేడుకలు మానసిక దివ్యాంగుల కేంద్రంలో నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. మంచి మనసుతో దివ్యాంగులకు అన్నదానం ఏర్పాటుచేసిన పులిబండ్ల శ్రీనివాసరావు దేవకీదేవి దంపతులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అట్లూరి సాంబిరెడ్డి, మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి, దూదేకుల ఖాసిం సాహెబ్, ఏడుకొండల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మదర్ థెరిస్సా సేవాసదనము, మధిర. 8328226423 9000328300

## కాంగ్రెస్ గ్రామ కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నిక

### వెలుగొమ్ముల, కొత్తూరు, మల్లాపూర్ అధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్, సంజీవ్, సుధాకర్‌రెడ్డి



**మిడ్జిల్ సెప్టెంబరు 25(లోకల్ గైడ్ ):** మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. మండలంలోని వెలుగొమ్ముల, కొత్తూరు, మల్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌస్, పార్టీ నాయకులు అల్వాల్‌రెడ్డి, సాయిలు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీలను ఎంపిక చేశారు.వెలుగొమ్ముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్, కొత్తూరు గ్రామ అధ్యక్షుడిగా సంజీవ్, మల్లాపూర్ గ్రామ అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసి, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.కార్యకర్తల సమన్వయంతో ముందుకు..గ్రామ కమిటీలు పార్టీకి కీలకంగా పనిచేస్తాయని నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారానికి సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు చేరేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.అలాగే కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీకి ఉన్న ప్రజాభిమానాన్ని మరింత పెంచేందుకు నూతన కమిటీలు చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు.నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సువర్ణ, కావలి రాములు, నాయకులు కృష్ణయ్యగౌడ్, శివప్రసాద్, నర్సింహులుతో పాటు వెలుగొమ్ముల, కొత్తూరు, మల్లాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రమాద ప్రాంతాల్లో తక్షణ, దీర్ఘకాలిక చర్యలు చేపట్టాలి**

**జాయింట్ ఇన్‌స్పెక్షన్ సిఫార్సుల అమలుకు అధికారుల బాధ్యతలు నిర్దేశించాలి**

**రోడ్డు భద్రతా సామగ్రి కొనుగోలులో ప్రమాణాలు, స్పెసిఫికేషన్లు పరిశీలించాలి**

**ప్రతి రోడ్డు ప్రాంతంలో చేపట్టిన చర్యలకు ముందు, తర్వాత ఫొటోలతో నివేదిక సిద్ధం చేయాలి**

**శ్రీశ్రీ సర్కిల్ వద్ద ప్రమాదాలు నియంత్రించేందుకు కార్యాచరణ ప్రణాళిక**

**రోడ్డు భద్రతపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబర్- 25: లోకల్ గైడ్ :** రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో రోడ్డు భద్రతపై సమీక్షించారు. జిల్లాలోని వివిధ ప్రమాదకర, సున్నితమైన రహదారి ప్రాంతాల పరిస్థితిని జిల్లా కలెక్టర్ సమీక్షించి, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతకు అవసరమైన సామగ్రి, పరికరాలను కొనుగోలు చేయాలని సూచించారు. ఇతర జిల్లాల్లో చేపట్టిన పనులకు సంబంధించిన వర్క్ ఆర్డర్లను పరిశీలించి, అక్కడ వినియోగించిన సామగ్రి స్పెసిఫికేషన్లు, ప్రమాణాలను క్రాస్ చెక్ చేసి, అదే తరహా స్పెసిఫికేషన్లతో అవసరమైన సామగ్రికి ఆర్డర్లు ఇవ్వాలని ఆదేశించారు. గత సమావేశంలో సూచించిన మేరకు ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాలను సంబంధిత శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించి, తక్షణ, దీర్ఘకాలిక చర్యలను ప్రతిపాదించాలని కలెక్టర్ సూచించారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్ అనంతరం చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర కన్సాలిడేటెడ్ నివేదికను సిద్ధం చేయాలని అన్నారు. జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో చేసిన ప్రతి సిఫార్సుకు సంబంధిత అధికారుల బాధ్యతను నిర్దేశించి, ప్రతిపాదించిన చర్యలను రహదారులపై పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రోడ్డు భద్రతకు సంబంధించి ఇంజినీరింగ్ చర్యల్లో భాగంగా రంబుల్ స్ట్రిప్స్, పాదచారుల క్రాసింగ్ మార్కింగ్, బ్లింకర్లు, సెంటర్, ఎడ్జ్ లైన్లు, రోడ్ స్టడ్స్, అవసరమైన హెచ్చరిక సూచిక బోర్డుల ఏర్పాటును పూర్తి చేయాలని అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలను నిరంతరం కొనసాగించాలని, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.ప్రతి రోడ్డు ప్రాంతంలో అవసరమైన భద్రతా చర్యలు చేపట్టే ముందు, చర్యలు పూర్తయిన తర్వాత ఫొటోలతో కూడిన నివేదికను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారుల పరిధిలో అవసరమైన అన్ని రోడ్డు భద్రతా చర్యలను సంబంధిత ఎన్‌హెచ్ అధికారులు చేపట్టేలా సమన్వయం చేయాలని అన్నారు.ఎన్‌టీఆర్ సర్కిల్ నుంచి శ్రీశ్రీ సర్కిల్ వరకు అవసరమైన రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినందున రోడ్డు మార్కింగ్ పనులను కూడా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. శ్రీశ్రీ సర్కిల్ వద్ద క్రిస్‌క్రాస్‌గా జరుగుతున్న వాహనాల రాకపోకలను నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టి, స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. రోడ్డు భద్రతకు సంబంధించిన పనులను అత్యంత సీరియస్‌గా చేపట్టాలని, ఒకరిపై మరొకరు నెపం మోపడం వల్ల సమస్య పరిష్కారం కాదని కలెక్టర్ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, జాయింట్ ఇన్‌స్పెక్షన్‌లో గుర్తించిన సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపించాలని అన్నారు.రహదారులపై చేపట్టాల్సిన ప్రతి మార్పు, మెరుగుదల, భద్రతా చర్యలను ముందుగానే కాగితంపై స్పష్టంగా నమోదు చేయాలని అన్నారు. ఏ ప్రాంతంలో ఏ పని ఎందుకు చేపట్టాలి, దానికి అవసరమైన చర్యలు ఏమిటి అనే వివరాలతో ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.ప్రతి జాయింట్ ఇన్‌స్పెక్షన్‌కు సంబంధించిన రహదారి వివరాలను, సమస్య ఉన్న ప్రాంతాల ఫొటోలను, గుర్తించిన లోపాలను, అవసరమైన సిఫార్సులను పొందుపరిచి సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం సమస్యలను గుర్తించడం కాకుండా, వాటికి పరిష్కార మార్గాలను కూడా నివేదికలో స్పష్టంగా సూచించాలని అన్నారు.ఖమ్మం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీశ్రీ సర్కిల్ వద్ద అవసరమైన రెండు సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. జాతీయ రహదారులపై గుర్తించిన బ్లాక్ స్పాట్లకు సంబంధించిన డిజైన్లను తుది రూపంలో సిద్ధం చేసి, పనులను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. ఎస్ఆర్ గార్డెన్స్ పరిసరాల్లో రహదారి భద్రతకు, వాహనాల రాకపోకలకు ఆటంకంగా ఉన్న నిర్మాణాలను గుర్తించి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.రోడ్డు భద్రత కోసం కొనుగోలు చేసే అన్ని రకాల సామగ్రి నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. తక్కువ నాణ్యత కలిగిన సామగ్రి వల్ల రోడ్డు భద్రతా చర్యల ఉద్దేశ్యం నెరవేరదని, కొనుగోలుకు ముందే నాణ్యత, స్పెసిఫికేషన్లను పూర్తిస్థాయిలో పరి శీలించాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ సమస్యలు, ఇతర భద్రతా సమస్యలను పోలీసు శాఖ క్షేత్ర స్థాయిలో గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను ప్రతిపాదించాలని కలెక్టర్ సూచించారు. సమస్యలను గుర్తించడం మాత్రమే కాకుండా, వాటి పరిష్కారానికి అవసరమైన సూచనలు, కార్యాచరణ ప్రణాళికను సంబంధిత శాఖలకు అందించాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు పక్కన వాహనాల పార్కింగ్ అస్తవ్యస్తంగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ పార్కింగ్‌ను క్రమబద్ధీకరించేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. బెంగుళూరు, ఇతర నగరాల్లో అమలు చేస్తున్న పార్కింగ్ విధానాలను పరిశీలించి, ఖమ్మం నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో కూడా నిర్దిష్ట పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేసే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. నిర్ణయించిన పార్కింగ్ ప్రాంతాలకు వెలుపల వాహనాలను నిలిపితే వాటిని తొలగించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరంలోని షాపింగ్ మాల్స్, పెద్ద ఆసుపత్రులు, తదితర వాణిజ్య, ప్రజా వినియోగ సంస్థల్లో తగినంత పార్కింగ్ సదుపాయం ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. రోడ్డుపై వాహనాలు నిలిపే పరిస్థితి ఏర్పడకుండా ఆయా సంస్థల యాజమాన్యాలతో సమన్వయం చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్‌సైడ్ పార్కింగ్ వల్ల అధిక సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సమస్య నివారణకు తగిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన రహదారుల పక్కన రోడ్‌సైడ్ పార్కింగ్ లేకుండా చూడాలని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వాహనాలు నిలపకుండా అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి రామానుజమ్, ఆర్ అండ్ బి ఎస్ ఈ యుగంధర్ రావు, జిల్లా వైద్య, ఆరోగ్యాధికారి డా. రామారావు, జిల్లా రవాణాధికారి జగదీష్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, డిఈఓ సదానందం, ఎన్హెచ్ఏఐ పిడి దివ్య, మునిసిపల్ కమీషనర్ లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి:

ఘనంగా గణేష్ నిమజ్జన శోభాయాత్ర ప్రారంభం

ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు నిర్వహించాలి: ప్రజలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పిలుపులి





**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25ప్రజలకు ప్రజాప్రతినిపత్రికా ప్రకటనసెప్టెంబర్ 25, 2026 -- ఆదిలాబాద్ :**

ఆదిలాబాద్ పట్టణంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి, ఎదులాపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నిమజ్జన సార్వజనిక శోభాయాత్ర శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్, వినాయక్ చౌక్ నుంచి భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది.పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, వార్డు కౌన్సిలర్ ఆకుల రేవతి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, భక్తిభావం, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప సాంస్కృతిక సంప్రదాయమన్నారు. జిల్లాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలను నిమజ్జన కార్యక్రమంతో అదే భక్తిభావంతో పూర్తి చేసుకోవాలని కోరారు. శోభాయాత్రలో సంప్రదాయ వాయిద్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు జిల్లా యంత్రాంగం, పోలీసులకు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు సూచించిన రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ ద్వారా గత ఏడాది కంటే అధికంగా రూ.37 లక్షలు, సీసీ కెమెరాల నిర్వహణకు రూ.25 లక్షలు, రోడ్డు మరమ్మతులకు రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలను డీజేలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శోభాయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్, ఇందూర్ విభాగ్ సహ విభాగ్ ప్రచారక్ మీసరి ప్రకాష్ ప్రధాన వక్తగా హాజరై దిశానిర్దేశం చేశారు.అనంతరం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు లచ్చన్న, ప్రవీణ్, పట్టణ ప్రముఖులు, భక్తులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ధులు, అధికారులు పిలుపులిఆదిలాబాద్ పట్టణంలో హిందూ సమాజ్ ఉత్సవ సమితి, ఎదులాపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నిమజ్జన సార్వజనిక శోభాయాత్ర శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్, వినాయక్ చౌక్ నుంచి భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా ప్రారంభమైంది.పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, శాసనసభ్యులు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, వార్డు కౌన్సిలర్ ఆకుల రేవతి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీ గోడం నగేష్ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా సమాజంలో ఐక్యత, భక్తిభావం, సోదరభావాన్ని పెంపొందించే గొప్ప సాంస్కృతిక సంప్రదాయమన్నారు. జిల్లాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన గణేష్ ఉత్సవాలను నిమజ్జన కార్యక్రమంతో అదే భక్తిభావంతో పూర్తి చేసుకోవాలని కోరారు. శోభాయాత్రలో సంప్రదాయ వాయిద్యాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, వినాయక చవితి ఉత్సవాలు మన సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలని అన్నారు. సంప్రదాయాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొన్నారు. నిమజ్జన శోభాయాత్ర ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు ప్రజలు జిల్లా యంత్రాంగం, పోలీసులకు సహకరించాలని కోరారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ, గణేష్ నిమజ్జన శోభాయాత్రకు సంబంధించి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశారని తెలిపారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు సూచించిన రోడ్లు, విద్యుత్ తదితర సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ ద్వారా గత ఏడాది కంటే అధికంగా రూ.37 లక్షలు, సీసీ కెమెరాల నిర్వహణకు రూ.25 లక్షలు, రోడ్డు మరమ్మతులకు రూ.5 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. గణేష్ ఉత్సవాలను డీజేలకు దూరంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని సూచించారు.ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ, శోభాయాత్ర ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరపున అన్ని ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భక్తులు పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు.రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారక్, ఇందూర్ విభాగ్ సహ విభాగ్ ప్రచారక్ మీసరి ప్రకాష్ ప్రధాన వక్తగా హాజరై దిశానిర్దేశం చేశారు.అనంతరం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో ప్రతిష్ఠించిన గణనాథునికి ముఖ్య అతిథులు ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, హిందూ ఉత్సవ సమితి సభ్యులు లచ్చన్న, ప్రవీణ్, పట్టణ ప్రముఖులు, భక్తులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర భూ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

### రైతుల భూముల హక్కులకు మరింత భద్రత

### -- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



**కొణిజర్ల: లోకల్ గైడ్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో భాగంగా కొణిజర్ల మండలంలోని లింగగూడెం, వేతంకుంట గ్రామాల రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ సర్వే ప్రక్రియను వైరా శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ గారు, సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో నమోదు చేసి, భూ రికార్డులను మరింత పారదర్శకంగా, కచ్చితంగా రూపొందించేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు.భూములకు సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య హక్కులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని పేర్కొన్నారు. రైతులు, భూ యజమానులు సర్వే అధికారులకు అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు.సర్వే సమయంలో భూ యజమానుల అభ్యంతరాలు, సూచనలను అధికారులు నమోదు చేసి, నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన సమస్యలు రైతులకు ఇబ్బందులు కలిగించకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ భూ రికార్డులను ఆధునీకరించడమే సమగ్ర భూ సర్వే లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, గుమ్మా రోశయ్య, రెవెన్యూ అధికారు తదితరులు పాల్గొన్నారు.

## రిమ్స్ ఆసుపత్రి అభివృద్ధి పనులపై కలెక్టర్ రాజర్షిషా సమీక్ష



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** రిమ్స్ లో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. రిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర మరమ్మతులు, పునర్నిర్మాణ పనులు, నూతన ప్రతిపాదనలు, మౌలిక వసతుల కల్పనపై ఆయన శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రిమ్స్ ఆసుపత్రిలో చేపట్టాల్సిన అత్యవసర రిపేర్లు, తలుపులు, కిటికీలు, టాయిలెట్లు, ఆక్సిజన్ పైప్‌లైన్లు, జనరేటర్లు, లిఫ్ట్, రోడ్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులన్నీ ఎలాంటి జాప్యం లేకుండా అత్యవసర ప్రాతిపదికన వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మంజూరైన రూ.11.10 కోట్ల అత్యవసర నిధులతో విద్యుద్దీకరణ, రోడ్లు, భవన సముదాయాలు, మౌలిక వసతులు, శానిటేషన్ పనులకు సంబంధించిన మరమ్మతు నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని, చేపట్టిన ప్రతి పనిలోనూ ఖచ్చితంగా వారంటీ, ఏఎంసీ ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పనులను కేవలం 15 రోజుల్లో పూర్తి చేసేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని, టెండర్ల విషయంలో జాప్యం జరగకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించాలని సూచించారు. అవుట్‌పేషెంట్, ప్రెగ్నెంట్ బ్లాక్ మధ్య రోగుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పనుల కేటాయింపులో ఎలాంటి సిఫార్సులు, పక్షపాత ధోరణులు ఉండకూడదని, ప్రతి పనిలోనూ పూర్తి పారదర్శకత పాటించాలని అధికారులను హెచ్చరించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీపీఓ రమేష్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, పంచాయతీ రాజ్ ఈఈ శివరామ్, తదితర ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# గిరిజన విద్యార్థికి కలెక్టర్ ఆర్థిక చేయూత



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** ఆర్థిక ఇబ్బందులు ప్రతిభావంతులైన విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో జిల్లా యంత్రాంగం అండగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సిరికొండ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థి సీడం అర్జున్ ఢిల్లీలోని శ్రీ వెంకటేశ్వర కళాశాలలో బీఎస్సీ (ఆనర్స్) ఫిజిక్స్‌లో సీటు సాధించిన సందర్భంగా కలెక్టర్ శుక్రవారం తన ఛాంబర్‌లో రూ.50 వేల ఆర్థిక సహాయం చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థి జాతీయ స్థాయి విద్యాసంస్థలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. ప్రతిభ ఉన్న విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకుండా జిల్లా యంత్రాంగం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.దఆర్థిక సహాయం అందించిన కలెక్టర్‌కు విద్యార్థి అర్జున్ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఏవో వర్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జన శోభాయాత్రలో భాగంగా ప్రసాద వితరణ



**అదిలాబాదు లోకల్ గైడ్ సెప్టెంబర్ 25 :** నిర్మల్ ప్రజలకు విజ్ఞప్తి గణేష్ శోభాయాత్రలో భాగంగా పులిహోర ప్రసాద వితరణ కార్యక్రమం మొదలైంది..కావున భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి, శ్రీ గణనాథుని కృపకు పాత్రులు కావాలని మనవి. స్థలం: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం,నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపం, నిర్మల్.గణపతి బప్పా మోరియా

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం

**జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయం, ఖమ్మం**




ఖమ్మం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 3:00 గంటలకు ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి (ఇవీడునా) డాక్టర్ డి. రామారావు మరియు డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ వేణు మాధవ రావు హాజరై, జిల్లా వ్యాప్తంగా సేవలందిస్తున్న ఫార్మసిస్టులందరికీ ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఔషధాలను అందించడంలో, మందుల సరైన వినియోగంపై రోగులకు అవగాహన కల్పించడంలో మరియు మందుల భద్రతా ప్రమాణాలను పాటించడంలో ఫార్మసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మొత్తం ఆరోగ్య రక్షణ వ్యవస్థలో ఫార్మసిస్టుల సేవలు ఎంతో విలువైనవని పేర్కొంటూ, ప్రజారోగ్య పరిరక్షణలో వారు మరింత అంకితభావం, బాధ్యతాయుతమైన దృక్పథంతో పనిచేయాలని సూచించారు. ఈ వేడుకల్లో జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రభుత్వ ఫార్మసిస్టులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి ఖమ్మం జిల్లా

# మదర్ థెరిస్సా సేవా సదనము

# మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ....



సిద్ధినేనిగూడెం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పులిబండ్ల శ్రీనివాసరావు దేవకీదేవి దంపతుల మనవడు, ఎన్నారై పిల్లా జగదీష్ కృష్ణ, పూజిత నాయుడు దంపతుల కుమారుడు హనుకృష్ణ బారసాల సందర్భంగా మదర్ తెరిసా సేవాసదనం మానసిక దివ్యాంగుల దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఉన్న మానసిక దివ్యాంగ పిల్లలకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని మధిర తహసీల్దార్ రాళ్ళబండి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా సేవాసదనం నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత మాట్లాడుతూ పులిబండ్ల శ్రీనివాసరావు, దేవకీదేవి దంపతుల మనవడు బారసాల సందర్భంగా మానసిక దివ్యాంగులకు చికెన్ బిర్యాని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అమెరికాలోని డల్లాస్ లో ఉన్నత ఉద్యోగం చేస్తున్న జగదీష్ కృష్ణ, పూజితా నాయుడు దంపతుల కుమారుడు హనుకృష్ణ బారసాల వేడుకలు మానసిక దివ్యాంగుల కేంద్రంలో నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. మంచి మనసుతో దివ్యాంగులకు అన్నదానం ఏర్పాటుచేసిన పులిబండ్ల శ్రీనివాసరావు దేవకీదేవి దంపతులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దీనిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ సేవలో భాగస్వాములు కావాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు అట్లూరి సాంబిరెడ్డి, మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పాగి బాలస్వామి, దూదేకుల ఖాసిం సాహెబ్, ఏడుకొండల అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మదర్ థెరిస్సా సేవాసదనము, మధిర. 8328226423 9000328300

# హరిణి మృతిపై అనుమానాలు.. పోలీసు దర్యాప్తు వేగవంతం చేయాలి

**ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి డిమాండ్**



**కారేపల్లి, సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ న్యూస్) :** నర్సింగ్ విద్యార్థిని ఇంద్రపల్లి హరిణి (18) మృతిపై అనుమానాలు ఉన్న నేపథ్యంలో పోలీసులు అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ఐద్వా మండల కార్యదర్శి కొండబోయిన ఉమావతి డిమాండ్ చేశారు. శుక్రవారం కారేపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. హరిణి మృతికి గల కారణాలను నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, ఘటనకు బాధ్యులు ఎవరైనా ఉంటే వారిని గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఖమ్మం నర్సింగ్ కళాశాలలో చదువుతున్న హరిణి సెలవుల నిమిత్తం జూలూరుపాడు మండలం వెంకటాపురంలోని స్వగ్రామానికి వెళ్లిన సమయంలో ఇంటి వెనుక భాగంలో మృతిచెంది కనిపించిందన్నారు. మృతదేహంపై గాయాలు, రక్తపు మరకలు, దుస్తులు చిరిగిన ఆనవాళ్లు ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని పేర్కొన్నారు. దీంతో మృతిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, పోలీసులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలని ఉమావతి కోరారు. దర్యాప్తులో బాధ్యులు తేలితే వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నల్లుల సంగీత కు ఘన సన్మానం



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** బిజెపి నిర్మల్ జిల్లా మహిళా మోర్చా ఇంచార్జిగా ఎన్నికైన నల్లుల సంగీతను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమురాజుల శ్రీదేవి,మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు రాచర్ల సంతోష్ ల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పట్టి వెంకటకృష్ణ,బెల్లంపల్లి అధ్యక్షురాలు దార కళ్యాణి,వివిధ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.ం

# కాంగ్రెస్ గ్రామ కమిటీలకు ఏకగ్రీవంగా ఎన్నిక

**వెలుగొమ్ముల, కొత్తూరు, మల్లాపూర్ అధ్యక్షులుగా ప్రవీణ్‌కుమార్, సంజీవ్, సుధాకర్‌రెడ్డి**



**మిడ్జిల్ సెప్టెంబరు 25(లోకల్ గైడ్ ) :** మిడ్జిల్ మండలంలో కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేసే దిశగా నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. మండలంలోని వెలుగొమ్ముల, కొత్తూరు, మల్లాపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌస్, పార్టీ నాయకులు అల్వాల్‌రెడ్డి, సాయిలు ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి గ్రామ కమిటీలను ఎంపిక చేశారు. వెలుగొమ్ముల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ప్రవీణ్‌కుమార్, కొత్తూరు గ్రామ అధ్యక్షుడిగా సంజీవ్, మల్లాపూర్ గ్రామ అధ్యక్షుడిగా సుధాకర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులకు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసి, కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. కార్యకర్తల సమన్వయంతో ముందుకు..గ్రామ కమిటీలు పార్టీకి కీలకంగా పనిచేస్తాయని నాయకులు పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడంతో పాటు, వాటి పరిష్కారానికి సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామంలోని ప్రజలకు చేరేలా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీకి ఉన్న ప్రజాభిమానాన్ని మరింత పెంచేందుకు నూతన కమిటీలు చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సువర్ణ, కావలి రాములు, నాయకులు కృష్ణయ్యగౌడ్, శివప్రసాద్, నర్సింహులుతో పాటు వెలుగొమ్ముల, కొత్తూరు, మల్లాపూర్ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌పై రూ.5 లక్షల జరిమానా

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** నల్గొండ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో గల ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం, 2010 నిబంధనల అమలులో భాగంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి, నల్గొండ డా.కె. రాహుల్ ఆధ్వర్యంలోని బృందం 11. ఆగస్టు.2026న తనిఖీ నిర్వహించింది. తనిఖీకి ముందు, తనిఖీ సమయంలో , అనంతరం ఆసుపత్రికి సంబంధించి మొత్తం 10 లిఖితపూర్వక ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.తనిఖీ సందర్భంగా ఆసుపత్రిలో పలు లోపాలు, నిబంధనల అమలులో లోటుపాట్లు గుర్తించి తనిఖీ నివేదికలో నమోదు చేశారు. ఈ నేపథ్యంలో ఆసుపత్రి యాజమాన్యానికి 14. ఆగస్టు.2026 01. సెప్టెంబర్.2026 తేదీలలో షోకాజ్ నోటీసులు జారీ చేసి వివరణ కోరగా, యాజమాన్యం 02.09.2026న వివరణ సమర్పించింది. సమర్పించిన వివరణ, తనిఖీ నివేదిక, అందుబాటులో ఉన్న రికార్డులు, ఫిర్యాదులు మరియు ఇతర సంబంధిత ఆధారాలను పరిశీలించిన అనంతరం ఈ అంశాన్ని జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ, నల్గొండ సమావేశంలో పరిశీలించారు.జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ పరిశీలనలో ప్రధానంగా క్రింది అంశాలు గుర్తించబడ్డాయి:24.12.2022 నుండి 29.07.2026 వరకు ఆసుపత్రిలో సంభవించిన 191 మరణాలకు సంబంధించిన జాబితా సమర్పించగా, రికార్డుల పరిశీలనలో గణనీయమైన సంఖ్యలో మరణాలు హృదయ సంబందిత తదితర కారణాలతో నమోదైనట్లు, అలాగే న్యూరోసర్జరీ సంబంధిత కేసులు ఉన్నట్లు గుర్తించడం.ఆరోగ్యశ్రీ సేవలు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నిర్వహిస్తున్నట్లు, ప్రత్యేక వార్డు మరియు బెడ్లు కేటాయించపోవుట, ఏర్పాట్లకు సంబంధించిన వివరాలు తగిన విధంగా సమర్పించకపోవడం మరియు అధిక మొత్తాల వసూళ్లకు సంబంధించిన ఫిర్యాదులు అందడం.తనిఖీలో గుర్తించిన లోపాలకు సంబంధించి కోరిన పూర్తి వైద్య రికార్డులు మరియు వివరాలను ఆసుపత్రి యాజమాన్యం పూర్తిగా సమర్పించకపోవడం.ఆసుపత్రిలో నేరుగా చేర్చుకున్న, ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేసిన, బదిలీ చేసిన రోగులకు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించకపోవడం.భవన వినియోగానికి సంబంధించిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్/బిల్డింగ్ ఆక్యుపెన్సీ అనుమతులు సమర్పించకపోవడం , అందుబాటులో ఉన్న రికార్డుల్లో భవన వినియోగానికి సంబంధించి వ్యత్యాసాలు ఉండటం.సంబంధిత పత్రాల ప్రకారం భవనం మొదట విద్యా, శిక్షణా సంస్థల అవసరాల కోసం అనుమతించబడినట్లు, అలాగే ఫైర్ సర్వీసెస్ విభాగం నుంచి అవసరమైన అనుమతులకు సంబంధించిన అంశాలు ఉన్నట్లు గుర్తించడం.ఆసుపత్రి ప్రాంగణంలో తగిన పార్కింగ్ సౌకర్యం లేకపోవడం వల్ల వాహనాల పార్కింగ్ రోగుల రాకపోకలకు మరియు అత్యవసర సేవలకు ఆటంకం కలిగించే పరిస్థితి ఉండటం.అధిక ఛార్జీలకు సంబంధించిన ఫిర్యాదుల నేపథ్యంలో రోగుల నుంచి వసూలు చేసిన మొత్తాలను ధృవీకరించేందుకు అవసరమైన ఆర్థిక రికార్డులను సమర్పించకపోవడం.స్పెషలిస్ట్ వైద్య సేవలు, ఐసీయూసేవలు, డ్యూటీ మెడికల్ ఆఫీసర్ల నియామకం, తగిన నర్సింగ్ సిబ్బంది లభ్యత మరియు వైద్యుల పర్యవేక్షణకు సంబంధించిన రికార్డులు పూర్తిగా సంతృప్తికరంగా లేకపోవడం.ప్రయోగశాల సేవలకు అవసరమైన అర్హతలు, పర్యవేక్షణకు సంబంధించిన పూర్తి అనుసరణను ఆసుపత్రి నిరూపించలేకపోవడం , పి సి పి ఎన్ డి టి రిజిస్ట్రేషన్‌లో పేర్కొన్న అల్ట్రాసౌండ్ సేవలకు, తనిఖీ సమయంలో ఉన్న వాస్తవ పరిస్థితులకు మధ్య వ్యత్యాసాలు గుర్తించడం.డాక్టర్లు, సిబ్బంది మరియు వైద్య పరికరాలలో మార్పులు జరిగినప్పుడు జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీకి నిర్ణీత కాలంలో సమాచారం ఇవ్వాల్సిన నిబంధనలను పాటించడంలో లోపాలు ఉండటం.ఆసుపత్రి నిర్వహిస్తున్న ప్రచార, ప్రకటన కార్యక్రమాల్లో ప్రజలను ఆకర్షించే విధంగా ప్రమోషనల్ క్లెయిమ్స్ చేయబడినట్లు గుర్తించడం.అందిన ఫిర్యాదుల పరిశీలనలో కొన్ని కేసుల్లో ముఖ్యంగా పరీక్షలు, ఇన్వెస్టిగేషన్లకు సంబంధించి అధిక బిల్లింగ్‌కు సంబంధించిన అంశాలు గుర్తించబడినట్లు తెలిపారు.పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్ ప్రాంతాన్ని సి టి స్కాన్, ఎక్స్-రే, ఫార్మసీ స్టోర్స్, ఫిజియోథెరపీ, క్యాజువాలిటీ/ఎమర్జెన్సీ సేవలకు వినియోగిస్తున్నట్లు గుర్తించడం.పై అంశాలను పరిగణనలోకి తీసుకుని, క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం, 2010లోని సెక్షన్ 42 కింద నిబంధనల ఉల్లంఘనలు, అనుసరణలు మరియు తనిఖీలో గుర్తించిన లోపాలకు సంబంధించి ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, నల్లగొండకు రూ.5,00,000/- (రూపాయలు ఐదు లక్షలు మాత్రమే) జరిమానా విధిస్తూ జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ, నల్గొండ ఉత్తర్వులు జారీ చేసింది.విధించిన జరిమానా మొత్తాన్ని ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి 30 రోజులలోపు చెల్లించాలని ఆసుపత్రి యాజమాన్యాన్ని ఆదేశించారు.అదేవిధంగా, గుర్తించిన అన్ని లోపాలు, ఉల్లంఘనలు, అననుసరణలను రెండు నెలలలోపు సరిదిద్ది, సంబంధిత నిబంధనలకు పూర్తిస్థాయిలో అనుగుణంగా వ్యవహరించాలని ఆసుపత్రి యాజమాన్యానికి అవకాశం కల్పించారు.అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ ద్వారా పునఃపరిశీలన, తనిఖీ నిర్వహించి అనుసరణను ధృవీకరించనున్నట్లు తెలిపారు.

# స్వచ్ఛతయే సామాజిక బాధ్యత.

**ప్రజలకు అవగాహన కల్పించిన ఎఫ్‌సీఐ సిబ్బంది.**




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ .:** "స్వచ్ఛతలో భాగస్వామ్యం -- స్వచ్ఛ భారత్, వికసిత భారత్" అనే సందేశంతో నిర్వహిస్తున్న స్వచ్ఛతా హి సేవా --2026లో భాగంగా భారత ఆహార సంస్థ నల్గొండ సిబ్బంది శుక్రవారం పెద్దబండ ప్రాంతంలో ఇంటింటా స్వచ్ఛత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఫ్‌సీఐ సిబ్బంది పెద్దబండలోని పలు ఇళ్లను సందర్శించి స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, తడి--పొడి చెత్తను ప్రత్యేకంగా సేకరించడం, వ్యర్థాలను సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైనమరియు ఆరోగ్యకరమైన పరిసరాలను నిర్మించవచ్చని , తద్వారా పర్యావరణ పరిరక్షణకు దోహదపడవచ్చని ఈ సందర్భంగా స్థానికులకు సిబ్బంది వివరించారు.ఈ కార్యక్రమంలో ఎఫ్‌సీఐ ఉద్యోగులు బాబీ నాయక్, సునీత, ప్రదీప్, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్, శివ, సరిత, రాంబాబు, దివ్య, దీప్తి, రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వాహకులు క్రాంతి, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలోని చివరి వ్యక్తి అభ్యున్నతే లక్ష్యం

**పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయుల ఆశయాలను కొనసాగించాలి**

**కె డి సీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ గుర్రపు శ్రీనివాస్**






**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్25(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయుల జీవితం, ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాకతీయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ గుర్రపు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం హనుమకొండ కేడీసీ కళాశాలలోపండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గుర్రపు శ్రీనివాస్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశ సమగ్ర అభివృద్ధితో పాటు సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దీన్దయాళ్ ఉపాధ్యాయులు విశేష కృషి చేశారని తెలిపారు. ఆయన ప్రతిపాదించిన 'ఏకాత్మ మానవతావాదం', 'అంత్యోదయ' భావనలు సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే లక్ష్యాన్ని చాటిచెప్పాయని పేర్కొన్నారు.మై భారత్ ప్రోగ్రాం ఇంచార్జ్ రాజేష్ మాట్లాడుతూ ప్రజాసేవ, దేశసేవకు ఆయన జీవితం ఆదర్శమని, యువత ఆయన ఆలోచనలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం దీన్ దయాళ్ జన్మదినాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలను ఏర్పాటు చేయడం జరిగింది, ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరిగింది, ప్రథమ బహుమతి అక్షయ ద్వితీయ బహుమతి భవిత, తృతీయ బహుమతి కార్తీక్ బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రాజశేఖర్ ,రజనీలత ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గంగిశెట్టి శ్రీనివాస్ ,డాక్టర్ బి సీతారాం ,డాక్టర్ గన్ సింగ్, డాక్టర్ మాలతి, అధ్యాపక బృందం డాక్టర్ వీరన్న, డాక్టర్ రమేష్, డాక్టర్ జీకే కుమార్, విద్యార్థిని ,విద్యార్థులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాదెపాడు గణేష్ నిమజ్జనంలో సర్పంచ్ రంజిత్ కుమార్ ప్రత్యేక శ్రద్ధ



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 25 (లోకల్ గైడ్ న్యూస్) :** గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని తండలో సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ నిమజ్జన కార్యక్రమం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ తరఫున చేపట్టిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. నిమజ్జన సమయంలో భక్తుల భద్రత, రాకపోకలకు ఆటంకాలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకున్నారు. ఈ సందర్భంగా గణేష్--సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులు సర్పంచ్ భూక్యా రంజిత్ కుమార్ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో సేవాలాల్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథుడికి భక్తిశ్రద్ధలతో వీడ్కోలు పలికారు.

# షాద్‌నగర్‌లో గణేశ్ ఉత్సవ చెస్ టోర్నమెంట్

**తొలి చెస్ ఛాంపియన్‌షిప్‌కు వేదికగా మల్లికార్జున కాలనీ**

**చెస్ ఉత్సవాలలో పాల్గొనాలని ఏసీపీ ను ఆహ్వానించిన చెస్ నిర్వాహకుడు వానరసి జగన్**




**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** పండుగ వేళ షాద్ నగర్ పట్టణంలో చదరంగం సందడి మొదలవుతోంది. షాద్‌నగర్ చెస్ అకాడమీ చొరవతో ఈ నెల 27న తొలిసారిగా షాద్‌నగర్ గణేశ్ ఉత్సవ చెస్ ఛాంపియన్‌షిప్--2026 ఘ నంగా జరగనుంది.మల్లికార్జున కాలనీలోని పతంజలి యోగా మందిర్ హాల్ వేదికగా ఆదివారం ఉదయం 9 గంటలకు పోటీల శంఖారావం మోగనుంది. పిల్లల్లో దాగున్న చదరంగ ప్రతిభను వెలికితీసి, వారిని ప్రోత్సహించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా షాద్ నగర్ ఏసీపీ లక్ష్మి నారాయణ గారిని కలిసి చెస్ ఉత్సవాల్లో పాల్గొనాలని ఆహ్వానించిన చెస్ టోర్నమెంట్ నిర్వాహకుడు వానరసి జగన్. సానుకూలంగా స్పందించిన ఏసీపీ గారు. ఈ పోటీల్లో అండర్--8 నుంచి అండర్--16 వరకు ఐదు విభాగాల్లో బాలబాలికలు తలపడనున్నారు. ఉదయం 8.30కే ఆటగాళ్లు రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా, 9 గంటలకు లాంఛనంగా ప్రారంభోత్సవం, క్రీడాకారుల సమావేశం జరుగుతుంది. అనంతరం సాయంత్రం 5 గంటల వరకు 25 ప్లస్ 10 సెకన్ల ఇన్‌క్రిమెంట్ టైమ్ కంట్రోల్‌తో మ్యాచ్‌లు హోరాహోరీగా సాగనున్నాయి.ఈ నెల 26న సాయంత్రం 4 గంటలలోపు నమోదు పూర్తి చేసుకోవాలని చెస్ మాస్టర్ వానరాశి జగన్ తెలిపారు . విజేతలకు మెమెంటోలు, పతకాలు, ప్రశంసాపత్రాలు దక్కనుండగా, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ సర్టిఫికెట్ అందించనున్నారని స్పష్టం చేశారు. ఆటగాళ్లకు ఉచిత భోజన ఏర్పాట్లు కూడా చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి బహుమతుల ప్రదానోత్సవంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకుడు ఎం.వి. జగన్ తెలిపారు. మరిన్ని వివరాల కోసం 93468 43126 సంప్రదించాలని కోరారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలగాలి

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి

తిమ్మాపూర్ లో శివాజీ మహారాజ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

హాజరైన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్



**( లోకల్ గైడ్ షాద్ నగర్ )** : గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలగాలని ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో శివాజీ యూత్ వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కడెం పల్లి శ్రీనివాస్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించిన అందరికంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటి అడ్డంకులనైనా తొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందని. బుద్ధికి,సిద్ధికి అధిపతి అయిన ఆ లంబోదరుని అనుగ్రహం ఉంటే కొండంత కష్టమైన మంచులా కరిగిపోతుందని భక్తుల బలమైన నమ్మకమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ డోలి రవీందర్,మాజీ కౌన్సిలర్ రాజేందర్ గౌడ్,మాజీ మాజీ ఎంపిటిసి నర్సిమ గౌడ్,నాయకులు రనదీర్,శివ చారి,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ ఉత్సవ కమిటీ లో రూ.3.25 లక్షల గణపతి లడ్డు వేలం

సొంతం చేసుకున్న మహారాజ్ చాట్ బండార్ వీరూపాక్షం



**గండిపేట్, సెప్టెంబర్ 25 లోకల్ గైడ్:** నార్సింగి సర్కిల్ మణికొండ నేక్నంపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ లో శ్రీ వెంకటేశ్వర కాలనీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భాగంగా శుక్రవారం గణపతి లడ్డు వేలం పాట భక్తి శ్రద్దల మధ్య ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. ఈ వేలం పాటలో శ్రీ మహారాజ్ చాట్ బండార్ చెందిన వీరూపాక్షం దంపతులు 3 లక్షల 25 వేల రూపాయలు సొంతం చేసుకున్నారు. వేలంపాట అనంతరం శ్రీ వెంకటేశ్వర కాలనీ ఉత్సవ కమిటీ చైర్మన్ బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు విరూపాక్షం దంపతులను మేళా తాళాలతో ఘనంగా సత్కరించి వినాయక చవితి పూజలు చేసిన మహాగణపతి లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ..... భక్తిశ్రద్దలతో ప్రజల మధ్య ఐక్యత భక్తి భావం మరింత బలపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏటా ఇలాంటి ఉత్సవాలతో వినాయక చవితి పండుగలను జరుపుకోవాలని కాలనీ ప్రజలకు సూచించారు. గణపతి లడ్డు వేలంలో భక్తులు కార్యవర్గులు ఉత్సాహంగా ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, విశ్వనాథ్, జగదీష్, రాజా, నితీష్, ఉదయ్, శివ, ప్రవీణ్, చిన్న, చంద్రమౌళి, సమరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ శోభాయాత్రలో పులిహోర ప్రసాద వితరణ

బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 25, (నిర్మల్) :** నిర్మల్: గణేష్ నిమజ్జన శోభాయాత్రలో భాగంగా నిర్మల్ పట్టణంలో నిర్వహించిన పులిహోర ప్రసాద వితరణ కార్యక్రమంలో బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేసి, ప్రజలతో కలిసి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ శోభాయాత్రలో భక్తుల సందడి మధ్య కార్యక్రమం ఘనంగా, విజయవంతంగా కొనసాగుతుంది..

# "కోట్ల మణిపూసలు"

"ఓపికతో ఉన్న వారు
ఓట మసలె ఎరుగరు
అది సాద్యం కాని వారు
గెలువ లేక పోతారు"!

(2)
"చెట్టు పేరు చెబుతారు
కాయ లమ్ము కుంటారు
పదవి నడ్డు పెట్టు కొని
పబ్బాన్ని గడుపుతారు"!

(3)
"మందు బిళ్ళ మింగిన
సూది మందు వాడిన
తాత్కాలిక ఉపశమనమె!
పూర్తి బాధ తగ్గున?"!

(4)
"ఆనందం పంచుకో
నమ్మకాన్ని పెంచుకో
స్నేహమనే సుగుణాన్ని
మనసు నందు దాచుకో"!

(5)
"ఆట లాడు నప్పుడు
అలక బూని నప్పుడు
తన్నినా! తప్పు లేదు!
యుద్ధ సమయ మప్పుడు"!

(6)
"అర్థమును చేయించడం
ఆలోచింప చేయడం
బోధన పరమార్థ మిదియె
భవితను తీర్చి దిద్దడం"!

(7)
"ఇల్లు కట్టు నప్పుడు
పెళ్ళి చేయు నప్పుడు
అప్పు సహజ మే కదా!
రోగ మొచ్చి నప్పుడు"!

(8)
"అతి కోరుట దురాశ
మితి మీరుట త్యాశ
తృప్తి లేక మిగులుతుంది
అంతు లేని నిరాశ "!

దయానందం కోట్ల
రిటైర్డ్ టీచర్
షాద్ నగర్, రంగారెడ్డి జిల్లా
99484 33922 .



# మీడియా ఔదార్యం .. విద్యార్థుల డ్రస్సుల కోసంరూ. 2 లక్షలకు పైగా విరాళం

నిరుపేద పిల్లల ప్రత్యేక బడికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శ్రీకారం..

పాఠశాల నిర్వహణలో జర్నలిస్టులను భాగస్వాములను చేసిన ఎమ్మెల్యే..

పిల్లల యూనిఫామ్ డ్రెస్ ల కోసం ముందుకొచ్చిన షాద్ నగర్ జర్నలిస్టులు..

రూ.50,116 విరాళంగా ప్రకటించిన జర్నలిస్ట్ కేపీ..

భారీ విరాళాలతో ముందుకు వచ్చిన సీనియర్ జర్నలిస్టులు గుడిపల్లి ప్రకాష్, టీవీ9 శివ, లక్కాకుల రమేష్ కుమార్, మోహన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, బొబ్బిలి ప్రవీణ్, మిద్దెల సత్యం





**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** తమ అక్షరాలతో స్వాతంత్రాన్ని సాధించింది మీడియా.. తన అక్షరాలతో సమాజాన్ని తీర్చిదిద్ది మీడియా.. ఈరోజు తన అక్షరాలతోనే కాకుండా ఆర్థిక సాయంతో కూడా నిరుపేద పిల్లలను అక్షర మరుమల్లెలుగా తీర్చిదిద్దేందుకు ముందడుగు వేసింది. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ సంకల్పంలో మీడియా ప్రతినిధులను భాగస్వాములను చేయడం విశేషం కాగా, మీడియా మిత్రులు కూడా ముందడుగు వేసి తమ సహకారాన్ని అందించేందుకు ముందుకు రావడం మరో విశేషం. నిరుపేద విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు ఇతర సామాగ్రి కోసం దాదాపు రెండు లక్షల రూపాయలకు పైగా నిధులు సమీకరించి జర్నలిస్టులు తమ సొంతంగా సామాజిక కార్యక్రమాన్ని చేబట్టారు. ఒక్కసారి పూర్తి వివరాల్లోకి వెళితే..

ఇలా మొదలైంది..

ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి పల్లి గ్రామ పరిధిలో నివసిస్తున్న నిరుపేద పిల్లలకు బడి లేకపోవడంతో వారికి బడి ఏర్పాటు చేయాలని, ఇందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భవనం నిర్మించి ఇవ్వాలని గ్రామ సర్పంచ్ తదితరులు కోరిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో పిల్లలకు బడి భవనం నిర్మించేందుకు ఇటీవల ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భూమి పూజ చేశారు. ఈ నేపథ్యంలోనే విద్యార్థులకు ప్రత్యేకంగా యూనిఫామ్, బ్యాగులు, బూట్లు, ఇతర సదుపాయాలను కల్పించాలని సంకల్పించారు. ఇందుకోసం తన స్వగృహంలో మీడియా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలకు సంబంధించి తన లక్ష్యాలను వివరించిన ఎమ్మెల్యే ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణంలో భాగస్వాములు అయినట్లే, ఈ పాఠశాల విషయంలో కూడా మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. తమకు తోచినంత విరాళంగా ఇచ్చి విద్యార్థుల యూనిఫామ్ ఏర్పాటుకు సహకరించాలని అన్నారు. దీనికి మీడియా ప్రతినిధులు కూడా వెంటనే స్పందించారు. విద్యార్థులకు యూనిఫామ్ ఏర్పాటు నిమిత్తం విరాళాలు ఇచ్చేందుకు ముందుకు వస్తామని, తమ స్వయంగా ఆర్థిక సహకారం అందించడమే కాకుండా తెలిసిన వారి ద్వారా కూడా సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని సీనియర్ లు జర్నలిస్టు కేపీ, లట్టుపల్లి మోహన్ రెడ్డి ఎమ్మెల్యేకు వివరించారు. అప్పటికప్పుడు అక్కడ ఉన్న మీడియా ప్రతినిధులు విరాళాలు ప్రకటించడం విశేషం.

రూ.50,116 విరాళం ప్రకటించిన జర్నలిస్ట్ కేపీ..

ఎలాంటి సేవా కార్యక్రమాల కైనా ముందుండే జర్నలిస్ట్ కేపీ పాఠశాల యూనిఫాం తదితర మెటీరియల్ నిమిత్తం రూ.50,116 భారీ విరాళంగా ప్రకటించారు. జర్నలిస్టులు తమ అక్షరాలతో సమాజాన్ని ముందుకు నడిపించడమే కాకుండా, ఆర్థికంగా నిరుపేదలను ఆదుకునేందుకు కూడా ముందుకు వస్తారని స్పష్టం చేశారు. ఇక సీనియర్ జర్నలిస్ట్ గుడిపల్లి ప్రకాష్ కూడా రూ. 25,000 విరాళంగా ప్రకటించారు. టీవీ9 శివ రూ. 21 వేలు, లక్కాకుల రమేష్ కుమార్ 21000 విరాళంగా ప్రకటించగా, లట్టుపల్లి మోహన్ రెడ్డి రూ. 11,116 విరాళంగా అందించారు. మరో జర్నలిస్టు బొబ్బిలి ప్రవీణ్ 11000, సంగెం రఘు 10,116 విరాళంగా ప్రకటించారు. వి6 రాజేష్ 6000 విరాళంగా ప్రకటించగా, జర్నలిస్టుల మిద్దెల సత్యనారాయణ, రమేష్, శరత్ రూ.5,116 విరాళంగా ప్రకటించారు. జగన్ రూ. 2000 ప్రకటించగా సాయికుమార్ రెడ్డి, కృష్ణ, రాకేష్ 1100 చొప్పున ప్రకటించగా, జాకీర్, రంగనాథ్, ఈటీవీ రాజేష్, సంజయ్ కుమార్, పెద్దోని కృష్ణ రూ.1116 ప్రకటించారు. శ్రీనివాస్ రూ. 500, రాజమోని రవీందర్ 5000, వానరాసి జగన్ 2000, పద్దిని కృష్ణ 1000, నరేందర్ 1500,దర్శనం శంకర్ 1000,శ్యామ్ 1100,తదితరులు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. తను ఒక మాట చెప్పగానే జర్నలిస్టులు స్వచ్ఛందంగా స్పందించి విద్యార్థుల డ్రెస్సుల కోసం ఇతర మెటీరియల్ కోసం భారీ ఎత్తున నిధులు ఇవ్వడం సంతోషకరమని అభినందనలు తెలిపారు..

# వ్యవసాయ ఉత్పత్తుల ద్వారా రైతులు ఆదాయం పొందడమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ ,సహకార శాఖల కార్యదర్శి కే. సురేంద్రనాథ్.





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ప్రతి వ్యవసాయ ఉత్పత్తి ద్వారా రైతుకు అధిక ఆదాయం వచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ ,సహకార శాఖల కార్యదర్శి కే. సురేంద్రమోహన్ అన్నారు. శుక్రవారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైతులు సబ్సిడీ పథకాలు పొందేందుకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్స్ ఐడి కచ్చితం చేసినందున యుద్ధ ప్రాతిపదికన నెల రోజులలో ఫార్మర్స్ ఐడిని పూర్తిచేయాలని ఆదేశించారు. సబ్సిడీపై అందించే ఎరువులు ఎట్టి పరిస్థితుల్లో పక్కదారి పట్టరాదని, ఒకవేళ ఎవరైనా ఎరువులను పక్కదారి పట్టిస్తే అలాంటి వారిని గుర్తించి అరెస్టు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, ఇతర గోదాముల సామర్థ్యాన్ని పెంచాలని, రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డులు ఇప్పించాలని, ఎల్ నినో పరిస్థితుల వల్ల ప్రపంచ వ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులకు మంచి ధర వచ్చే అవకాశాలు ఉన్నాయని, అందువల్ల రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర, బోనస్ లకు మించి బయట ఎక్కువ ధర వచ్చేలా ఉంటే



ప్రత్యేకించి రైతు ఉత్పాదక సంస్థల ద్వారా వారికి మరింత ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందుకుగాను రైతు ఉత్పాదక సంస్థలను ప్రోత్సహించాలని, ఈ విషయంలో జిల్లాలో ఉన్న రైతు ఉత్పాదక సంస్థలతో తక్షణమే సమావేశాన్ని నిర్వహించాలని, రాష్ట్రంలో 80 ఎఫ్ పి ఓ లు ఉండగా, 3120 కోట్ల ఎగుమతి వ్యాపారాలు నిర్వహిస్తున్నాయని, దాన్ని 5000 కోట్లకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. ఎఫ్ పి ఓ లు ఉత్పత్తులను కొనడం, అమ్మడమే కాకుండా ,నిలువ ఉంచుకోవడం ,ప్రాసెసింగ్, ఎగుమతి స్థాయికి వెళ్ళినప్పుడే మధ్య దళారీల బెడద తగ్గిపోయి వచ్చిన లాభాలు రైతులకు చేరుతాయన్నారు. అందువలన ప్రతి పంటకు ఎపిఓ కు అనుసంధానం చేయడంపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను ఎఫ్ పి ఓ లు గా తీర్చిదిద్దాలని, స్వయం సహాయక మహిళా సంఘాలు అన్ని పనులు నిర్వర్తించినట్లే రెండేళ్లలో మహిళా సంఘాల మాదిరిగానే అన్ని సంస్థలు పేరు సంపాదించాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 55% డిజిటల్ క్రాఫ్ సర్వే పూర్తయిందని, నల్గొండ జిల్లాలో 62 శాతం డిజిటల్ సర్వే పూర్తయిందని, తక్కినది కూడా తక్షణమే పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించాలని, అలాగే ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, భవిష్యత్తులో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు వెళ్తున్నారని, అలాగే వినియోగదారులు కూడా ఎంత ధరైన వెచ్చించి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసే అవకాశం ఉందన్నారు. బయో రీసోర్స్ సెంటర్లను చురుకుగా పనిచేసేలా చూడాలని, ప్రకృతి వ్యవసాయం వల్ల భూమి ఆరోగ్యం, సాంద్రత పెరుగుతుందని అన్నారు. వ్యవసాయాన్ని శాస్త్రబద్ధంగా, బాధ్యతాయుతంగా నిర్వహించేలా రైతులను చైతన్యం చేయాలన్నారు. పంట మార్పిడి, సెరికల్చర్ ,హార్టికల్చర్ ను ప్రోత్సహించాలని, వచ్చే సంవత్సరం నల్గొండ జిల్లాలో 1000 ఎకరాలలో సెరికల్చర్ పెంచాలని, అలాగే కూరగాయల సాగును ప్రోత్సహించాలని చెప్పారు. ప్రతి సంవత్సరం ఇతర రాష్ట్రాల నుండి 4,500 కోట్ల రూపాయల విలువచేసే కూరగాయలు మనం దిగుమతి చేసుకుంటున్నామని, ఇలా ఖర్చు చేసే ఆదాయం అంతటిని రాష్ట్ర రైతులకే అందించాల్సిన బాధ్యత వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులపై ఉందన్నారు. వ్యవసాయ ఉత్పత్తులను నిల్వ ఉంచేందుకు ఎఫ్ పి ఓ ల ద్వారా కోల్డ్ స్టేజిలను పెంచాలని, అలాగే వ్యవసాయ యాంత్రీకరణ పట్ల దృష్టి సారించాలని ,త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా సవ్యంగా నిర్వహించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద బ్యానర్ తో పాటు, రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహించిన 7 ధాన్యం వెరైటీలకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొనాలని తెలిపారు. వివిధ మార్గాల ద్వారా రైతుకు ఎక్కువ ఆదాయం వచ్చేలా అన్ని శాఖల అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, భవిష్యత్తులో రైతును కాపాడుకుంటేనే అందరికీ మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ వ్యవసాయ, ఉద్యాన, సహకార, తదితర శాఖల సమీక్ష సందర్భంగా వివరాలను తెలియజేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ ,వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

# పకడ్బందీ ప్రణాళికతో తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలి

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేయాలి

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్25(లోకల్ గైడ్ న్యూస్):** హనుమకొండ కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎల్ నినో సన్నద్ధత, విబిజి రాంజీ, ఆర్డబ్ల్యూఎస్, హ్యామ్ రోడ్స్ పై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం. తాగునీటి సరఫరాకు అధికారులు అత్యంత ప్రాధాన్యతనివ్వాలని, పకడ్బందీ ప్రణాళికతో తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ, ఎల్ నినో సన్నద్ధత, విబిజి రాంజీ, ఆర్డబ్ల్యూఎస్, హ్యామ్ రోడ్స్ పై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా జిల్లా కలెక్టరేట్ కు చేరుకున్న సీతక్కకు పోలీసులు గౌరవ వందనం సమర్పించగా హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్షా సమావేశంలో ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు సంబంధించి పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, ఎల్ నినో, తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో మంత్రి సీతక్క సమీక్షించారు. సాగునీరు, తాగునీరుకు సంబంధించిన అంశాలను సాగునీటి పారుదల శాఖ అధికారులు, పంచాయతీరాజ్, ఇతర శాఖల అధికారులు ఆయా శాఖల పనితీరు, అభివృద్ధి పనుల పురోగతి గురించి వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ, తాగునీరు అందించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించడంతో పాటు, భూగర్భ జలాల స్థాయిని పెంచేందుకు చేపట్టే బోర్ రీచార్జ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని, నీటి నిల్వలు,రిజర్వాయర్లు, బోర్లు, మోటార్లు తదితర వాటి పరిస్థితిని



నిరంతరం పరిశీలించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వేసవి వరకు తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళిక రూపొందించుకుని తాగునీరు సరఫరా చేయాలని సూచించారు. ప్రతీ ఇంటింటికీ ఇంకుడు గుంత, ప్రతీ పంటకు పంట కుంటలను,ప్రతీ ఊరు కి ఊట కుంట లను నిర్మించాలన్నారు. గ్రామాల్లో చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, నీటి రీచార్జ్ వంటి వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. వీటి ద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేలా చర్యలు చేపట్టాలని అధికారులకు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, ప్రభుత్వ సంస్థలు, ప్రజలకు అవసరమైన తాగునీటి వసతులను కూడా ప్రత్యేకంగా పరిశీలించాలని అన్నారు. ప్రజలకు సరఫరా చేసే నీరు స్వచ్ఛమైనదిగా.. సురక్షితమైనదిగా ఉండేలా అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో తాగునీటి వనరుల పరిస్థితిని క్రమం తప్పకుండా సమీక్షిస్తూ, నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. తాగునీటి సరఫరాలో ఎక్కడైనా సమస్య తలెత్తిన వెంటనే సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్న, పెద్ద మోటార్ల మరమ్మతులు, పైపులైన్ల సమస్యలు తదితర సమస్యలను వెంటనే గుర్తించి పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ఏడాది వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, ప్రజలకు నిరంతరాయంగా సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో సాగునీరు, తాగునీటి సరఫరాకు సంబంధించి గతంలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రస్తుతం చేపట్టాల్సిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వివిధ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలను సిద్ధం చేసి ఇవ్వాలన్నారు. ప్రతిపాదిత పనులను వేగవంతంగా పూర్తి చేయడంపై అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి సరఫరా లో ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టేందుకే ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల అధికారులతో సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రోడ్లు, వంతెన, చెక్ డ్యామ్, తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాల పరిధిలో చేపట్టిన హ్యామ్ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ప్రతి ఆవాసం నుండి గ్రామానికి, గ్రామం నుండి మండల కేంద్రానికి రహదారి సదుపాయం ఉండాలనేదే హ్యామ్ రోడ్స్ లక్ష్యమని పేర్కొన్నారు. ఉపాధి కల్పించడం ద్వారా కూలీలకు ఉపయోగపడాలన్నారు. ఉపాధి కల్పించడం ద్వారా గ్రామం సమగ్రభివృద్ధి చెందుతుందన్నారు. గ్రామాభివృద్ధికి ఇదొక వరంలాంటిదన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్ మాట్లాడుతూ.. వీబీజీ రాంజీ పథకం ద్వారా కూలీలకు పని దినాలు కల్పించాలని అన్నారు. పథకం ద్వారా చేపట్టిన పనుల పురోగతి పై ప్రతి పదిహేను రోజులకోసారి అధికారులు సమీక్ష చేయాలన్నారు. పనులను పూర్తి చేయడంలో, కూలీలకు ఉపాధి కల్పించే విషయంలో స్థానిక సర్పంచులను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమావేశంలో సెర్ప్ సీఈవో దివ్యదేవరాజన్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావాలను ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు అవసరమని పేర్కొన్నారు. ఎల్ నినో పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలి ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టాలి అనే అంశాలపై అధికారులు ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎల్ నినో ప్రభావం ప్రధానంగా వాతావరణం వ్యవసాయం వర్షపాతం నీటి లభ్యత వంటి కీలక రంగాలపై పడే అవకాశం ఉందన్నారు. వర్షపు నీరును ఒడిసిపట్టడం నిల్వ చేయడం భూగర్భ జలాలను పెంచడం నీటి సంరక్షణ చర్యలను చేపట్టడం అత్యంత ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సెప్టెంబర్ నెలలో కూడా కొన్ని ప్రాంతాలలో గణనీయమైన వర్షపాతం నమోదు ఉన్నప్పటికీ భవిష్యత్తులో వర్షపాతం స్థిరంగా ఉండే పరిస్థితిలో దృష్టిలో పెట్టుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశం లో స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ లు చాహత్ బాజ్ పాయి,అడిషనల్ కలెక్టర్లు, మిషన్ భగీరథ ఈ ఎన్ సి కృపాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఎన్ సి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక



# వర్షాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి - ఆయుర్వేద వైద్యుడు డా. జి. అమర్నాథ్




**తుగ్గలి, సెప్టెంబర్ 25 :** ప్రస్తుతం కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డా. జి. అమర్నాథ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో జ్వరాలు, దగ్గు, జలుబు, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చర్మ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారానే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, నిల్వ ఉన్న నీటిలో దోమలు వృద్ధి చెంది వ్యాధులు వస్తాయన్నారు. తాగే నీటిని కాచి వడపోసి తాగాలని, బయట ఆహార పదార్థాలు తినకూడదని, వేడి పదార్థాలను భుజించాలని సూచించారు. వేడి ఆహారం వల్ల జీర్ణశక్తి పెరిగి రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తులసి, అల్లం, మిరియాలు, పసుపు కలిపిన కషాయం తాగడం వల్ల జలుబు,దగ్గు నుండి ఉపశమనం లభిస్తుందన్నారు. పిల్లలు, వృద్ధులు చలిగాలిలో తిరగకుండా జాగ్రత్త పడాలని, చేతులు, కాళ్ళు ఎప్పటికప్పుడు శుభ్రంగా కడుక్కోవాలని, జ్వరం, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని డాక్టర్ అమర్నాథ్ తెలిపారు.

# నులి పురుగుల నివారణకు కృషిచేయాలి: జాకీర్




**కుప్పం,/ సెప్టెంబర్ 25 :** కుప్పం పట్టణంలోని టైలర్ హై స్కూల్ లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ.. నులి పురుగుల నివారణ మనందరి బాధ్యత అని అన్నారు. వీటివల్ల శరీర ఎదుగుదలతో పాటు మనిషిలోని రోగనిరోధ కశక్తి కూడా తగ్గే ప్రమాదం ఉందన్నారు. చెప్పులు లేకుండా నడవడం, మట్టిలో ఆడటం, చాక్‌పీసులు, బలపాలు, మట్టి తినడం వల్ల పిల్లల శరీరంలో నులిపురుగులు తయారవు తాయని అన్నారు. ఇవి పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయన్నారు. నులిపురుగల నివారణకు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం, కాచి చల్లార్చిన నీటిని తాగడం, పండ్లను, కూరగాయలను నీటితో కడిగిన తరువాతనే తినడం తరుచూ చేతులను శుభ్రం చేసుకోవడం వంటివి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'ఖాఖీ చౌక్కా' పుస్తకావిష్కరణ చేసిన కుప్పం ఏఎస్పీ హేమంత్ బొడ్డు




**కుప్పం,/ సెప్టెంబర్ 25 :** కుప్పం మండలం జరుగు గ్రామానికి చెందిన రచయిత పుష్ప శేఖర్ రచించిన 'ఖాఖీ చౌక్కా' పుస్తకాన్ని శుక్రవారం కుప్పం ఏఎస్పీ హేమంత్ బొడ్డు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ... సమాజంలో పోలీసు పాత్రను, వారి సేవలను ప్రతిబింబించేలా పుస్తకాన్ని రచించడం అభినందనీయమన్నారు. సమాజ హిత కోరుకునే పుస్తకాలు మరిన్ని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయిమాత సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు జగదీష్ బాబు, రిటైర్డ్ టీచర్ వెంకటేష్, రాజశేఖర్ , స్థానిక పోలీసు సిబ్బంది మరియు పలువురు ముఖ్యులు పాల్గొన్నారు.

# నేడే పెరవలిలో జలహారతి, గరుడ వాహన సేవ



**మద్దికేర , సెప్టెంబర్ 25 :** మద్దికేర మండల పరిధిలోని పెరవలి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ రంగనాథ స్వామి దేవస్థానంలో శనివారం భాద్రపద పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఉదయం స్వామివారికి సుప్రభాతం, బిందె సేవ, విశేష అలంకరణ, సహస్రనామార్చన, మహా నివేదన, మహా మంగళహారతితో ఉదయం కార్యక్రమాలు ముగుస్తాయి. ఉదయం 10 గంటలకు చెరువు వద్ద జలహారతి కార్యక్రమం ఉంటుంది. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి గరుడ వాహనంపై భక్తులకు దర్శనం ఇస్తారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ అధికారులు పాలక మండల చైర్మన్సభ్యులు, తదితరులు కోరారు.

## మసీద్ సెంటర్‌లో పారిశుద్ధ్య పనుల పరిశీలన ఎంపీడీవో, ప్రత్యేక అధికారి..



**పోలవరం సెప్టెంబర్ 25 :** పోలవరం పంచాయతీ పరిధిలోని మసీద్ సెంటర్ ప్రాంతంలో శుక్రవారం చేపట్టిన పారిశుద్ధ్య పనులను మండల స్పెషల్ ఆఫీసర్ కె. రవి ప్రసన్నకుమార్ తో కలిసి పోలవరం ఎంపీడీవో జి మణికుమారి పరిశీలించారు. వర్షాల ప్రభావంతోఆ ప్రాంతంలో నిలిచిన నీరు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ అధికారులకు వివరించారు.పారిశుద్ధ్య పనులు చేపట్టి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన ఎంపీడీవో నిల్వ ఉన్న వ్యర్థాలు, మురుగు నీటిని ఎప్పటికప్పుడు శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూతక్షణ చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన పలు పారిశుద్ధ్య సమస్యను అక్కడికక్కడే పరిష్కరించారు. ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ పారిశుద్ధ్య చర్యలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల స్పెషల్ ఆఫీసర్ కె. రవి ప్రసన్నకుమార్ , ఎంపీడీవో జి మణికుమారి,డిప్యూటీ ఎంపీడీవో లు రవికుమార్,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మంగిన కొండ, పట్నాల నారాయణరావు, సచివాలయం సిబ్బంది పంచాయతీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# యూఎన్‌లో నెతన్యాహు స్పీచ్..
# ఒక్కసారిగా ఖాళీ అయిన కుర్చీలు.. పేజర్ చూపిస్తూ షాకింగ్ కామెంట్స్!




ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు యూఎన్ ప్రసంగం తీవ్ర దుమారం రేపింది. పలు దేశాల ప్రతినిధులు సభ నుంచి వాకౌట్ చేయగా, నెతన్యాహు వారిపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇజ్రాయెల్ ఏడు రంగాల్లో యుద్ధం చేస్తోందని పేర్కొంటూ, ఇరాన్, హమాస్‌లను ప్రస్తావించారు. హిజ్బుల్లా పేజర్ పేలుళ్లను గుర్తుచేస్తూ ఓ పేజర్‌ను ప్రదర్శించారు. ఈ సంఘటనలు అంతర్జాతీయంగా చర్చనీయాంశమయ్యాయి.ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రసంగం తీవ్ర రాజకీయ దుమారం రేపింది. న్యూయార్క్‌లోని యూఎన్ జనరల్ అసెంబ్లీ వేదికపై ఆయన మాట్లాడుతున్న సమయంలో పలుదేశాల ప్రతినిధులు నిరసనగా సభ నుంచి బయటకు వెళ్లిపోయారు. దీంతో సభలో అనేక కుర్చీలు ఖాళీగా కనిపించాయి. తనను వ్యతిరేకిస్తూ వెళ్లిపోతున్న ప్రతినిధులను ఉద్దేశించి నెతన్యాహు ఘాటు వ్యాఖ్యలు చేశారు. గత మూడేళ్లుగా ఇజ్రాయెల్ ఏడు రంగాల్లో యుద్ధం చేస్తోందని నెతన్యాహు పేర్కొన్నారు. హమాస్, హిజ్బుల్లా, హౌతీలు, ఇరాన్‌తో పాటు ఇరాక్, సిరియాలోని మిలీషియాలు, వెస్ట్‌బ్యాంక్‌లోని పాలస్తీనా మిలిటెంట్లను ఆయన ప్రస్తావించారు. ఇరాన్ అణు కేంద్రాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడుల ను సమర్థిస్తూ.. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయకుండా అడ్డుకున్నామని చెప్పారు.ప్రసంగంలో నెతన్యాహు ఓ పేజర్‌ను పైకెత్తి చూపడం ప్రత్యేకంగా చర్చనీయాంశమైంది. 2024లో లెబనాన్‌లో హిజ్బుల్లా సభ్యుల పేజర్ల పేలుళ్లను గుర్తుచేస్తూ.. "హిజ్బుల్లాకు అవి గుర్తున్నాయా?" అంటూ వ్యాఖ్యానించారు. అలాగే టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డొగాన్, న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీపై తీవ్ర విమర్శలు చేశారు. ఇజ్రాయెల్‌పై మారణహోమం ఆరోపణలను నెతన్యాహు ఖండిస్తూ, వాటిని "అబద్ధం"గా అభివర్ణించారు. మరోవైపు ఇరాన్ ప్రభుత్వం పతనం సమీపంలోనే ఉందని ఆయన వ్యాఖ్యానించారు. నెతన్యాహు ప్రసంగం సందర్భంగా జరిగిన వాకౌట్, ఆయన ఘాటు వ్యాఖ్యలు అంతర్జాతీయ వేదికపై తీవ్ర చర్చకు దారితీశాయి.

# మహిళల భద్రతపై అవగాహన పెంపే లక్ష్యం

### చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం






**అల్లూరి జిల్లా చింతపల్లి: సెప్టెంబర్ 25 :** మహిళలు, బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, తమ హక్కులు మరియు రక్షణ కోసం అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాలపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు సూచించారు.చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మహిళా భద్రతా విభాగం అధికారులు, చింతపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సింహాచలం మరియు పోలీసు సిబ్బంది పాల్గొని విద్యార్థినులకు మహిళా భద్రతకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించారు.మహిళలు, బాలికలు ఎదుర్కొనే సమస్యలు, వేధింపులు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోలీసులను సంప్రదించే విధానం తదితర అంశాలను వివరించారు. విద్యార్థినులు ఎలాంటి సమస్య ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో ధైర్యం, చైతన్యం పెంపొందించవచ్చని అధికారులు తెలిపారు.

## భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి పంటలు..
## పొలాలను పరిశీలించిన మాజీ ఎంపీపీ నిమ్మన దాసు





**శ్రీకాకుళం జిల్లా, సోంపేట, సెప్టెంబర్ 25 :** ఇటీవల కురిసిన ఎడతెరిపిలేని భారీ వర్షాల కారణంగా సోంపేట మండలంలోని జింకీభద్ర, బెంకిలి, పలాసపురం, సోంపేట, లక్కవరం గ్రామాల్లో వరి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షపు నీరు పొలాల్లోకి చేరడంతో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సోంపేట మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు డాక్టర్ నిమ్మన దాసు ఆయా గ్రామాల్లో పర్యటించి దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి భారీ వర్షాల కారణంగా జరిగిన పంట నష్ట వివరాలను తెలుసుకున్నారు. పంట నష్టాన్ని అధికారులు సమగ్రంగా అంచనా వేసి, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రతినిధి తమాడ చంద్రశేఖర్, పోకల హేమ, తామాడ దిలీప్, సాహుకారి జానీ, తామాడ సూర్యనారాయణ, పోకల విశ్వనాథం, గోకిటి దామోదర్, రాజాం లక్ష్మణరావు, పడాల నరేష్, జనగ దేవ్ తదితరులు, రైతులు పాల్గొన్నారు.

## పులివెందుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ విచారణ

కడప జిల్లాపులివెందుల




పులివెందుల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. 2018లో ఇదే కార్యాలయంపై జరిగిన ఏసీబీ దాడులకు సంబంధించిన అంశాలపై ప్రస్తుతం ఎంక్వైరీ కొనసాగుతోంది.ఆ సమయంలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన బాలాజీ, ప్రస్తుతం సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న లలలిదస్తగిరిలలలిలను ఏసీబీ అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం. విచారణ పూర్తయ్యాక ఏసీబీ అధికారులు అధికారికంగా వివరాలు వెల్లడించే అవకాశం ఉంది

# ఆపదలో అండగా నిలిచిన సేవాభారతి




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్:** నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు రోజుల క్రితం బాలింత అరుణ మృతి చెందారు. పాలమూరు జిల్లాకు చెందిన ఆమె కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న నల్గొండ అవుట్ పోలీస్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ వెంటనే స్పందించి సేవాభారతి సభ్యులకు సమాచారం అందించారు.విషయం తెలుసుకున్న నల్గొండ సేవాభారతి సభ్యులు తక్షణమే మానవతా దృక్పథంతో స్పందించారు. తమ సభ్యుల సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు చేసి, మృతదేహాన్ని తరలించడంతో పాటు దహన సంస్కారాలను కూడా పూర్తి చేశారు.కుటుంబ సభ్యులు ఆపదలో ఉన్న సమయంలో సేవాభారతి అందించిన సహాయం వారికి ఎంతో అండగా నిలిచింది. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే సేవాభారతి లక్ష్యమని చాటి చెప్పేలా ఈ సేవా కార్యక్రమం నిలిచింది.

# రికార్డ్ ధర పలికిన గణేశుని లడ్డు

**అదిలాబాద్ లోకల్ గాడు సెప్టెంబర్ 25 (నిర్మల్) :** నిర్మల్: నిర్మల్ జిల్లా కేంద్రంలోని చింతకుంట వాడ ఆంజనేయ గణేష్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూకు వేలం పాటలో భారీ ధర పలికింది. పదకొండు రోజులపాటు భక్తుల పూజలు అందుకున్న గణనాథుడి నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా శుక్రవారం లడ్డూ వేలం నిర్వహించారు. వేలం పాటలో భాగ్యనగర్ కాలనీకి చెందిన ముద్రకోల్ రాజా దంపతులు .1.51 లక్షలకు లడ్డును సొంతం చేసుకున్నారు. దీంతో లడ్డూ వేలం పాటలో భారీ ధర పలకడంతో మండలి సభ్యులు, భక్తులు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ ఆంజనేయ గణేష్ మండలి నిర్వాహకులు ముద్రకోల్ రాజా దంపతులను ఘనంగా సత్కరించారు.

# నిర్మల్లో షాపింగ్ మాల్స్ దందా!

**లోకల్ గైడ్ / :** నిర్మల్ నిర్మల్ పట్టణంలో బహుళ అంత స్తుల వాణిజ్య సముదాయాల నిర్మాణాలు, నిర్వహణ తీవ్ర నిబంధనల ఉల్లంఘనలకు వేదికగా మారాయి. పట్టణ కేంద్రంలో నూతనంగా వెలసిన ప్రధాన షాపింగ్ మాల్స్ భవన నిర్మాణ నియమాలను పూర్తిగా బొందపెట్టి యదేచ్ఛగా వ్యాపారాలు సాగిస్తుండటంపై పౌర స మా జం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న నిర్మల్ పట్టణంలో వాణిజ్య సముదాయాల జోరు పెరుగుతున్నప్పటికీ, అదే స్థాయిలో ప్రజల ప్రాణ భద్రతను గాలికి వదిలేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తు తున్నాయి.పట్టణంలోని ప్రధాన రహదారుల పక్కన వెల సిన ప్రముఖ వన్దే షాపింగ్ మాల్స్ వంటి పెద్ద వాణిజ్య సముదాయాలలో కస్టమర్ల కోసం ఎలాంటి పార్కింగ్ సౌకర్యాలు లేవు. భవన ప్లాన్ అనుమతుల సమయంలో బేస్ మెంట్ ను పార్కింగ్ స్థలంగా చూపి, నిర్మాణాలు పూ ర్తయ్యాక ఆ స్థలాలను కూడా వాణిజ్య అవసరాలకు

మరియు స్టోరూమ్లుగా మలిచేశారని స్థానికులు ఆరో

పిస్తున్నారు. దీంతో మాల్స్ కు వచ్చే వందలాది వా హనాలు ప్రధాన రహదారుల పైనే నిలుస్తుండటంతో నిత్యం కిలోమీటర్ల మేర తీవ్ర ట్రాఫిక్ స్తంభించిపో తోంది. అత్యవసర సమయాల్లో అంబులెన్సులు, అత్యవసర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి దాపురించింది. మరోవైపు భవనాల్లో అత్యవసర సమయంలో పొగ బయటకు వెళ్లేందుకు, గాలి వెలుతురు ప్రసరించేందుకు అవసరమైన వెంటిలే టర్లు, సరిపడా కిటికీలు కూడా లేవు. భద్రతా ప్రమా ణాలు పాటించకుండా నాలుగు వైపులా మూసివేసి నట్లుగా ఉన్న ఈ భవనాలలో పండుగల వేళల్లో వేలాది మంది జనం ఉన్న సమయంలో ఏ చిన్న అగ్నిప్రమాదం జరిగినా ఊపిరాడక భారీ ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉంది. కనీస ఫైర్ ఎన్ఓసి, అత్యవసర నిష్క్రమణ మార్గాలు లేకపో యినా వ్యాపారాలు సాగించడంపై పౌరులు భయాందో

యథేచ్ఛగా బహుళ అంతస్తుల భవనాల నిర్మాణం పట్టించుకోని మునిసిపల్, ట్రాఫిక్ అధికారులు! అధికారుల తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం

ళన చెందుతున్నారు. అధికారుల కంటిముందే రోడ్లు దిగ్బంధమై, కనీస గాలి వెలుతురు లేని భవనాలపై చర్యలు తీసుకోకపోవడం వెనుక పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాగితాలపైనే లెక్కలు చూపి పౌరుల ప్రాణాలతో చెలగా టమాడుతున్న పరిస్థితిపై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి, ప్రత్యేక బృందాలతో నిష్పాక్షిక విచారణ జ పించి చర్యలు తీసుకోవాలని నిర్మల్ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఆరోపణలపై నిర్మల్ మున్సిపల్ కమిష నర్ రవిబాబును ప్రజాపక్షం' వివరణ కోరగా స్పంది చారు. పట్టణంలోని ప్రముఖ వన్దే షాపింగ్ మాల్స్ భవ నాలకు మున్సిపాలిటీ నుండి పూర్తిస్థాయి ప్లాన్ అనుము తులు ఉన్నాయని తెలిపారు. అధికారుల బృందం పరిజ్ లన తర్వాతే అనుమతులు ఇచ్చామని, భవనాల్లో నిబం ధనల ప్రకారమే వెంటిలేషన్, కిటికీల సౌకర్యాలు సద పడా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

## వడ్డెర యూత్ అసోసియేషన్ లడ్డూ 1,37,000/-



మాదాపూర్ లోకల్ గైడ్ : మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్ లో వడ్డెర బస్తి లో వడ్డెర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ లడ్డూ వేలం పాట ఘనంగా జరిగింది.ఈ వేలంలో గణేష్ లడ్డూను మంజలా రంగయ్య, సాంబయ్య వారి కుటుంబ సభ్యులు రూ.1,37,000/- లకు లడ్డు ను దక్కించుకున్నారు.లడ్డూ, సొంతం చేసుకున్న వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\